# వాయిస్ టుడే


www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మనసేత్రం
Follow
పేజీలు 10

ఆదివారం, ఆగస్టు 20, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## కోట్లు ఖర్చుచేసినా.. కాంగ్రెస్‌ను ఆపలేరు

### టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్:** వచ్చే ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబం వేలాది కోట్లు ఖర్చు చేసినా.. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపలేదని టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం 'తిరగబడదాం-తరిమి కొడదాం' కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుంచి కాంగ్రెస్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడు తూ బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలని, - 10వ పేజీలో



## అసమ్మతులకు 'చేరికల'తో చెక్!

- సర్వేల ఆధారంగానే అభ్యర్థుల జాబితా ఖరారు
- సిట్టింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తూనే కలిసిరాని వారిపై వేటు
- అసమ్మతికి దిగితే.. విరుగుడుగా స్థానిక నేతల చేరికలపై ఫోకస్
- నియోజకవర్గాల్లో ప్రభావం చూపగల విపక్ష నేతల గుర్తింపు
- ఇండిపెండెంట్లుగా గణనీయంగా ఓట్లు పొందినవారిపై దృష్టి
- సామాజిక సమీకరణాలు, పరపతి వంటివీ పరిగణనలోకి..
- కౌశిక్ హరి, ఉప్పల వెంకటేశ్.. త్వరలో మరిన్ని చేరికలు
- ఈ ఆపరేషన్‌ను సమన్వయం చేస్తున్న కేటీఆర్, హరీశ్‌రావు

**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల జాబితాను దాదాపు సిద్ధం చేసిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు.. అదే సమయంలో సొంత పార్టీని చక్కదిద్దే చర్యలపైనా దృష్టి పెట్టారు. సిట్టింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తూనే.. ప్రజల్లో, స్థానిక పార్టీ శ్రేణుల్లో వ్యతిరేకత, ఆరోపణలున్నవారిని పక్కనపెడుతున్నారు. ఆయా చోట్ల సర్వేలు, నిఘా నివేదికల ఆధారంగా గెలవగలిగిన వారిని ఎంపిక చేస్తున్నారు. ఈ క్రమంలో టికెట్ దక్కని సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఇతర ఆశావహుల నుంచి ఎదురయ్యే అసమ్మతికి

2లో

## జనగామకు 'పల్లా' వద్దే వద్దు

పల్లా గోబ్యాక్ అంటూ రోడ్డెక్కిన ముత్తిరెడ్డి, పోచంపల్లి వర్గీయులు 10లో




# మళ్లీ పట్టం కడతారా?

- గెలుపుపై బీఆర్ఎస్ సిటింగ్ ఎమ్మెల్యే ధీమా
- కాంగ్రెస్‌లో ఆశావాహుల లొల్లి
- బీజేపీలోనూ అదే పరిస్థితి
- 2004 నుంచి పశ్చిమ నియోజకవర్గంలో గులాబీ జెండానే

*ఉద్యమాల ఖిల్లా, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చరిత్రకు విశిష్ట ఆనవాళ్లు ఉన్న నగరం వరంగల్. ఎంతో ప్రసిద్ధి చెందిన భద్రకాళి అమ్మవారి ఆలయం మొదలు, వేయి స్తంభాల గుడి ఇలా ఎన్నో విశిష్టతలను సంతరించుకున్న వరంగల్‌లో రాజకీయ చైతన్యం కూడా ఎక్కువే. ముఖ్యంగా ఎన్నో ఉద్యమాలకు కేరాఫ్‌గా నిలిచిన చరిత్ర వరంగల్‌కే సొంతం. ఇంత ప్రాధాన్యం కలిగిన వరంగల్‌లో అందులోనూ.. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఈసారి ఎవరు గెలుస్తారు? ఏ పార్టీల హవా సాగుతోంది? అనే అంశాలపై విశ్లేషణాత్మక కథనం. - వరంగల్,*

### బీఆర్ఎస్‌కు కంచుకోట

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిస్థితులను విశ్లేషిస్తే.. గత 20 ఏళ్లుగా బీఆర్ఎస్‌కు కంచుకోటగా నిలుస్తోంది. 2004లో తొలిసారి ఇక్కడ గెలిచిన బీఆర్ఎస్.. అప్పటి నుంచి విజయపథంలో నడుస్తోంది. 2009లో నియోజకవ ర్గాల పునర్విభజనలో భాగంగా.. హన్మకొండ నియోజకవర్గం స్థానంలో వరంగల్ నియోజకవర్గం ఆవిర్భవించింది.

### బీఆర్ఎస్.. దాస్యంకే టికెట్

అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి ఈ సారి కూడా సిటింగ్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌కే టికెట్ ఇస్తారనే ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. 2004లో అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి మందాడి సత్యనారాయణ చేతిలో ఓటమి పాలైన దాస్యం వినయ్ భాస్కర్ ఆ తర్వాత బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. 2009లో తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన ఆయన.. ఆ తర్వాత 2010 ఉప ఎన్నికల్లో, 2014, 2018 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో ఈ సారి కూడా తనదే గెలుపు అనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

### కేటీఆర్ ఆశీస్సులు

మరోవైపు దాస్యం వినయ్ భాస్కర్‌కు కేటీఆర్ ఆశీస్సులు కూడా ఉన్నాయి. అంతేకాకుండా కేసీఆర్‌కు సైతం దాస్యం పట్ల సానుకూల అభిప్రాయం నెలకొంది. ఈ కారణాలతోనే ఆయనకు చీఫ్ విప్ పదవి ఇచ్చారని.. వచ్చు ఎన్నికల్లోనూ ఆయనకే టికెట్ ఇవ్వడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే..

### కాంగ్రెస్‌లో అభ్యర్థుల పోటీ

మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ సారి నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇవ్వడం దాదాపు ఖరారైందనే విషయం తెలుస్తోంది. అయితే.. ఆయనతోపాటు టికెట్ రేసులో పాలకుర్తి నుంచి గతంలో ఓడిన జంగా రాఘవ రెడ్డి, అదే విధంగా వేం నరేందర్ రెడ్డిలు పోటీలో ఉన్నామంటూ ప్రకటించుకుంటున్నారు. అంతేకాకుండా ఆశావాహులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. దీంతో.. పార్టీ పెద్దల్లో ఆందోళన నెలకొంది. అయితే.. అధిష్ఠాన వర్గాలు ఇప్పటికే స్పష్టమైన నిర్ణయానికి వచ్చాయని రాజేందర్ రెడ్డికే టికెట్ ఖాయమని తెలుస్తోంది. ఆయనకే టికెట్ ఖరారు చేస్తే అసంతృప్తులను బుజ్జగించడం కత్తి మీద - 2వ పేజీలో



### ఇప్పటిదాకా చూసింది ట్రైలరే..

## త్వరలో ప్రతిపక్షాలకు అసలు సినిమా చూపిస్తాం

- ఇందిరాపార్క్ స్టీల్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో మంత్రి కేటీఆర్
- మతాల మధ్య చిచ్చుపెట్టే దుర్మార్గులు, చిల్లర పార్టీల మోసాలకు గురికావొద్దు
- అదే జరిగితే హైదరాబాద్ నగరం మరో వందేళ్లు వెనక్కి పోతుందని వ్యాఖ్య

**హైదరాబాద్/ ముషీరాబాద్:** రాష్ట్రంలో ఇప్పటివరకు తాము చూపినది ట్రైలర్ మాత్రమేనని, త్వరలోనే ప్రతిపక్షాలకు అసలు సినిమా చూపిస్తామని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు వ్యాఖ్యానించారు. పచ్చగా ఉన్న హైదరాబాద్‌లో కులమతాల పేరిట చిచ్చు పెట్టాలనుకునే దుర్మార్గులు, చిల్లర పార్టీల ఆటకట్టించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు-వీఎస్టీ జంక్షన్ మధ్య దాదాపు రూ.450 కోట్ల వ్యయంతో నిర్మించిన స్టీల్ ఫ్లైఓవర్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించి మాట్లాడారు. "55 ఏళ్లు అధికారం ఇచ్చినా ఏమీ చేయని దుర్మార్గులు.. ఇప్పుడు పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్నా ఏమీ చేయని అసమర్థులు.. మళ్లీ వస్తున్నారు. మతం పేరిటో, కులం పేరిటో

2లో



## కమల 'దళం' రెడీ?

- 40-45 మందితో తొలి జాబితా.. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే ప్రకటనకు ఏర్పాట్లు
- ఈ నెల 27న అమిత్ షా పర్యటన తర్వాత ప్రకటించే అవకాశం
- కిషన్‌రెడ్డి, సంజయ్, లక్ష్మణ్, ఈటల, అర్వింద్, రఘునందన్ తదితరులు తొలి జాబితాలోనే..
- ఒకే అభ్యర్థి ఉన్న 20 సీట్లు, ఇద్దరు అభ్యర్థులున్న మరో 20కిపైగా సీట్లకు ఎంపిక
- ఇతర పార్టీల నుంచి వచ్చేవారి కోసం కొన్నిసీట్లు పెండింగ్‌లో..
- వచ్చే నెల రెండో వారానికల్లా మిగతా అభ్యర్థులపై స్పష్టత

**హైదరాబాద్:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ వెలువడటానికి ముందే మూడో వంతు మందికిపైగా అభ్యర్థులను ప్రకటించేందుకు బీజేపీ సిద్ధమైంది. ముఖ్యనేతలు, బలమైన ఒకే అభ్యర్థి ఉన్న 20 సీట్లతోపాటు ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులున్న మరో 20- 25 సీట్లకు టికెట్లు ప్రకటించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 27న ఖమ్మంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సభ ఉన్న నేపథ్యంలో.. ఆ తర్వాత రెండు, మూడు రోజుల్లో తొలి జాబితాను విడుదల చేయాలని బీజేపీ భావిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితోపాటు ముఖ్యనేతలు బండి సంజయ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు, రఘునందన్‌రావు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వంటివారి పేర్లు తొలి

2లో



## ఇక డిక్లరేషన్లతో దూకుడు ప్రజల్లోకి వెళ్లేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సన్నద్ధం

- ఈనెల 26న చేవెళ్లకు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే..
- అక్కడే ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించనున్న కాంగ్రెస్
- 29న వరంగల్‌లో మైనార్టీ డిక్లరేషన్.. సెప్టెంబర్‌లో బీసీ డిక్లరేషన్
- 6-9 తేదీల మధ్య షాద్‌నగర్‌లో సభ.. రానున్న కర్ణాటక సీఎం
- ప్రియాంకాగాంధీ ఆధ్వర్యంలో మహిళా డిక్లరేషన్ ప్రకటన
- సెప్టెంబర్ 17న ఎన్నికల మేనిఫెస్టో విడుదల..
- ఆ సభకు హాజరుకానున్న సోనియా, రాహుల్‌నూ ఆహ్వానిస్తామన్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

10లో



## కిక్కెక్కించిన మద్యం దరఖాస్తులు

రానున్న రెండేళ్ల కాలానికి రాష్ట్రంలోని వైన్‌షాపులకు లైసెన్సుల మంజూరు కోసం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు అనూహ్య రీతిలో స్పందన కనిపించింది. రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపుల కోసం 1,31,954 దరఖాస్తులు వచ్చాయి. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ. 2,639 కోట్ల ఆదాయం కేవలం దరఖాస్తుల రూపంలోనే లభించింది. ఈ నెల 21న డ్రా తీసి లైసెన్సులు మంజూరు చేయనున్నారు.

10లో



## జగ్గారెడ్డి కాంగ్రెస్‌లో ఉండొద్దా?

తాను పార్టీ మారుతున్నానని ఏడాదిన్నరగా కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి మండిపడ్డారు. తాను బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నానంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అబద్ధమని చెప్పారు. తనకు రాజకీయ శీల పరీక్షలు అవసరం లేదని.. తన రాజకీయ ప్రయాణం రాహుల్‌గాంధీతోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు.

10లో



## 'కృష్ణా'లో కరువు తీవ్రం!

నది పరీవాహక ప్రాంతాల్లో వర్షాభావం పశ్చిమ కనుమల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కృష్ణా నది పరీవాహక ప్రాంతంలో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయి. కృష్ణా బేసిన్‌లో ఆల్మట్టి నుంచి శ్రీశైలం వరకు ఉన్న అన్ని ప్రధాన జలాశయాలకు శనివారం నాటికి వరద ప్రవాహం దాదాపుగా ఆగిపోయింది.

వాయిస్ టుడే
జనగళం - మనగళం
హైదరాబాద్
ఆదివారం, 20 ఆగస్టు, 2023

# అసమ్మతులకు 'చేరికల'తో చెక్!

(మొదటి పేజీ తరువాయి)

చెక్ పెట్టేదిశగా పావులు కదుపుతున్నారు. ఆయా నేతలు పార్టీని వీడినా, అంతర్గతంగా సహకరించకపోయినా నెలకొనే నష్టాన్ని అంచనా వేస్తూ.. దానికి విరుగుడుగా ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ప్రభావం చూపగల వారిని ఇప్పటికే గుర్తించినట్టు సమాచారం.

**అసమ్మతి నేతలకే గెలుపు బాధ్యతలు**

రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగా అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ టికెట్ కోసం గట్టిపోటీ ఉండగా.. అందులో కొన్నిచోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలకు బదులు ఇతరులకు అవకాశం ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. అభ్యర్థుల జాబితా విడుదల చేశాక టికెట్ దక్కని నేతల నుంచి ఎదురయ్యే ఒత్తిడిని అంచనా వేస్తున్నారు. పార్టీ నిర్ణయం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసే నేతల వివరాలను నిఘా సంస్థల ద్వారా సేకరిస్తున్నారు. టికెట్ ఆశించి, భంగపడిన నేతలను కూడా కలుపుకొనిపోవాలని భావిస్తున్న కేసీఆర్.. పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపు బాధ్యతల్లో వారిని భాగస్వాములను చేయాలని భావిస్తున్నారు.

**ప్రత్యేకంగా చేరికలతో..**

మరోవైపు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయగల సొంత పార్టీ నేతలు, విపక్షాల నాయకుల వివరాలను బీఆర్ఎస్ ఇప్పటికే సేకరించింది. అసమ్మతులతో పడే ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు.. క్షేత్రస్థాయిలో బలం కలిగిన ఇతర పార్టీల నాయకులను బీఆర్ఎస్‌లో చేర్చుకునే పని మొదలుపెట్టింది. గతంలో స్వతంత్ర అభ్యర్థులుగా లేదా ఇతర చిన్న పార్టీల నుంచి పోటీచేసి గణనీయంగా ఓట్లు సాధించిన నాయకుల డేటాపై ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్టు సమాచారం. ఈ క్రమంలోనే స్థానికంగా బలం కలిగిన కౌశిక్ హరి (రామగుండం), ఉప్పుల వెంకటేశ్ (కల్వకుర్తి) వంటి నేతలను బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ఇలాంటి చేరికల ద్వారా అంతర్గత అసమ్మతికి చెక్ పడుతుందని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. ఇతర పార్టీల్లో టికెట్ దక్కని నేతలను కూడా చివరి నిమిషంలో బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా కూడా.. విపక్షాల ఎత్తుగడలను దెబ్బకొట్టవచ్చని పార్టీ పెద్దలు భావిస్తున్నారని అంటున్నాయి. ఇతర పార్టీల నుంచి చేరికలకు సంబంధించి జిల్లా మంత్రులు, నమ్మకస్తులైన నేతలకు కేసీఆర్ ఇప్పటికే దిశా నిర్దేశం చేశారని వివరిస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో ఈ చేరికల ఆపరేషన్‌ను సమన్వయం చేసే బాధ్యతను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మంత్రి హరీశ్‌రావు సమన్వయం చేస్తున్నారు.

# త్వరలో ప్రతిపక్షాలకు అసలు సినిమా చూపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధిలో ముందుకు పోతున్న మనకు కాళ్లల్లో కట్టెలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఏడాదిలో వారం పదిరోజులపాటు కర్ఫ్యూ ఉండేది. ప్రజల మధ్య ఏదో ఓ పంచాయతీ పెట్టి కొన్ని రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకొనేవి. ఇప్పుడు మతాలు, కులాలకు అతీతంగా అంతా కలసిమెలసి ముందుకు పోతున్నాం, చిల్లర పార్టీలు, నాయకుల మాటలకు మోసపోతే హైదరాబాద్ మళ్లీ వందేళ్లు వెనక్కుపోతుంది.."అని కేటీఆర్ పేర్కొన్నారు. మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపించి, కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు.

**ట్రాఫిక్ చిక్కులకు పరిష్కారం**

ఒకప్పుడు అందరం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ ప్రాంతంలో సినిమాలు చూసిన వాళ్లమేనని.. సినిమా చూసి బయటికి వచ్చాక ట్రాఫిక్‌లో ఇరుక్కుని ఇబ్బందిపడిన వారమేనని కేటీఆర్ చెప్పారు. ఈ స్టీల్ ఫ్లైఓవర్‌తో చుట్టుపక్కల ప్రాంతాల్లో ట్రాఫిక్ చిక్కులకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ సూచనల మేరకు ఈ ఫ్లైఓవర్‌కు మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి పేరు పెట్టినట్టు తెలిపారు. కార్మికుల తరపున పోరాడిన నాయిని పేరు దీనితో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఇందిరాపార్కును అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని.. లోయర్ ట్యాంక్‌బండ్, అప్పర్ ట్యాంక్‌బండ్‌ను కలుపుతూ టూరిస్ట్ ప్రాంతంగా తీర్చిదిద్దుతామని కేటీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్థానిక ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు పాల్గొన్నారు.




**బీఆర్ఎస్‌లో చేరిన కల్వకుర్తి నేత ఉప్పల వెంకటేశ్**

కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన ఉప్పల వెంకటేశ్, మరికొందరు ఇతర పార్టీల నాయకులు శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని.. ఢిల్లీ గులాములకు, తెలంగాణ ఆత్మగౌరవానికి మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలు ఆగం కావొద్దని పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తమదని చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థులే విజయం సాధించాలన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉద్రిక్తత

## ఎమ్మెల్యే రాజయ్య అనుచరుల అరెస్టు

## మీదికొండ క్రాస్‌రోడ్డు వద్ద కడియం దిష్టిబొమ్మ దహనం



**స్టేషన్‌ఘన్‌పూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో శనివారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వచ్చే ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ టికెట్ ఎమ్మెల్సీ కడియం శ్రీహరికే వస్తుందని విస్తృతంగా ప్రచారం కావడం, ఎమ్మెల్యే రాజయ్యపై కడియం వ్యాఖ్యలు చేయడంపై రాజయ్య అనుచరులు భగ్గుమన్నారు. శనివారం ఇక్కడ కడియం దిష్టిబొమ్మను ఎమ్మెల్యే అనుచరులు దహనం చేయనున్నారని పోలీసులు తెలుసుకొని అప్రమత్తమయ్యారు. జెడ్పీటీసీ మారపాక రవితోపాటు పలువురిని ఉదయం అరెస్టు చేశారు. ఘన్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఎమ్మెల్యే అనుచరులను, ప్రజాప్రతినిధులను ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ రాఘవేందర్, ఎస్ఐలు నాగరాజు, హరికృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యే తమ్ముడు, ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేశ్‌కుమార్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి బయటికి వెళ్లకుండా హౌస్‌అరెస్టు చేశారు. ఘన్‌పూర్‌లో అవినీతి పెరిగిందని, గోకుడు, గీకుడుగాళ్లు, భూకబ్జాదారులంటూ కడియం అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని మీదికొండ క్రాస్‌రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఎమ్మెల్యే అనుచరులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశా రు. శ్రీహరి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

# పశ్చిమ ఓటర్లు.. మళ్లీ పట్టం కడతారా?

(మొదటి పేజీ తరువాయి)

సాము అయ్యే పరిస్థితి ఏర్పడనుంది. అన్నిటికీ మించిన ట్విస్ట్ తాజాగా వేం నరేందర్ రెడ్డి పేరు తెర మీదకి రావడం. పార్టీలో అసంతృప్తి పర్వం నేపథ్యంలో.. మధ్యే మార్గంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న వేం నరేందర్ రెడ్డి కి టికెట్ ఇచ్చే అంశంపైనా చర్చ జరుగుతోంది.

**బీజేపీలోనూ అభ్యర్థుల పోరు**

మరోవైపు బీజేపీ పార్టీలోనూ ముగ్గురు అభ్యర్థులు టికెట్ రేసులో నిలుస్తున్నారు. వీరిలో పార్టీ జిల్లా ప్రెసిడెంట్ రావు పద్మ ముందు వరుసలో ఉన్నారు. ఆమెతోపాటు మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రాకేశ్ రెడ్డిలు కూడా పోటీ పడేందుకు సిద్ధమవుతున్నారు. వీరిలో ధర్మారావుకు కేంద్ర పెద్దల ఆశీస్సులు ఉండడం, రాకేశ్ రెడ్డికి బండి సంజయ్ మద్దతు ఉండడంతో టికెట్ ఎవరికి అనేది ఉత్కంఠకు గురి చేస్తోంది. అయితే.. రావు పద్మ మాత్రం టికెట్ తనకే అనే ప్రచారంతో ముందుకు సాగుతున్నారు. సిటింగ్ ఎమ్మెల్యే దాస్యంపై విమర్శల వర్షం గుప్పిస్తూ.. అర్బన్ ప్రాంతంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ.. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు దుయ్యబడుతూ ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేస్తున్నారు.

**రేవూరి పేరు.. తెరపైకి**

బీజేపీ విషయంలో మరో అనూహ్య పరిణామంగా వినిపిస్తున్న మాట.. రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఈ నియోజకవర్గం నుంచి బరిలో దింపాలనే ఆలోచనలో బీజేపీ పెద్దలు ఉన్నట్లు తెలుస్తోంది. టీడీపీ నుంచి బీజేపీలో చేరిన రేవూరికి నియోజవర్గంలో చెప్పుకోదగిన స్థాయిలో అనుచర గణం ఉండడం, అదే విధంగా.. టీడీపీ ఓటు బ్యాంకును కూడా తనవైపు తిప్పుకోగలరనే అంచనాతో రేవూరికి టికెట్ ఇచ్చే విషయంలోనూ పార్టీ పెద్దలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రజల్లో అసంతృప్తి.. అకాల వర్షాలు సమస్యలుగా**

ఇదిలా ఉంటే.. బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజల్లో.. ప్రభుత్వంపై అసంతృప్తి నెలకొందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీనికితోడు గత నెలలో అకాల వర్షాలతో పలు కాలనీలు నీట మునిగిన పరిస్థితుల్లో అధికారులు త్వరగా స్పందించలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇది అధికార పార్టీకి ప్రతికూల అంశంగా మారనుంది.

**వరంగల్ కేంద్రంగా.. బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్**

ఇక.. వరంగల్ కేంద్ర బిందువుగా బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య విమర్శల పర్వం కొనసాగుతుండడం గమనార్హం. వరంగల్‌కు ఇచ్చిన హామీలను కేంద్రం విస్మరించిందని మార్చుకుంటున్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం హామీ గాలిలో కలిసిందని దీనిపై వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. గత నెలలో ఏకంగా ప్రధాని మోదీ వరంగల్‌లో పలు కార్యక్రమాల్లో పాల్గొని వ్యాగన్ వర్క్‌షాప్‌నకు శంకుస్థాపన చేశారు. అయితే.. బీజేపీ వ్యవహార శైలి.. పిప్పర్‌మెంట్ ఇచ్చి లడ్డూను లాక్కునట్లుందని.. కోచ్ ఫ్యాక్టరీని అడిగితే వ్యాగన్ వర్క్‌షాప్‌ను ఇచ్చి ఆత్మవంచన చేసుకుంటున్నారని.. బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా విమర్శలు చేశారు. దీనికి బీజేపీ నేతలు సైతం తీవ్ర స్థాయిలో స్పందించిన విషయం తెలిసిందే.

**అనుకూలంగా మార్చుకునే పనిలో కాంగ్రెస్**

ఒకవైపు బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాలకు పదును పెడుతోంది. ఆయా అభివృద్ధి పనుల్లో అధికార బీఆర్ఎస్ అవినీతికి పాల్పడిందని, బీజేపీ సైతం కోచ్ ఫ్యాక్టరీ, వేయి స్తంభాల గుడి పునర్ నిర్మాణం హామీలను విస్మరించిందని, వరదల సమయంలో బాధితులకు తక్షణ సాయం ఏదీ ప్రకటించకుండా ఎమ్మెల్యే కాలం గడిపారనే విమర్శలతో ముందుకు కదులుతోంది.

**మొత్తంగా చూస్తే.. ఒకవైపు సిటింగ్ ఎమ్మెల్యే దాస్యం.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులే తనను గెలిపిస్తాయనే ధీమాతో అడుగులు వేస్తుంటే.. కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో కుమ్ములాటలు ఇంకా ఒక కొలిక్కి రాలేదు. ఈ రెండు పార్టీల నుంచి కూడా హేమాహేమీ నేతలో బరిలో నిలిచే అవకాశం ఉండడంతో.. ఇక్కడ పోరు ఉత్కంఠగా మారింది. ఇప్పటి వరకు ఉన్న అంచనాల ప్రకారం.. అధికార బీఆర్ఎస్‌కే కొంత అనుకూల పరిస్థితులు నెలకొన్నాయి.**

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ముఖ్యాంశాలు**

**మొత్తం ఓటర్లు: 2,55,807**

**విజయంలో కీలకంగా అర్బన్ ఓటర్లు**
**ముస్లిం, ఎస్సీ, ఎస్టీ ఓట్లపై కాంగ్రెస్ ఆశలు**
**హిందు కార్డ్‌తో బీజేపీ**

# కమల 'దళం' రెడీ?

(మొదటి పేజీ తరువాయి)

జాబితాలో ఉండనున్నట్టు తెలిసింది. తర్వాత దశలవారీగా మిగతా అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు సమాచారం.

**సర్దుబాటు కోసం కొన్ని సీట్లు..**

రాష్ట్రంలో వేగంగా మారుతున్న రాజకీయ పరిస్థితులు, మిగతా పార్టీలు కూడా అసెంబ్లీ అభ్యర్థుల ఖరారు చేపట్టిన నేపథ్యంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లలో పరిణామాలను బీజేపీ జాగ్రత్తగా పరిశీలిస్తోంది. వివిధ నియోజకవర్గాల్లో ఆయా పార్టీల ముఖ్య నేతలు, గెలిచే, గణనీయంగా ప్రభావం చూపే వారు ఎవరెవరన్న విషయాన్ని ఆరా తీస్తోంది. అందులో గెలిచే అవకాశాలు ఉండీ టికెట్లు దక్కనివారిని బీజేపీలోకి చేర్చుకుని, బరిలోకి దింపే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ క్రమంలో పలుచోట్ల సర్దుబాటుకు వీలుగా టికెట్లను పెండింగ్‌లో పెట్టాలని బీజేపీ నేతలు ప్రాథమికంగా నిర్ణయించినట్టు తెలిసింది. ఎవరైనా కీలక నేతలు చేరితే.. వారి కోసం ముందుగా ఎంపిక చేసిన సీట్లలో అభ్యర్థులను మార్చి సర్దుబాటు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్టు సమాచారం.

**ఓటింగ్ శాతం పెరుగుదలపై ధీమా**

బీజేపీ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం ఒక సీటు గెలుపొంది 7 శాతం ఓట్లను సాధించింది. అదే 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో ఓట్లశాతం ఏకంగాగ 23.5 శాతానికి పెరగడంతోపాటు నాలుగు ఎంపీ సీట్లు గెలిచింది. తర్వాత దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో గెలుపు,




జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు దక్కించుకోవడంతో ఊపు వచ్చింది. ప్రస్తుతం కేంద్రంలో మోదీ ప్రభుత్వానికి ప్రజల్లో మరింత ఆదరణ పెరిగిందని, మూడోసారి బీజేపీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని బీజేపీ ధీమాతో ఉంది. ఈ లెక్కన రాష్ట్రంలోనూ ఓటింగ్ శాతం పెరుగుతుందని, గణనీయంగా ఎమ్మెల్యే సీట్లు సాధిస్తామని బీజేపీ జాతీయ, రాష్ట్ర ముఖ్యనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పార్టీ ముఖ్యనేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పట్టున్న నాయకులందరినీ కూడా శాసన సభ ఎన్నికల బరిలో దింపుతున్నట్టు చెప్తున్నారు.

**అమిత్‌షా పర్యటన తర్వాత..**

ఈ నెల 27న బీజేపీ అగ్రనేత అమిత్‌షా రాష్ట్ర పర్యటన తర్వాత 40–45 మంది అభ్యర్థులతో తొలిజాబితా విడుదల చేస్తారని బీజేపీ వర్గాలు చెప్తున్నాయి. ఎన్నికల కసరత్తు ఊపందుకోవడంలో భాగంగా.. సెప్టెంబర్ రెండో వారానికల్లా మరికొందరు అభ్యర్థులను ప్రకటిస్తారని అంటున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల నుంచి చేరికలను బట్టి సెప్టెంబర్ చివరికల్లా అందరు అభ్యర్థులపై స్పష్టత వస్తుందని పేర్కొంటున్నాయి. పార్టీపరంగా, సంస్థాగతంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో బలహీనంగా ఉన్నందున (బలంగా ఉన్న సీట్లు మినహాయించి).. మిగతా 7 ఉమ్మడి జిల్లాలపై పార్టీనాయకుత్వం దృష్టి కేంద్రకరించిందని వెల్లడిస్తున్నాయి.

**బీజేపీ తరపున అసెంబ్లీ బరిలో ఉండే అవకాశమున్న నేతలు వీరే**


పార్టీలోని విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. బీజేపీ తరపున 20 స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులపై దాదాపు స్పష్టత వచ్చింది. మరో 25 వరకు నియోజకవర్గాల్లో ఇద్దరు, పలుచోట్ల ముగ్గురి పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో గెలిచే అవకాశం ఎక్కువగా ఉన్న నేతలను ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మిగతా చోట్ల అభ్యర్థులపై కసరత్తు కొనసాగుతోంది.

| నియోజకవర్గం | అభ్యర్థి |
|---|---|
| అంబర్‌పేట | జి.కిషన్‌రెడ్డి/ఆయన భార్య కావ్యారెడ్డి |
| దుబ్బాక | ఎం.రఘునందన్‌రావు |
| కరీంనగర్ | బండి సంజయ్ |
| ఆర్మూర్ | ధర్మపురి అర్వింద్ |
| బోథ్ | సోయం బాపురావు |
| రామగుండం | సోమారపు సత్యనారాయణ |
| నిర్మల్ | ఎ.మహేశ్వర్‌రెడ్డి |
| చెన్నూరు | వివేక్ వెంకటస్వామి |
| మునుగోడు | కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి |
| మెదక్ | విజయశాంతి |
| తాండూరు/ రాజేంద్రనగర్ | కొండా విశ్వేశ్వర్‌రెడ్డి |
| ఖమ్మం | పొంగులేటి సుధాకర్‌రెడ్డి |
| గద్వాల | డీకే అరుణ/ ఆమె కుమార్తె |
| సూర్యాపేట | సంకినేని వెంకటేశ్వర్‌రావు |
| కల్వకుర్తి | టి.ఆచారి |
| ఆందోల్ | బాబూమోహన్ |
| మహబూబ్‌నగర్ | ఏపీ జితేందర్‌రెడ్డి/(లేదా ఆయన కుమారుడు మిథున్‌రెడ్డికి షాద్‌నగర్) |
| ముషీరాబాద్ | బండారు విజయలక్ష్మి/ భరత్‌గౌడ్ |
| హుజూరాబాద్ | ఈటల రాజేందర్/ ఆయన భార్య జమున |
| గజ్వేల్ | ఈటల రాజేందర్/ మరో అభ్యర్థి |
| కోరుట్ల | ధర్మపురి అర్వింద్ /జేఎన్ వెంకట్ |
| గోషామహల్ | టి.రాజాసింగ్ / ఎం.విక్రమ్‌గౌడ్ |
| పటాన్‌చెరు | నందీశ్వర్‌గౌడ్/ గోదావరి అంజిరెడ్డి |
| ఖానాపూర్ | రమేశ్ రాథోడ్/ మరో అభ్యర్థి |
| ఇబ్రహీంపట్నం | బూర నర్సయ్యగౌడ్/ టి.వీరేందర్‌గౌడ్ |
| భువనగిరి | గూడూరు నారాయణరెడ్డి/ శ్యాంసుందర్‌రావు |
| ముథోల్ | రామారావు పాటిల్/ మోహన్‌రావు పాటిల్ |
| నిజామాబాద్ అర్బన్ | యెండల లక్ష్మీనారాయణ/ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా |
| మల్కాజిగిరి | ఆకుల రాజేందర్/ ఎన్.రామచందర్‌రావు |
| ఉప్పల్ | ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్/ టి.వీరేందర్‌గౌడ్ |
| కుత్బుల్లాపూర్ | కూన శ్రీశైలంగౌడ్/ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి |
| మక్తల్ | జలంధర్‌రెడ్డి/ కొండయ్య |
| శేరిలింగంపల్లి | గజ్జెల యోగానంద్/రవికుమార్‌యాదవ్ |
| కూకట్‌పల్లి | వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు/ మాధవరం కాంతారావు |
| ఎల్‌బీనగర్ | సామ రంగారెడ్డి/ వంగా మధుసూదన్‌రెడ్డి |
| మహేశ్వరం | అందెల శ్రీరాములుయాదవ్/ ఆకుల శ్రీవాణి |
| సనత్‌నగర్ | మర్రిశశిధర్‌రెడ్డి/ ఆకుల విజయ |
| కొత్తగూడెం | కేవీ రంగాకిరణ్ /కోనేరు చిన్ని |
| జనగామ | బేజాది బీరప్ప/ దశమంతరెడ్డి |
| పాలకుర్తి | లేగ రామ్మోహన్‌రెడ్డి/ ఎడ్ల సతీశ్‌కుమార్ (జర్నలిస్ట్) |
| వరంగల్ పశ్చిమ/ హనుమకొండ | ఎం.ధర్మారావు/ రావుపద్మ/ రాకేశ్‌రెడ్డి/ రావుల కిషన్ |
| ఖైరతాబాద్ | చింతల రామచంద్రారెడ్డి/ ఇంద్రసేన్‌రెడ్డి (జస్టిస్ సుభాషణ్‌రెడ్డి కుమారుడు) |
| సికింద్రాబాద్ | జయసుధ/ బండ కార్తీకరెడ్డి |

# హరిప్రియకు టికెట్ ఇవ్వొద్దు

## ఇల్లెందులో సమావేశమైన పలువురు నేతలు.. అధిష్టానానికి విజ్ఞప్తి

**ఇల్లెందు:** ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియకు మరోమారు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వొద్దని ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు అధిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్యే భర్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బానోతు హరిసింగ్ అరాచకాలు మితిమీరాయని, సెటిల్‌మెంట్లు, భూదందాలేకాక సొంత పార్టీ నేతలపైనే కేసులు నమోదు చేయిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో హరిప్రియకు కాకుండా ఎవరికి టికెట్ ఇచ్చినా వారిని గెలిపించుకుంటామని అన్నారు. ఈ మేరకు శనివారంరాత్రి ఇల్లెందులోని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు గృహంలో భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల పరిధిలో ఉన్న ఇల్లెందు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నేతలు సమావేశమయ్యారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పులిగళ్ల మాధవరావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, ఇల్లెందు, బయ్యారం సొసైటీల చైర్మన్లు మెట్ల కృష్ణ, మూల మధుకర్‌రెడ్డి, మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు తండ్రి శ్రీకాంత్ తదితరులు మాట్లాడారు. ఇల్లెందులో ఎమ్మెల్యే భర్త తీరుతో బీఆర్ఎస్‌కు నష్టం చేకూరుతోందని తెలిపారు. గత ఐదేళ్లలో ఇల్లెందు అభివృద్ధి నిధులను ఇతర ప్రాంతాల కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్లు పొందారని ఆరోపించారు. ము న్సిపల్ అధికారులను



పక్కనబెట్టి పీఆర్ శాఖ ఇంజనీర్లతో సుమారు రూ.30 కోట్ల నిధులతో పనులు చేయించాలని ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీని కాపాడుకునేందుకు సీఎంను కలిసే అవకాశం తమకు లేనందున మీడియా ద్వారా ప్రజలు, సీఎం దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. అభ్యర్థిని మారిస్తే తప్ప ఇల్లెందులో పార్టీ గెలిచే అవకాశం లేదని, అయితే, ఈ విషయంలో సీఎం కేసీఆర్ ఆదేశాలను శిరసా వహిస్తామని స్పష్టం చేశారు.

# పటేల్ యూత్ ఫోర్స్ ఐటీ విభాగం సమావేశం కన్వీనర్‌ల నియామకం




కొండాపూర్, ఆగస్ట్ 19 (వాయిస్ టుడే): మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ కన్వీనర్ లు ఎర్రం తేజ పటేల్,అభిషేక్ పటేల్ అధ్వర్యంలో కొండాపూర్‌లో హైదరాబాద్ ఐటీ కంపెనీలో పనిచేస్తున్నా యూత్ ఫోర్స్ సభ్యుల తో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామాల లో ఉన్న మున్నూరు కాపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కలపించేందుకు కావలసిన నైపుణ్యం,శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకొని ముందుకు వెళ్ళాలి చర్చించారు. యువతకు ఉద్యోగ అవకాశాల సమాచారం కోసం %ఎష్టఫ్%'%ం ఖజూజూ% గ్రూప్ లను క్రియేట్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మీరు పనిచేస్తున్న ఆఫీస్ లో ఎలాంటి ఉద్యోగ అవకాశలు ఉన్న మన వారికి తెలియజేయాలి. మారుతున్న %వఎష్ట్రఅశీశ్రీశీస్త్రఎ% లను ఉద్యోగ అవకాశలు ఎక్కువ గా ఉన్న కోర్సు లను మన వారికి వివరాలు తెలుపగలరు అని అన్నారు. త్వరలో మన వారు నెలకొల్పిన కంపెనీల తో మాట్లాడి మున్నూరు కాపు జాబ్ మేళా కోసం ప్రయత్నం చేయాలి అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాలకు చెందిన వారికి కన్వీనర్ లాగా నియమించి ఐడి కార్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ పెరుక రమేష్ పటేల్,వివిధ ఐటీ కంపెనీ లో పనిచేసే మున్నూరు కాపు యూత్ ఫోర్స్ సభులు పాల్గొన్నారు.

# గౌడ కుల బాంధవుడు కేసీఆర్

## రామ్ నర్సింహ గౌడ్



సికింద్రాబాద్, తార్నాక: ఆగస్టు18, (వాయిస్ టుడే ప్రతినిధి): నగరంలోని ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ భారీ విగ్రహ ఏర్పాటుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేయడం అభినందనీయం, గౌడ కులస్తులకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి, గౌడ కుల బాందవుడిగా కేసీఆర్ నిలిచారని శనివారం కేసీఆర్ చిత్రపటానికి ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు బీఆర్ఎస్ నాయకులు, ఓయూ పరిశోధక విద్యార్థి వీరమల్ల రామ్ నర్సింహ గౌడ్ అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. శుక్రవారం విగ్రహ ఏర్పాటుకు మూడు కోట్లు నిధులు మంజూరు చేస్తూ కేసీఆర్ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషకరమన్నారు. నూతన ఎక్సైజ్ పాలసీ ద్వారా గౌడ కులస్తులకు వైన్ షాపుల్లో రిజర్వేషన్ కల్పించడం, ఈత, తాటి చెట్ల పన్ను రద్దుచేయడం, హైదరాబాద్ మహానగరంలో గౌడ కులస్తుల ఉపాధి కల్పన కోసం కల్లు దుకాణాలు తెరిపించడం ఆయన మానవత్వానికి నిదర్శనం అన్నారు. కేసీఆర్ వెంట గౌడ కులస్తులు ఉంటారని పేర్కొన్నారు.




# సెప్టెంబర్10 న 5లక్షల మందితో బీసీల సింహ గర్జన

### మా వాటా మాకు ఇవ్వకుంటే బీసీలకు రాజకీయ పార్టీ తప్పదు.

### సింహగర్జన సభా ప్రాంగణానికి గద్దర్ ప్రాంగణంగా నామకరణం

ఎల్బీనగర్ ఆగస్టు 19(వాయిస్ టు డే): వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు 60 సీట్లు కేటాయించాల్సిందీనని లేదంటే అగ్రకుల పార్టీలకు ఇవే చివరి ఎన్నికలవుతాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం ఎల్బీనగర్‌లోని పల్లవి గార్డెన్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సామాజిక న్యాయం సబ్బండ కులాలకు రాజ్యాధికారం అనే నినాదంతో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోవచ్చే నెల సెప్టెంబర్10న హైదరాబాద్ లోని సరూర్ నగర్ స్టేడియంలో 5లక్షల మందితో 'బీసీల సింహ గర్జన భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీ సిట్టింగుల పేరుతో కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాల పేరుతో బీజేపీ సర్వేల పేరుతో అర శాతం, 5 శాతం ఉన్న వారికి టిక్కెట్లు కట్టబెట్టాలని చూస్తున్నాయని , ఇదే జరిగితే బీసీలంతా తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలో నిలిపి ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి తీరుతామని ఆయన హెచ్చరించారు. మెమెంతో మాక%శీ%త వాటా దక్కాల్సిందేనని, అన్ని పార్టీలు సామాజిక న్యాయం పాటించి జనాభాదామాషా ప్రకారం అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్ల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే అగ్రకుల రాజకీయ పార్టీలను బీసీలంతా రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీలకు టిక్కెట్లు ఇవ్వకుండా బిసి వ్యతిరేక వైఖరి అవల%శీ%భిస్తున్న పార్టీలపై ఆయన ఫైరయ్యారు. బీసీలపై ఈ మూడు పార్టీలు ఇదే వైఖరిని అవలంభిస్తే 2023 ఎన్నికలే ఈ పార్టీలకు చివరి ఎన్నికలు కానున్నాయని, బీసీలకు ఇక తప్పని పరిస్థితిలో ఒక రాజకీయ పార్టీని ఏర్పాటు చేసే దిశలో ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు. కాగా సమావేశానికి ముందు ఇటీవల మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్, బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, బిసి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సురిగి దుర్గయ్యగౌడ్, బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్, కుంట్లరు వెంకటేష్ గౌడ్, రఘురాం నేత, కౌళ్ల జగన్నాధం, చక్రహరి రామరాజు, పర్ష హనుమాండ్లు, ఈడిగే శ్రీనివాస్ గౌడ్, నరేష్ ప్రజాప్రతి, జాజుల లింగంగౌడ్, ముద్దగౌని సతీష్ గౌడ్,బిసి మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మనిమంజరి,వడ్లకొండ వేణుగోపాల్, స్వర్ణగౌడ్, గౌతమి, రమ్య, నాయకులు గురిజ నర్సింహ, పాలకూరి కిరణ్, చింతకింది స్వామి, మాధగాని కృష్ణ, బండిగారి రాజుగౌడ్, గూడూరు భాస్కర్, కర్నాటి వెంకటేశం, అన్ని జిల్లాల అధ్యక్షులు, కమిటీల ప్రతినిధులు, మహిళా సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ 48 గంటల నిరసన దీక్ష

### కెసిఆర్ కేటీఆర్‌లు జంధ్యాల తీసిన సినిమా అహ నా పెళ్ళంటలాగా కథ చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారు

### ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్



సికింద్రాబాద్, తార్నాక: ఆగస్ట్ 18, (వాయిస్ టుడే ప్రతినిధి): రామంతపూర్ లో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ చేస్తున్న డబుల్ బెడ్ రూములకై 48 గంటల నిరసన ధర్నాకు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ శనివారం విచ్చేసి సంఘీభావం తెలిపారు,ఈ సందర్భంగా డా.లక్ష్మణ్, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ లు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నార సంవత్సరాల తెలంగాణ పాలనలో ఇదిగో డబుల్ బెడ్ రూమ్ అదిగో డబుల్ బెడ్ రూమ్ అంటూ మభ్యపెడుతూ పబ్బం గడుపుకుంటూ ఓట్లు దండు కుంటున్నారు తప్పా ఏ ఒక్క నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ లు అందించలేకపోయారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లు కోట శ్రీనివాస్ ను మించిన హాస్యనటుల ని జంధ్యాల తీసిన సినిమా అహ నా పెళ్ళంట కథ చెప్పిన విదంగా కోడిని దూలానికి కట్టేసి కింద కోడి కూరతో బిర్యానీ తినిపించిన చందా నా నేడు తెలంగాణలో ఈ తండ్రి కొడుకుల హామీలు కూడా అదే విదంగా ఉన్నాయి అని ఎద్దేవా చేశారు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్.... బీజేపీ ఎమ్మెల్యే ఉన్నప్పుడు మాత్రమే ఉప్పల్ నియోజకవర్గంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు పేద ప్రజలకు ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు.కట్టిన డబుల్ బెడ్ రూమ్ లు కూడా లంచాలు తీసుకొని స్థానికులకు ఇవ్వడం లేదు అని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ లో నిరుపేదలకు అందే వరకు వివిధ దశల్లో బిజెపి ఉద్యమిస్తుందని హెచ్చరించారు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్. ఈ నిరసన ధర్నా లో బీజేపీ నాయకులు, మహిళలు భారీగా పాల్గొన్నారు.




# జింఖానా గ్రౌండ్స్‌లో అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్స్ ప్రారంభం

### టైటిల్ ఫేవరెట్‌గా తెలంగాణ జట్టు

హైదరాబాద్, ఆగస్టు 19, 2023: అమెరికన్ ఫ్లాగ్ ఫుట్‌బాల్ నేషనల్స్ 2023 పోటీలను హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్స్‌లో శనివారం ఘనంగా ప్రారంభించారు. దీనికి ఎల్ఐసీలో దేశంలోనే నెం.1 చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ (సీఎల్ఐఏ), భారత జట్టు బ్రాండ్ అంబాసిడర్ కౌటికె విఠల్ హాజరయ్యారు. ఈసారి టైటిల్ ఫేవరెట్లలో తెలంగాణ జట్టు కూడా ఉంది. ఇప్పటికే ఇది కేరళ, హర్యానా జట్లను గ్రూప్ మ్యాచ్‌లలో ఓడించి, గ్రూపులో అగ్రస్థానానికి చేరుకుంది. మొత్తం 12 పురుషుల జట్లు, 8 మహిళల జట్లు ఈ పోటీలలో పాల్గొంటున్నాయి.

**పురుషుల జట్లు:** తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పంజాబ్, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఢిల్లీ, హర్యానా.

**మహిళల జట్లు:** రాజస్థాన్, ఢిల్లీ, కర్ణాటక, కేరళ, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, పంజాబ్, చండీగఢ్.

నేషనల్స్‌లో వారి ఆటతీరును బట్టి భారత జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేస్తారు. అలా ఎంపికైనవారు అక్టోబర్ నెలలో మలేషియాలో జరిగే ఏషియన్ ఓషియానిక్ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున ఆడతారు. భారత జట్టు గతంలో 2018, 2021 సంవత్సరాల్లో వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో పాల్గొంది. అమెరికన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు అంతర్జాతీయ ఫెడరేషన్ అమెరికన్ ఫుట్‌బాల్, భారత ఒలింపిక్ సంఘాల గుర్తింపు ఉంది.



# జిల్లా మాల సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ వర్కింగ్ చైర్మన్గా పరుగుల ప్రశాంత్ నియామకం

సికింద్రాబాద్, తార్నాక: ఆగస్టు19, (వాయిస్ టుడే ప్రతినిధి) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేస్తు న్నందున పరుగుల ప్రశాంతను తెలంగాణ రాష్ట్ర మాల సంఘ జాయింట్ యాక్షన్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ వారు ప్రశాంత్ ను హైదరాబాద్ జిల్లా కమిటీలో వర్కింగ్ చైర్మన్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పరుగుల ప్రశాంత్ వర్కింగ్ కమిటీ చైర్మన్గా నియమితులైనందుకు సంతోషంగా ఉందని నియమించినందుకు కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడిపల్లి సిఐ గోవర్ధనగిరి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



మేడిపల్లి, ఆగస్ట్ 19 (వాయిస్ టుడే) : రాచకొండ కమిషనర్ అధికారుల ఆదేశాల మేరకు కమిషనరేట్ పరిధిలో సరిగ్గా నెంబర్ ప్లేట్లు, సరైన వాహన పత్రాలు లేని వేఖిల్స్ ను గుర్తించేందుకు ఏకకాలంలో వాహనా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెంగిచెర్ల (ఐ ఓ సి ఎల్) చౌరస్తా వద్ద మేడిపల్లి సీఐ గోవర్ధన్ గిరి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సిఐ గోవర్ధనగిరి మాట్లాడుతూ రాచకొండ కమిషనర్ ఆదేశాల ప్రకారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల దేవేందర్ నగర్, చౌరస్తాల వద్ద ప్రత్యేక బృందాలతో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని నంబర్ ప్లేట్ లేని వాహనాలు,సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తిస్తూ,లైసెన్స్ లేనివారికి కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇలా ఏక కాలంలో ఒకేసారి సిటీ లోని అన్ని స్టేషన్ పరిధిలలో తనిఖీలు చేయడంతో ఎవరైనా అనుమాన కదలిక వ్యక్తులపైన నిగ అన్నది ఈజీ అవుతుందని 4, 5, వెకిల్స్ ని గుర్తించినట్లు వాటిపై తగిన చర్యలు తీసుకుంటామని సీఐ గోవర్ధనగిరి తెలియజేశారు.

# అభివృద్ధికి నోచుకోని మల్లాపూర్ డివిజన్లో రాగిడి లక్ష్మారెడ్డి బస్తీ నిద్ర

మల్లాపూర్, ఆగస్ట్ 19 (వాయిస్ టుడే): ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్లో బస్తీ సమస్యల పరిష్కారం కోసం బస్తీనిద్ర కార్యక్రమాన్ని చేపట్టిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. మల్లాపూర్ డివిజన్లో పఠాన్ బస్తి, ఓల్డ్ మల్లాపూర్, ఎస్సీ బస్తీ 1, సుభాష్ నగర్, సూర్య నగర్, ఎస్సీ బస్తీ 2, రాజీవ్ గృహకల్ప కాలనీ, పిట్టల బస్తి, బ్రహ్మపురి కాలనీ, ఎస్ వి నగర్, అంబేద్కర్ చౌరస్తా లలో గడపగడపకి పాదయాత్ర కార్యక్రమం చేపట్టడం జరిగింది. యాత్రను ఉద్దేశించి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్ పఠాన్ బస్తీలో లో అస్తవ్యస్తంగా మారిన రోడ్లు డ్రైనేజీ సమస్య, మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నది కాబట్టి అధికారులు వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని వారు హెచ్చరించారు. ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజీ సమస్య నేటికీ అదే విధంగా ఉండి మురికి నీరు అంత కాలనీ గుండ ప్రవహిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ డెంగ్యూ మలేరియా లాంటి వాదులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, నాగలక్ష్మి నగర్ కాలనీలో కనకయ్య అనే టిఆర్ఎస్ కార్యకర్త వారి కాలనీలో అధ్వానంగా డ్రైనేజీ సమస్య ఉందని అలాగే దేవమ్మ అనే మహిళ ఎస్సీ బస్తి 2 లో నీటి సమస్య తీవ్రంగా ఉందని లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది.9 ఏళ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి కనీసం వృద్ధాప్య పింఛన్లు కానీ, వితంతు పింఛన్లు కానీ, రేషన్ కార్డులు కానీ, దళిత బంధుకాన్ని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కానీ, వారికి అందట్లేదని కాలనీలలో ప్రజలు వారి బాధను మొరపెట్టుకున్నారు, వారి సమస్యని రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి



తీసుకురావడం జరిగింది. మల్లాపూర్ డివిజన్ లో జే ఎన్ ఎం యు కాలనీలో నీటి సమస్య దైనియంగా ఉందని కాలనీవాసులు రాగి లక్ష్మారెడ్డి కి మొరపెట్టుకున్నారు పైపులైన్ల ద్వారా నీటి సరఫరా అందజేయాలని అలాగే కాలనీలో బోరు విషయంలో కరెంట్ కట్ చేయడం వల్ల తీవ్ర ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు, ఇట్టి విషయమై సంబదిత అధికారులతో మాట్లాడి సమస్యను తీరుస్తారని రాగిడి లక్ష్మారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ఇలా ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం కల్లబొల్లి వాగ్దానాలు చేసి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకోవడమే తప్ప ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టారని, రాగిడి లక్ష్మారెడ్డి ఎద్దేవా చేశారు. మొద్దు నిద్రపోతున్న ప్రజాప్రతినిధులు, అధికారులు డివిజన్లో ఏ కాలనీలో చూసినా ఎక్కడి సమస్యలు అక్కడే ప్రతి కాలనీలో సమస్యలు పరిష్కరించడంలో అటు స్థానిక ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ విఫలమయ్యారని రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే వేసిన రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఉందని. ప్రజా సమస్యల పట్ల దగ్గరగా వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలని బస్తీలో గడపగడపకు పాదయాత్ర చేస్తూ బస్తీ నిద్ర కార్యక్రమాన్ని చేపట్టి వారి సమస్యలు తెలుసుకున్న రాగిడి లక్ష్మారెడ్డి వెంటనే వీటన్నిటినీ తక్షణమే పరిష్కరించాలని, పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని, లేనియెడల పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాగిడి లక్ష్మారెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగేటి సంజీవరెడ్డి, నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్, మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ పులిపాక అంజయ్య,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కప్పర సాయి గౌడ్,నెమలి అనిల్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పత్తి కుమార్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవీన్, రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, బొంగుని ఉమేష్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎక్స్ డి సి సి ఓ బి సి చైర్మన్, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ ఎలక్టెడ్ జనరల్ సెక్రెటరీ రాజేష్,బెల్లం గట్టయ్య యాదవ్,ప్రభాకర్ రెడ్డి, మక్తాల రాజు గౌడ్, దంతూరి రాజు గౌడ్, వంగేటి బాల్ రెడ్డి,టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, టిపిసిసి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షేక్ మాదర్ వలీ, సాదిక్, సతీష్ గౌడ్, బన్నీ గౌడ్, సన్నీ గౌడ్, పవన్, అజయ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం లా సిఎం రిలీఫ్ పండ్

### కార్పొరేటర్ బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి



పిర్జాదిగూడ, ఆగస్ట్ 19 ( వాయిస్ టుడే ) : తెలంగాణ ప్రభుత్వం పేద,మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సియం రిలీఫ్ ఫండ్ వరంలా మారింది, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కలిపిస్తుంది, ఆపద సమయంలో అండగా సిఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుంది దానికి గాను పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని జి. వెంకట్ రెడ్డి కి 30,000 రూపాయల చెక్కు ను అందచేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి.

## గీతాంజలి స్కూల్లో విద్యార్థుల నూతన క్యాబినెట్ ఎన్నిక

### కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుతారు: ఏసిపి శివ భాస్కర్

### నేటి పోటీ ప్రపంచంలో కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు : ప్రిన్సిపల్ సయ్యదా



కూకట్‌పల్లి: ఆగష్టు 19(వాయిస్ టుడే) నాయకులు అనేవారు ఎవరైనా పుడుతారు తప్ప సృష్టించబడరని, మనం చేసే పనులు ఇతరులకు ఆదర్శవంతంగా ఉంటూ, నేర్చుకునేందుకు మరియు మరింతగా మారడానికి స్ఫూర్తినిచ్చే వారసత్వాన్ని సృష్టిస్తే, వారు అద్భుతమైన నాయకులుగా ఎదుగుతాన్నారు. వివేకనందనగర్ గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్ అధ్వర్యంలో ప్రైమరీ స్కూల్ 5 వ తరగతి విద్యార్థులకు మరియు పదవ తరగతి విద్యార్థుల నుండి 10మంది విద్యార్థులను కొత్త క్యాబినెట్ నాయకులను ఎన్నుకుని వారికి బ్యాడ్జిలను అందజేసి సన్మానం చేయడానికి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పాఠశాల ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థుల చేత మార్చ్ ఫస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి పోలీస్ ఏసిపి శివ భాస్కర్, గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పి.శ్రీనివాస్ హాజరై క్యాబినెట్ నాయకులుగా ఎన్నికైన విద్యార్థులను అభినందించారు. ముందుగా మామవతు శ్రీ సరస్వతి" అనే సరస్వతీ దేవి పాట, గణపతి నృత్యం మరియు జాతీయత స్ఫూర్తితో ఇతర సాంస్కృతిక నృత్యాలతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యదా మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందించారు. వారు మంచి రోల్ మోడల్‌గా ఉండాలని, మానవజాతి యొక్క అపరిమిత సామర్థ్యాలపై విశ్వాసం కలిగి ఉండాలని ఖచ్చితంగా నిజాయితీగా ఉండాలని సూచించారు. సెకండరీ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమావెంకట్ మాట్లాడుతూ విద్యార్థి మండలిని ఉద్దేశించి వారి పాత్రలు మరియు బాధ్యతలను గుర్తుంచుకోవాలన్నారు. ఏసిపి శివ భాస్కర్ విద్యార్థి మంత్రివర్గాన్ని సత్కరించి బ్యాడ్జ్ చేసారు. అనంతరం ఏసిపి మాట్లాడుతూ ఈ సంవత్సరానికి శుభాకాంక్షలు మరియు ఉజ్వల భవిష్యత్తు కూడా ఉండాలని ఆకాంక్షించారు. అంకిత భావంతో కృషి మాత్రమే నాయకత్వ నాణ్యతకు దారితీస్తుందని, బాధ్యత మరియు చిత్తశుద్ధి విలువలను సూచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.



## నేటి బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పిలుపు

కూకట్ పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గంలోని మెట్రో హుడా ట్రక్ పార్కింగ్ లో జరిగే మార్పుకోసం మహా ఉద్యమం భారీ బహిరంగ సభకు నేతలు, కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పిలుపునిచ్చారు. శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న విధానాలకు, పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ను స్వాగతిస్తున్నామన్నారు. రేపు జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యరావు, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి కోసం ఆసక్తిగల రంగాన్ని ఎంచుకోవాలి

### టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లిబీ ఆగష్టు 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ పరిధిలోనిలోని గూడ్స్ షెడ్ రోడ్డులో డివిజన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జోజమ్మ, ఉదయరాజు దంపతుల రవిసాగర్ ఇండస్ట్రీస్‌ని శనివారం టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ యవత, నిరుద్యోగులు ఆసక్తి, అనుభవం గల రంగాలలో తమ కుటుంబాన్ని పోషించుకోడానికి జీవనోపాధిని ఎంచుకుని స్థిరపడాలని, అంతేకాకుండా మరికొందరికి ఉపాధి కలపంచి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సత్యం శ్రీరంగం సూచించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, ఫణి, రజిత, జిబిన్, నయీమ్, శేఖర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

# హెూమియోపతి హౌస్ సర్జన్లల 25వ రోజు నిరసన ధర్నా




సికింద్రాబాద్, తార్నాక: ఆగస్టు18, (వాయిస్ టుడే ప్రతినిధి): రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజ్ లో గత 24 రోజులుగా హౌస్ సర్జన్ లు, జూనియర్ డాక్టర్లు విధులను బహిష్కరించి ధర్నా చేస్తున్నారు, ప్రభుత్వం ప్రభుత్వ హెూమియోపతి జూనియర్ డాక్టర్లపై వివక్ష చూపుతోందని, శనివారం రోజు నిరసన, ధర్నా నిర్వహించారు, హైకోర్టు,సుప్రీంకోర్టు విద్యార్థులకు అనుగుణంగా తీర్పు ఇచ్చి%శీ%దని, తీర్పు ను అమలు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని రాజ్యసభ సభ్యుడు డా.లక్ష్మణ్ కు రామంతాపూర్ లో వినతిపత్రం అందించారు. పక్క రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రంలో హెూమియో వైద్య విద్యార్థులకు ఇచ్చినటువంటి స్టైఫన్డ్ చాలా తక్కువ అని, దేశం లోని ఏ రాష్ట్రం లో అయినా ఇంత తక్కువ స్టైఫెండ్ లేదని అన్నారు, 2014 జీవో ప్రకారం స్టైఫండ్ పెంచక పోవడం, గత 8 నెలల నుండి అసలు స్టైపుండ్ ఇవ్వక పోవడం తో విధిలేని పరిస్థితి లో విధులను బహిస్కరించ వలసి వచ్చిందని అన్నారు. తెలంగాణలో ఉన్న ఒకే ఒక ప్రభుత్వ హెూమియో మెడికల్ కాలేజ్, హౌస్ సర్జన్ లకు తెలంగాణ ప్రభుత్వం 2014 లొ ప్రతి 2 సంవత్సరాలకు 15% స్టైఫండ్ పెంచు తామన్న ప్రభుత్వం, స్టైఫండ్ పెంచక పొగా, గత 8 నెలల నుండి అసలు స్టైఫొండే ఇవ్వడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ వాళ్లకు అల్లోపతి వాళ్లతో ప్రతి 2 సంవ్సతరాలకు 15% పెంచుతామని 2014 లొ జి ఓ ఇచ్చిన ప్రభుత్వం వాళ్లకు ఇచ్చి తమకు ఇవ్వకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు, ప్రభుత్వం మాపై చిన్న చూపు చూస్తోంది. వెంటనే మా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె విరమించేది లేదని హెచ్చరించారు.



## అభివృద్ధి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్ పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గల ఆదిత్యనగర్ లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, మీ కాలనీ, కానీ, బస్తీ లలో ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నన్ను కానీ, కార్పొరేటర్ కార్యాలయాన్ని కానీ సంప్రదించండని ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు వెంకట్ రెడ్డి, మోహన్ రావు, జివన్ రాజు, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్ బాబు, శంకర్ రావు, పుల్లారావు, రాధాకృష్ణ, ప్రేమ్ నాయక్, సాంబశివా రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి

### మేడ్చల్ జిల్లా దళిత విభాగం చైర్మన్ పత్తి కుమార్



కూకట్‌పల్లి, ఆగష్టు 19(వాయిస్ టుడే) జీహెచ్ఎంసీలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని పత్తి కుమార్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కాప్రా సర్కిల్ కార్యాలయం ముందు ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న ధర్నాకు శనివారం బి బ్లాక్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి తోపాటు పత్తి కుమార్ సంపూర్ణ మద్దతు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన మాట తప్పారన్నారు. అందరినీ మోసం చేసినట్టుగానే చివరకు పారిశుద్ధ్య కార్మికులను సైతం సీఎం మోసం చేశారని పత్తి కుమార్ దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలన్నారు. ప్రజల సంక్షేమం, ఉద్యోగుల అభ్యున్నతి కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. పెద్ద యెత్తున పారిశుద్ధ్య కార్మికులు ఎస్ఎఫ్ఏ లు పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిన్నారులు.. పోతురాజు విన్యాసాలతో నేత్రపర్వంగా ఊరేగింపు



జూబ్లీహిల్స్ ఆగష్టు 20 (వాయిస్ టుడే) రహమత్ నగర్ ఎస్ పి ఆర్ హిల్స్ లో ఉన్న రెడ్ రోజ్ స్కూల్ లో బోనాలు పాఠశాలలో ఆషాడ మాసం బోనాలకు సాంప్రదాయకరంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను నెత్తిన పెట్టుకున్న చిన్నారులు, మహిళా టీచర్లు నగర వీధుల్లో బోనాల ఊరేగింపు నిర్వహించారు. పోతురాజు విన్యాసాలు, డప్పు దరువులతో ఈ ఊరేగింపు నేత్ర పర్వంగా జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి బోనాల పండుగ చాలా ఘనంగా వైభవంగా చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని., ఆగష్టు 19 వాయిస్ టుడే : చరిత్ర సజీవంగా ఉందంటే దానికి కారణం ఫోటోగ్రాఫర్స్... సమాజంలో ఫోటోగ్రాఫర్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని రామగుండం శాసనసభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని పట్టణంలోని కూరగాయల మార్కెట్ వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడారు...వృత్తి ని కళను నమ్ముకుని తమ ప్రతిభతో జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లకు సమాజంలో గొప్ప గుర్తింపుందన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తానని వారికి ప్రభుత్వ పరంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాగంటి శంకర్ బాల రాజ్ కుమార్ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు జె.వి.రాజు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ బాధ్యులు రెడ్డి భాస్కర్ శనిగరపు మల్లేష్ బండారి ప్రసాద్ బైరం సతీష్ గూడూరు శ్యాం కోడి రామకృష్ణ గాండ్ల శ్రీనివాస్ విజయ్ తులసి దొమ్మేటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్ దినోత్సవం.

### ముఖ్యఅతిథిగా హాజరైన సదాశివనగర్ సిఐ రామన్



సదాశివనగర్ : సదాశివనగర్ మండలంలోని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సదాశివ నగర్ మండలం యూనియన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ డాగురె ఫోటోకు పూలమాలలు వేసి జ్యోతి వెలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐ రామన్ ఉప సర్పంచ్ వంకాయల రవి యూనియన్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీధర్ ప్రధాన కార్యదర్శి రాజు జిల్లా ఉపాధ్యక్షులు ఉమా శేఖర్ సభ్యులు సాయిబాబా లడ్డు ఆశన్న సతీష్ ప్రసాద్ సాంబ రవి రాజు రంజిత్ శ్రీకాంత్ వంశీ తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాదులో రాయల్ ఎన్ఫీల్డ్ హంటర్ వార్షికోత్సవం



సికింద్రాబాద్, తార్నాక: ఆగస్టు18, (వాయిస్ టుడే ప్రతినిధి) రాయల్ ఎన్ఫిల్డ్ రూపొందించిన హంటర్ 350 ద్విచక్ర వాహనం ఒక సంవత్సరం లో 2 లక్షల బైక్ లు అమ్మినందున హంటర్ వార్షికోత్సవాన్ని తార్నాకలో ఘనంగా నిర్వహించారు సంస్థ నిర్వాహకులు. ఈ వార్షికోత్సవంలో వాహనాలు లు కొన్న రాష్ట్ర వ్యాప్త వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వినియోగదారులు మాట్లాడుతూ ఈ హంటర్ 350 రాయల్ ఎన్ఫీల్డ్ తక్కువ బరువుతో యువతకు నచ్చే విధంగా స్టైలిష్ గా ఉంటుందని తల్లిదండ్రులు భయపడాల్సిన పనిలేదని అన్నారు. వినియోగదారులకు గేమ్ లు నిర్వహించి బహుమతులు అందజేశారు నిర్వాహకులు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తక్కువ సమయం లో రాయల్ ఎన్ఫెల్డ్ లో హంటర్ బైక్ అమ్మకాలు ఒక్క సవత్సరం లో 2 లక్షల కు పైగా అమ్మకాలు జరగడగం పై ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 74 స్టోర్స్ ఉండగా హైదరాబాద్ లో 30కి పైగా రాయల్ ఎన్ఫీల్డ్ స్టోర్స్ ఉన్నాయన్నారు.

# ఆశీర్వదించండి

## సింగరేణి కార్మికులను కోరిన సోమారపు సత్యనారాయణ



గోదావరిఖని, ఆగస్టు 19 (వాయిస్ టుడే) బొగ్గు భాయి బాట కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే & మాజీ టిఎస్ ఆర్టీసీ చైర్మన్, సోమారపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆర్ జి -1, ఏరియాలోని జిడికే 5 ఓసిపి , కొందరు భూకబ్జాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,కొంతమంది ఇతర పార్టీల నాయకులు సింగరేణిని ప్రైవేటుపరం చేస్తున్నారని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు దయచేసి వారి మాటలను ఎవరు నమ్మకూడదు ఎందుకంటే మన భారత దేశ ప్రధానమంత్రి మోడీ క్లియర్ గా చెప్పారు ఎట్టి పరిస్థితులలో సింగరేణినీ ప్రైవేట్ పరం చేయబోనని కాబట్టి సింగరేణి కార్మికులు ఎట్టి పరిస్థితిలో అసత్య ప్రచారాలు చేస్తున్న వారి మాటలు నమ్మవద్దని తెలియజేశారు, అదేవిధంగా సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ విషయంలో చాలా అన్యాయం జరుగుతుందని వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు, కావున దయచేసి ఈ రాబోయే ఎన్నికలలో మన రామగుండం నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు, మీ ఆశీర్వాదంతోనే రామగుండం నియోజకవర్గంలో గొప్పగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు,అనంతరం అదేవిధంగా రామగుండం ఏరియా 1, లోని 7 LEP, గని సందర్శించి కార్మికులను కలిశారు అందులో ఎక్కువ శాతం మంది కార్మికులు కొత్తగా ఉద్యోగంలో చేరినవారే వున్నారు ట్రైనింగ్ చేస్తున్నారు వారితో మాట్లాడుతూ అందరూ శ్రద్ధగా ట్రైనింగ్ చేయాలని, వర్క్ నేర్చుకోవాలని, సేఫ్టీగా ఉండాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని వారికి చెప్పారు, సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ప్రతి ఒక్క కార్మికునికి తప్పకుండా గృహాసౌకర్యం క్వార్టర్ ఇప్పిస్తానని తెలిపారు. దయచేసి మళ్ళీ వచ్చే ఎన్నికలలో బిజెపి అభ్యర్థిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు, కార్యక్రమంలో మొలుగూరి వీరన్న, భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ ముదిరాజ్, దీటి వెంకటస్వామి. మంచి కట్ల బిక్షపతి, సోమారపు అరుణ్ కుమార్, కోదాటి ప్రవీణ్.సంపంగి శ్రీను, సంజీవ్, మామిడి వీరేశం, బుంగ మహేష్.ఎయిర్టెల్ సునీల్ ,సురేందర్ పటేల్. తోకల అనురాగ్, అందే.రాజ్ కుమార్, దాసరి కిషోర్. కుమార్. బండి రాము శ్రీకాంత్ ,నిఖిల్, వాసు,బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## నేడే కుడా యూని సిటీ లే అవుట్ ప్లాట్ల వేలం

### కుడా చైర్మన్ సుందర్ రాజ్, వైస్ చైర్మన్ రిజ్వాన్ బాషా

వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ రోజు (ఆదివారం) ఉదయం 11 గంటల నుండి ఉనికిచర్ల లో యుని సిటీ కుడా లే అవుట్ రెసిడెన్షియల్ ప్లాట్లను అక్షన్ చేస్తున్నట్లు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కుడా చైర్మన్ సుందర్ రాజ్ , వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా లు కోరారు. శనివారం వారు ధర్మసాగర్ మండలంలోని ఉనికిచర్ల లో కుడా లే అవుట్ ప్లాట్ల వేలం ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కుడా చైర్మన్ సుందర్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతాల్లో హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరమేనని, ఇలాంటి నగరంలో కూడా ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో భారీ ప్రాజెక్టుతో కూడా ముందు అడుగు వేసిందని అన్నారు. కుడా అంటేనే ఓ నమ్మకమని అలాంటి నమ్మకమే నేడు కుడా ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో 135 ఎకరాల్లో యుని సిటి వెంచర్ లో త్రాగునీరు, వాటర్ ట్యాంక్ , అండర్ డ్రైనేజీ, 40 ఫీట్ల రోడ్డు , 100 శాతం వాస్తు, అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థ, చిల్డ్రన్ పార్క్ , అవెన్యూ ప్లాంటేషన్ తో ఎంతో అద్భుతంగా తీర్చే దిద్దుతోందని అన్నారు. నేషనల్ హైవే ఓ ఆర్ ఆర్ నుండి అతి సమీపంలో అద్భుతమైన రోడ్డు సౌకర్యం కలిగి ఉన్నదని అన్నారు. 'యుని సిటి' వెంచర్ తీర్చే దిద్దుతోందని, మొదటి విడతలో 50 ప్లాట్లను వేలం వేయనున్నామని, 200, 300 గజాల ప్లాట్లను తయారు చేయడం జరిగిందని అన్నారు. వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ ఈ నెల 20 న ఉదయమున 11 గంటల నుండి ఉనికిచర్ల లో జరిగే ప్లాట్ల వేలానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, వేలంలో పాల్గొనే ఆసక్తి గల వారు రూ. 25 వేల (ఈ.ఎం.డి.) డిపాజిట్ చెల్లించాలని, వేలంలో ప్లాట్ రానిచో అట్టి రుసుమును వారికి తిరిగి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ప్లాట్ వేలం కనీసం ధర నిర్ణయించడం జరిగిందని, వేలంలో అధిక ధర పాడిన వారికి ప్లాట్ దక్కుతుందన్నారు. పిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, యూఏఈ సిద్దార్థ నాయక్, తదితరులు ఉన్నారు.

## వరంగల్ పోలీస్ కమీషనరేట్‌లో కబ్జారాయుళ్ళ ఏరివేత షురూ..

### పి.డి. యాక్టు ప్రయోగంతో శ్రీకారం చుట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ ఎ.వి. రంగనాథ్



వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 19 ( వాయిస్ టుడే ప్రతినిధి) సామాన్య ప్రజలు పొదుపు చేసుకొని కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాలతో పాటు ఉద్యోగ రీత్యా విదేశాల్లో వున్నా వ్యక్తులకు చెందిన స్థలాలపై కన్నేసి మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు వారి స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న భూ భూకబ్జారాయుళ్ళ ఆగడాలను కట్టడి చేసే కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి భూ కబ్జారాయుళ్ల పట్ల ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ కమిషనర్ మరో అడుగు ముందుకేసి భూ కబ్జారాయుళ్లపై పీడీ యాక్ట్ నమోదు కు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే నకిలీ జి. పి. ఏ లతో భూ కబ్జాలకు పాల్పడమే కాకుండా తప్పుడు పత్రాలతో బ్యాంక్ రుణాలను పొందిన భూ కబ్జారాయుడిపై వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి రంగనాథ్ శనివారం పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను కేయుసి ఇన్స్ స్పెక్టర్ అబ్బయ్య పీడీ యాక్ట్ ఉత్తర్వులను నిందితుడికి చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో అందజేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ గోపాల్ పూర్ ప్రాంతానికి చెందిన వలబోజు కేదారేశ్వర్ (38), సివిల్ ఇంజనిరింగ్ చేసి తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో అవసరమైన వారికి బ్యాంక్ రుణాలకు కావల్సిన పత్రాలను తయారు చేసి అందజేసేవారు. ఇదే సమయంలో విదేశాల్లో వుండే వ్యక్తులకు సంబందించిన స్థలాలను జి.పి.ఏ పత్రాలను తయారు చేసేవాడు. ఈ అనుభవంతో నిందితుడు కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాళీ జాగలపై నజర్ వేసి వాటిపై నకిలీ జి.పి.ఏ. లను సృష్టించి స్థలలాను కబ్జా చేసి అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తూ, రాజీ అయితే స్థల అసలు యాజమానుల నుండి లక్షల్లో డబ్బులు గుంజేవాడు. అంతే కాకుండా నిందితుడు తయారు చేసిన నకిలీ జి. పి.ఏ పత్రాలతో పాటు బ్యాంక్ రుణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను బ్యాంక్ కు అందజేసి పెద్ద మొత్తం బ్యాంక్ రుణాలు పొందాడు. ఈ కబ్జారాయుడి పై ఫిర్యాదులు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, కేయుసి పోలీసులు జరిపిన విచారణలో నిందితుడు పాల్పడుతున్న భూ కబ్జాల తీరు వెలుగులోకి రావడంతో పాటు నిందితుడిపై కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని. ఇకపై ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, వారిని మోసం చేసిన సహించేది లేదని.. ఇలాంటి చర్యలకు పాల్పడినవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ కబ్జారాయుళ్లను హెచ్చరించారు.

## ఓటు హక్కు... ప్రజాస్వామ్యానికి నాంది: వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ను వినియోగించుకోవడం ప్రతీ పౌరుని ప్రథమ కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శనివారం నెహ్రూ స్టేడియంలో.. ఓటరు గా నమోదు అలాగె ఓటు హక్కు వినియోగం పైన ప్రజలకు అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, హన్మకొండ కలెక్టర్ సిక్త పట్నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ రిజవాన్ బాషా తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. స్టేడియం నుండి ఉదయం 6:00 గంటలకు ప్రారంభమైన 5కే రన్ అంబేద్కర్ విగ్రహం, వరంగల్ కలెక్టరేట్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఓటు హక్కు ప్రాధాన్యత, 18ఏళ్లు నిండిన వారంతా ఓటర్లుగా నమోదు కావడం, ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై 5కే రన్ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం లో ఓటు పై ప్రతిజ్ఞ చేసారు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో పాటు వీవీప్యాట్స్ ఏర్పాటు చేసి ఓటు ఏ విధంగా వేయవచ్చో అవగాహన కల్పించారు. ప్రధానంగా ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి.. ఓటింగ్ శాతం పెరగడానికి ఉపయోగపడేలా జ అధికారులు కృషి చేసారు. 5కే రన్ సందర్భంగా ఉద్యోగులు, యువతీ యువకులు, కళాశాలల విద్యార్థులు, స్పోర్ట్స్, వాకర్స్ అసోసియేషన్ల సభ్యులు, పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గత సాధారణ ఎన్నికల్లో తూర్పులో 73 శాతం ఓటింగ్ నమోదు అయ్యిందని, ఈసారి 100 శాతం ఓటు నమోదు అయ్యేలా అసెంబ్లీ నియోజకవర్గల వారీగా జిల్లా వ్యాప్తంగా వివిధ అంశాల మీద స్వీప్ ఆక్టివిటీస్ ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నమన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు అవ్వడం తో పాటు.. తమ ఓటు హక్కును ఖచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. దేశాన్ని పాలించే నాయకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం మనకు కల్పించిన వరమని, ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయాలలో ఓటు హక్కు ఎంతో విలువైన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు ప్రభుత్వం అవకాశం కల్పించడం జరిగిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రతి పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ట్రాన్స్ జెండర్లు తమ వివరాలను నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని తెలిపారు. నర్సంపేట, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున యువత, స్టూడెంట్స్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకొన్నారు.




## ఓటు హక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలి!

గోదావరిఖని, ఆగస్టు 19 పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి. వి శ్యామ్ ప్రసాద్ లాల్ ( రెవెన్యూ ) అన్నారు. ఓటు వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం నుండి గోదావరి ఖని ప్రధాన చౌరస్తా వరకు శనివారం ఉదయం నిర్వహించిన 5 కె రన్ అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల రోజును సెలవు దినంగా భావించి ఇతర పనుల్లో నిమగ్నమై మరచి పోకుండా ముందుగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. సమర్దవంతమైన నాయకులను ఎన్నుకోవడానికి ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధమని అన్నారు. ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేద్దామని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి. హెచ్. నాగేశ్వర్ , గోదావరిఖని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు , నగర పాలక సంస్థ సూపరింటెండెంట్ మనోహర్ , రెవెన్యూ , మున్సిపల్ , మెప్మా , ఐ సి డి ఎస్ విభాగాల సిబ్బంది , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ఇన్చార్జిని సన్మానించిన పిడుగు కృష్ణ

గోదావరిఖని, ఆగస్టు 19 (వాయిస్ టుడే) ఈరోజు హైదరాబాదులో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నియోజకవర్గ ఇన్చార్జిల సమావేశం కార్యక్రమంలో. రానా జగదీగ్ సిన్హా పాటిల్ మహారాష్ట్ర ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం నికి భారతీయ జనతా పార్టీ ఇన్చార్జిగా వస్తున్నారు. భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిల కన్వీనర్లల సమావేశంలో రిసీవ్ చేసుకుని ఎమ్మెల్యే ను సన్మానించడం జరిగింది. రామగుండం నియోజకవర్గం నికి వస్తున్నారు. పిడుగు కృష్ణ ముదిరాజ్ రామగుండం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్. పెద్దపల్లి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ మంథని కాన్సెన్సీ కన్వీనర్ మల్కా మోహన్ రావు ముస్కే కుమార్. బుంగ మహేష్. తదితరులు వారికి సన్మానించారు.

## అన్ని వర్గాల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం....

### మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట....

### మైనారిటీల అభివృద్ధికి 100శాతం సబ్సిడీతో రుణాలు....

### లబ్ధిదారులకు మైనారిటీ రుణాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే అరూరి....




వరంగల్ జిల్లా బ్యూరో : తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్ లో హన్మకొండ జిల్లా పరిధిలోని 164మంది లబ్ధిదారులకు 1కోటి 64లక్షల రూపాయల విలువ గల చెక్కులను జిల్లా కలెక్టర్ స్నిక్త పట్నాయక్ తో కలిసి ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, అందులో భాగంగానే 100శాతం సబ్సిడీతో 1లక్ష రూపాయల రుణాలను అందించేందుకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. మైనారిటీ విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, ఉద్యోగ కల్పనలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్దన్నపేట నియోజకవర్గ పరిధిలోని 41మందికి 100శాతం సబ్సిడీతో లక్ష రూపాయల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. లక్ష రూపాయల సబ్సిడీ రుణాలు అందుకున్న లబ్ధిదారులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులు ఎమ్మెల్యే ని శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ZP వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు,ఎంపిపి సునీత,జెడ్పీటీసీ సునీత, కార్పోరేటర్లు డా.ఇండ్ల నాగేశ్వర రావు, సిర%శీ%గి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## 41వ డివిజన్లో పర్యటించిన ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ : వరంగల్ 41వ డివిజన్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన యువకులు బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది పార్టీలో చేరిన నీలం వేణు, నీలం సుధాకర్ , మరీ కొందరు బిజెపి పార్టీ పథకాలకు ప్రజలకు చేస్తున్న సేవకు ఆకర్షితులై పార్టీలో చేరామని తెలుపడం జరిగింది కాగా వారందరికీ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ప్రదీప్ రావు ప్రతి ఒక్క కార్యకర్తనే గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని తెలుపడం జరిగింది. అనంతరం ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం 20 ఆగష్టు 2023

## కొండా సురేఖకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు




వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొండా సురేఖ జన్మదిన వేడుకలు హనుమకొండ రాంనగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొండా అభిమానుల మధ్యన అంగరంగ వైభవంగానిర్వహించడం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్నటువంటి కొండా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొని కొండా సురేఖ ను నిండు మనసుతో ఆశీర్వదించడం జరిగింది.. అనంతరం కొండా సురేఖ మాట్లాడుతు పుట్టినరోజు వేడుకను అభిమానుల, కార్యకర్తల మధ్యన జరుపుకోవడం అదృష్టంగా సంతోషంగా భావిస్తున్నాను అని అన్నారు. పుట్టినరోజు సందర్భంగా కొండా సురేఖ మీద అభిమానంతో కొండా అభిమానులు సయ్యద్ వస్సిం,%ఎం% నదీమ్ పాడించిన ఆడియో పాటను కొండా సురేఖ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ జన్మదిన వేడుకకు వచ్చి నన్ను నిండు మనసుతో ఆశీర్వదించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, అభిమానులకు, నాయకులకు, మహిళలకు, అక్కలకు, తమ్ముళ్లకు, పేరుపేరునా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కొండా అభిమానులు పాల్గొన్నారు...

## వరంగల్ తూర్పు టికెట్ పద్మశాలిలకు కేటాయించాలి

### పోపా రాష్ట్ర అధ్యక్షులు శమంతుల శ్రీనివాస్ డిమాండ్




వరంగల్ ( వాయిస్ టుడే ) వరంగల్ తూర్పు నియోజకవర్గ ఏ మ్మెల్యే సీటును అన్ని రాజకీయ పక్షాలు పద్మ శాలి లకు కేటాయించ లని శనివారం నాడు శివనగర్ కార్యాలయం లో నిర్వహించిన సమావేశం లో పోపా రాష్ట్ర అధ్యక్షులు శమంతుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి లకు చట్ట సభలలో ఒక్క సిటు కూడ లేదని ధమాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీ లు పద్మశాలి ల ఓటర్ల జనాభా ఎక్కువ ఉన్న చోట్ల ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు. రాష్ట్రము లో పద్మశాలి లకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ టికెట్లు కేటాయించకుంటే ఆ పార్టీ కీ తాగిన గుణపాఠం చెపుతామనీ శమంతుల శ్రీనివాస్ హెచ్చరించారు కార్యక్రమం పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి కొండ సురేఖ జన్మదిన వేడుకలు



వరంగల్ (వాయిస్ టుడే) ఖిలా వరంగల్ 37, వ డివిజన్ లో మాజీ మంత్రివర్యులు కొండ సురేఖ పుట్టినరోజు ను పురస్కరించుకొని 37, వ డివిజన్ కొండ యువసేన అధ్యక్షులు ఇప్ప నరేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు బెడద వీరన్న హాజరై నారు. కార్యక్రమం అనంతరం అయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వరంగల్ తూర్పు న కాంగ్రెస్ జెండా ఎగరాలని దీనికై ప్రతి కార్యకర్త అహర్నిశలు పార్టీ కోసం పాటుపడాలని రాష్ట్రము వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బోయిని దూడయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కలకుట్ల కుమార్ ఓబీసీ సెల్ అధ్యక్షులు సిరబోయిన గిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అచ్చ సంపత్, అంకతి జ్యోతిబోస్,ఇట్నేని ప్రతాప్, చాపర్తి కుమార్, జటబోయిన నరసయ్య, కమ్మ గోని దేవా, తోట ప్రభాకర్, పసునురు ఏలియా, కాయిత వేణు మధుకర్ రాజేష్ కాంగ్రెస్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచండి

### వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్. బాషా



గ్రేటర్ వరంగల్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచాలని కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జిడబ్ల్యూఎంసి పరిధిలోని నయిమ్ నగర్ నాలాపై అనుమతి లేకుండా ఎఫ్ టి ఎల్ లో ఉన్న నిర్మాణాల తొలగింపును పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల టాస్క్ ఫోర్స్ కమిటీ ల సూచనల మేరకు జిడబ్ల్యూఎంసీ టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, ఎన్ఫోర్స్మెంట్ టీం ద్వారా గ్రేటర్ వరంగల్ లోని నాలలపై నీటి వరద ప్రభావిత ప్రాంతాల్లో అనధికారికంగా ఉన్న నిర్మాణాలు తొలగించి, భవిష్యత్ లో భారీ వర్షాలకు వరద బారిన పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వరదనీరు సులువుగా పోకపోవడం, ఆయా ప్రాంతాలు వరద నీటిలో మునగడం వల్ల టెక్నికల్ కమిటీ నివేదిక మేరకు ప్రభావిత ప్రాంతాల్లో అనధికారిక నిర్మాణాలు తొలగిస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. స్థానిక కార్పొరేటర్ చాడా స్వాతి, సిపి వెంకన్న, జిడబ్ల్యూఎంసీ, రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళ వరలక్ష్మీ బాయిపై దాడులకు పాల్పడిన పోలీసులను కఠినంగా శిక్షించాలి

**LHPS జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ? జాటోత్ కిషన్ నాయక్.**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ సునీల్నాయక్...**

**లంబాడీ హక్కుల పోరాట సమితి (LHPS)**



హన్మకొండ (వాయిస్ టుడే) స్థానిక హరితకాకతీయ లో శనివారం నాడు ఎల్.ఎచ్. పి. ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి LHPS జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్నాయక్, LHPS రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భానోత్ సునీల్ నాయక్ హాజరై నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రజల కు రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే, స్వతంత్ర దినోత్సవం నాడు ఒక మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలు పెట్టిన వారిని తక్షణమే సస్పెండ్ చేసి జైలు పంపించాలని అన్నారు. రాత్రిపూట నడుచుకుంటూ వస్తున్న మహిళను పోలీసు వాహనంలో ఎక్కించుకొని మరి పోలీసులు ప్రతాపం చూపించారని అమీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ నంది హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో ఉంటున్న వరలక్ష్మి అనే వితంతు ఎస్టీ మహిళ తన కూతురు పెళ్లి కోసం ఎల్బీనగర్ నుంచి సరూర్ నగర్ రోడ్డు వైపు లోని బంధువుల ఇంటికి డబ్బులు తీసుకురావడానికి వెళ్ళుతుండగా ఆగస్టు 15 మంగళవారం రాత్రి తిరిగి ఎల్బీనగర్ వస్తుండగా ఎల్బీనగర్ సర్కిల్లో పోలీసులు తమ వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ తరలించి ఆమెను అనేక రకాలుగా చిత్రహింసలు కి గురిచేసి రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచి ఆమె పై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచుకొని చిత్రహింసలు గురిచేసి ఉదయం పూట పంపించారని అన్నారు. జరిగిన సంఘటన కు గిరిజన మంత్రి సత్యవతి రాథోడ్ తోపాటు యం. పి ఏమ్మెల్యే లు భాద్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలనీ, గిరిజన మహిళా దగ్గర ఉన్న డబ్బులు, బంగారం ను దోచుకొన్న పోలీస్ లపై దారి దోపిడీ చోరీ కేసు నమోదు చేయాలనీ, వరలక్ష్మి బాయి కుటుంబానికి 25, లక్షలు ఎక్సగ్రెషియా, డబుల్ బెడ్ రూమ్ తో పాటు పిల్లలకు పై చదువు లకు ప్రభుత్వ మే భాద్యత వహించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో LHPS రాష్ట్ర కార్యదర్శి భానోత్ ప్రవీణ్ నాయక్... LHPS జిల్లా అధ్యక్షులు అజ్మీరా వెంకట్ నాయక్, LHPS జిల్లా అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్ నాయక్ నాయక్, LHPS జిల్లా నాయకులు బానోత్ శోభన్ నాయక్, గుగులోత్ రాము నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జోతిరావు పులే, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ



మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) మక్తల్ నియోజక వర్గంలోని కృష్ణ మండలం ముడుమల్ గ్రామంలో మహాత్మా జోతిరావు పులే, బాబా సాహెబ్ అంబేద్కర్ ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మద్దిలేటి ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, అమరులు నర్సిములు ఎర్పాటు చేసినా విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమనికి బహుజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉదయం 10 గంటలకు ప్రజలూ ప్రజా స్వామ్య వాదులు పులే, అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని నారాయణపేట అదనపు కలెక్టర్ మాయాంక్ మిథల్ అన్నారు. శనివారం మక్తల్ పట్టణంలో ఓటు హక్కు వినియోగం పై నిర్వహించిన 5కే రన్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన ఆయుధం అని దానిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 18 ఏళ్లు పైబడిన వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు.

## బసవరాజు కుటుంబాన్ని పరామర్శించిన వాకిటి శ్రీహరి



మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కృష్ణా మండలం కున్ని గ్రామానికి చెందిన గత మూడు రోజులు క్రితం ఎరుకలి బసవరాజ్ అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ నేత నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి శనివారం వారి గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ సిద్దప్ప, సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, అన్వర్ సుదర్శన్, శ్రీను, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ కాలగర్భంలో కలిసిపోయిన ఎన్నో జ్ఞాపకాలను ఒక ఫోటో సజీవంగా నిలబెడుతుందని, నాగరికత ఎంత ఆధునిక పోకడలు పోయినా ఫోటోగ్రఫీ స్థానం ఎప్పటికీ నిలిచే ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, పాపిరెడ్డి, అస్మద్దీన్ ఇతర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.



## ఐ.పి.ఎస్. హెూదా పొందిన క్రైమ్స్ డిసిపి భుజాలపై ఐ.పి.ఎస్. అక్షరాలు

### – స్వయంగా అలంకరించిన డి.జి.పి. అంజనీ కుమార్



వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 19 ( వాయిస్ టుడే ప్రతినిధి) ఇటీవల ఐ.పి.ఎస్. హెూదా పొందిన క్రైమ్స్ డీసీపీ దాసరి మురళిధర్ భుజాలపై ప్రభుత్వం జారీ చేసిన ఐ.పి.ఎస్. అక్షరాలను తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ శనివారం అలంకరించారు. హైదరాబాద్ లోని డిజిపి కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇటీవల ఐ. పి. ఎస్ హెూదా పొందిన డీసీపీ స్థాయి అధికారులకు రాష్ట్ర పోలీస్ బాస్ డిజిపి చేతులమీదుగా పోలీస్ అధికారుల భుజాలపై ఐ. పి. ఎస్ అక్షరాలను అలంకరించారు. ఈ సందర్భంగా క్రైమ్ డీసీపీ మురళీధర్ కు వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ. వి. రంగనాథ్ తో పాటు డీసీపీలు, ఇతర పోలీస్ అధికారులు అభినందనలు తెలియజేసారు.

## బొడ్రాయి ప్రతిష్టాపనకు నిధి సేకరణ



మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) మక్తల్ పట్టణంలోని 25.26 తేదీలలో నూతనంగా నిర్మిస్తున్న నాబి షీలా బొడ్రాయి ప్రతిష్టాపన కోరాకు 10వ వార్డులో బొడ్రాయి కమిటి సభ్యులు నిధి సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ, అంబేద్కర్ నగర్, భారత్ నాగర్ కలనిలో 500 వందలు ఇచ్చిన వారికీ రశీదు ఇవ్వడం జరుగుతుందని అంతకు తక్కువ ఇచ్చేవారు తమకు తోచినంత ఉండిలో వేయవసిందిగా కొరరు.

## ఆదిమరిస్తే ప్రమాదమే



రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద చెరువు కట్ట పైకి మరియు చేర్ల కొండపూర్ గ్రామానికి వెళ్లేందుకు ఉన్న వంతెన పూర్తిగా ద్వసం అయి తెగి పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం జరుగుతుంది చేర్ల కొండాపూర్ గ్రామస్తులతో పాటు చెరుకట్ట కింద ఉన్న ఆయుకట్ట పొలాలకు రైతులు వెళ్లేందుకు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు . ఎవరైనా రాత్రి ఆది మరచి వస్తే ప్రమాదానికి గురి కావడం ఖాయం ఇప్పటి వరకే ఇక్కడ అనేక ప్రమాదాలు జరిగాయి. ఇక్కడ వాహనాలు వెళ్ళవద్దు అని ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేవు అలాగే ఎలాంటి తాత్కాలిక కంచెలు లేకపోవడంతో రాత్రిపూట తెలవని వారు వాహనాలపై వచ్చి జారిపడి ప్రమాదాన్ని గురవుతున్న ఘటనలు జరుగుతున్నాయి, తక్షణమే స్పందించే తదుపరి చర్యలు చేపట్టాలని బారిక్రెడ్స్, ఏర్పాటు చెయ్యాలని ,తక్షణమే మరమ్మత్తు లు చేపట్టాలని కాలనీవాసులు పురపాలక సంఘం అధికారులను కోరుతున్నారు.

## ఎన్ బి ఎస్ యు యూనిట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.బి.ఎస్.యు(న్యూ బార్న్ స్టెబిలైజ్ యూనిట్) ను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు నవజాత శిశు వుకు రక్తహీనత పసిరికలు లాంటి సమస్యలు ఏర్పడినప్పుడు జిల్లా ఆసుపత్రికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉండేదని ప్రస్తుతం మక్తల్ ప్రభుత్వాసుపత్రిలోనే 15 లక్షల రూపాయలతో యూనిట్ ఏర్పాటు చేయడంతో నవజాత శిశువులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ సూపర్డెంట్ డాక్టర్ రంజిత్ . ఇన్చార్జి డి ఎం హెచ్ ఓ డాక్టర్ శైలజ. డాక్టర్ చక్రధర్ గౌడ్. డాక్టర్ పార్వతి. డాక్టర్ శ్రీకాంత్. డాక్టర్ రాజేష్. జూనియర్ అసిస్టెంట్ యాదగిరి. మునవర్ అలీ. శ్రీధర్. వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

### 5 కే రన్ చిగురుమామిడిలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి

చిగురుమామిడి (వాయిస్ టుడే): మండలంలోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో శనివారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ నుండి 5 కే రన్ కార్యక్రమాన్ని తహసీల్దార్ నరేందర్, ఎస్సై సామల రాజేష్ లతో కలిసి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే యువతి యువకులకు మహిళలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఓటింగ్ యంత్రాల ద్వారానే ఎన్నికలు జరుగుతాయని, ఈ యంత్ర పరికరాలను పరిశీలించారు. ఓటింగ్ యంత్రాలతో అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని 5కే రన్ కార్యక్రమం పాల్గొని విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సూపరిండెంట్ ఖాజా మొయినుద్దీన్, ఆర్ఐ లు పూదరి రాజు శైలజ, పంచాయతీ కార్యదర్శులు యువతీ, యువకులు,మహిళలు, వివిధ సంబంధిత శాఖ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సంపదను పేదలకు పంచడమే ప్రభుత్వ లక్ష్యం

**విప్ రేగా కాంతారావు**




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 19 (వాయిస్ టు డే):** సంపద సృష్టించడం, సృష్టించినటువంటి సంపదను పేదలకు పంచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. శనివారం కొత్తగూడెం లోని ఉర్దూఘర్ లో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ముస్లింలకు నూరుశాతం సబ్సిడి క్రింద అందచేసే లక్ష రూపాయలు పంపిణీ కార్యక్రమంలో రేగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తదుపరి అన్ని వర్గాల ప్రజలకు సమానమైన ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. గతంలో 50 వేల రుణం కోసం ప్రజలు చెప్పులు అరిగేలా తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, నేడు అలాంటి పరిస్థితి లేదని ఆయన అన్నారు. రంజాన్ పండుగకు కానుకనులు, ఇమాంలు, మౌజన్ లకు గౌరవ వేతనం, మసీదులు మరమ్మత్తులకు పెద్దఎత్తున నిధులుఎ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధి కల్పించేందుకు లక్ష రూపాయలు నూరుశాతం సబ్సిడితో తిరిగి కట్టాల్సిన అవసరం లేకుండా మంజూరు చేస్తున్నామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నేడు 140 మందికి ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. రెండవ విడత ప్రతి నియోజకవర్గానికి 120 మందికి అందచేస్తామని చెప్పారు. ప్రజలు రాలేదని అపోహపడొద్దని, ఇది నిరంతరం కొనసాగే పథకమని అర్హులైన వారుంటే దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి సంక్షేమ కార్యక్రమాల అమలు ఒక స్వర్ణయుగమని, సంక్షేమ కార్యక్రమాలు అమలులో దేశానికి మన రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దార్శినికతతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కొత్తగూడెం శాసనస భ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ ముస్లింలు ఆర్థికాభివృద్ధి సాదించేందుకు ప్రభుత్వం సహపడుతుందని అన్నారు. మొదటివిడతలో జిల్లా వ్యాప్తంగా 140 మందికి కోటి 40 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామని, రానున్న 15 రోజుల్లో నియోజకవర్గానికి 120 మందికి ఆర్థికసాయం అందించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ దిం డిగాల రాజేందర్, జడ్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖ రావు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఉర్దూగర్ ఛైర్మన్ అన్వర్పేష, మున్సిపల్ వైస్ ఛైర్మన్ దామోదర్, ఆర్డీఓ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఖచ్చితం గా ఓటు వేస్తాను

**జయ ప్రదంగా 5 కే రన్**




**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 19, (వాయిస్ టు డే):** నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను, ఓటు హక్కు వినియోగించుకోవడం నా బాధ్యత, ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక పిలుపునిచ్చారు. నూతన ఓటర్ల నమోదు, ఓటుహక్కు వినియోగం, ఓటు ప్రాధాన్యతపై భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో కచ్చితంగా ఓటు వేస్తాను (ఓట్ ఫర్ ష్యూర్) అనే అంశాలపై 5కే రన్ నిర్వహించినట్లు చెప్పారు. కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ నుండి లక్ష్మీదేవిపల్లి మండలంలోని, సెంట్రల్ పార్క్ వరకు నిర్వహించిన 5 కే రన్ ను జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పనకు చేపట్టిన స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగంగా 5కే రన్ నిర్వహించినట్లు చెప్పారు. ఈ 5కే రన్ లో ప్రజలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు కీలకమని, ఓటరుగా నమోదు కావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో ఫారమ్ 6 ద్వారా నూతన ఓటరు నమోదు, ఫారమ్ 8 ద్వారా ఓటరు జాబితాలో చిరునామా, చేర్పులు, మార్పులు చేసుకోవడానికి అవకాశం ఉన్నట్లు చెప్పారు. అనంతరం 5కే రన్లో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ 5కే రన్ కార్యక్రమంలో ఎస్పీ డాక్టర్ వినీత్, ఆర్ అండ్ బీ ఈఈ భీంలా, అడిట్ అధికారి వెంకటరెడ్డి, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఎల్డీయం రాంరెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి సులోచనారాణి, క్రీడల అధికారి పరందామరెడ్డి, సిపిఓ శ్రీనివాసరావు, తూనికలు కొలతల అధికారి మనోహర్, మైనింగ్ అది కారి జయ్సింగ్, మహిళా శిశు సంక్షేమ అధికారి సబిత, ఆర్డీఓ శిరీష పాల్గొన్నారు.

## మధిర BRS పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న హైకోర్టు గవర్నమెంట్ సహాయ న్యాయవాది చాట్ల నాగమణికుమార్



చాట్ల నాగమణికుమార్ స్వస్థలం మధిర మండలం ఇల్లూరు గ్రామం ఇల్లూరు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇదే గ్రామం నుండి మధిర నియోజకవర్గం అసెంబ్లీ మొట్ట మొదటి ఎమ్మెల్యేగా ఇల్లూరు గ్రామానికి చెందిన దుగ్గినేని వెంకట రామయ్య మరియు దుగ్గినేని వెంకట రావమ్మగారిని మధిర ఎమ్మెల్యేగా అందించిన ఘనత ఇల్లూరు గ్రామానికి చెందుతుంది. చాట్ల నాగమణికుమార్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇల్లూరు ప్రారంభమై మదిరలో ఇంటర్మీడియట్ చదివి ఆ తరువాత ఉన్నత చదువు నిమిత్తం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో PG, LLB కంప్లీట్ చేసి గత 20 సంవత్సరాల నుండి హైకోర్టులో లాయర్ గా విధులు నిర్వహిస్తూ గతంలో BSP పార్టీ నుండి మధిర అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా బరిలో నిలిచి మూడు వేల పైచిలుకు ఓట్లు సాధించిన చాట్ల నాగమణి కుమార్. BRS మధిర నియోజకవర్గం నుండి అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఐజేయు నుండి టియుడబ్ల్యూజె 143 యూనియన్‌కి వరస చేరికలు

**యూనియన్ సభ్యత్వం తీసుకున్న సీనియర్ జర్నలిస్టు నందిపాటి వెంకన్న**



**కోదాడ,ఆగష్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఐజేయు నుండి టియుడబ్ల్యూజె 143 యూనియన్ కి చేరినా జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ మాత్రమేనని జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అధ్యక్షులు నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు.ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు సంఘం నుండి సభ్యత్వాన్ని రద్దు చేసుకొని, తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టిడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ లోకి వచ్చిన సీనియర్ జర్నలిస్ట్ నందిపాటి వెంకన్న జిల్లా ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ అధ్యక్షులు పడిశాల రఘు ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ...ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టు సమస్యలపై మరియు ఇండ్ల స్థలలకై పోరాడుతున్న యూనియన్ టి డబ్ల్యూ జే హెచ్ 143 మాత్రమే అన్నారు.యూనియన్ యొక్క విధి విధానాలకి ఆకర్షితుడై యూనియన్ లో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు.అనంతరం నూతనంగా సభ్యత్వం తీసుకున్న వెంకన్నకు పలువురు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోదాడ,టీయూడబ్ల్యూజే హెచ్ 143 నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మాతంగి సురేష్,ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ జిల్లా గౌరవ అధ్యక్షులు సోమపంగు గణేష్,నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పూర్ణచంద్రరావు,ఎలక్ట్రాన్ మీడియా గౌరవ సలహాదారులు ఏబీఎన్ గాంధీ,ఎలక్ట్రాన్ మీడియా ఉపాధ్యక్షులు చింతల పని సురేష్,లావుడియా రమేష్,నూకపంగు గోపాలకృష్ణ,తంగేళ్లపల్లి లక్ష్మణ్,షేక్ నజీర్,మల్లయ్య, హరిష్ తదితరులు పాల్గొన్నారు...

## పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు



**కామారెడ్డి పట్టణం, ఆగస్టు 19 (వాయిస్ టుడే):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి నియోజకవర్గం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్ ప్రక్రియలో భాగంగా కామారెడ్డి మండలంలోని ఎనిమిది మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, కామారెడ్డి మండల ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మరియు పంచాయతీ కార్యదర్శులు అనిల్, గణేష్ ,సబిత్ రెడ్డి, శ్రీనివాస్, గంగుబాయి, సరస్వతి, శోభ , కల్పన తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు చెక్కులను పంపిణీ చేసి.. నియమాక పత్రాలను పంపిణీ చేసిన మంత్రి హరీష్ రావు



**మెదక్ జిల్లా, (వాయిస్ టుడే) ప్రతినిధి:** మైనారిటీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆర్థిక , వైద్య ఆరోగ్య శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశమందిరంలో కారుణ్య నియామక ఉత్తర్వులు 12 , జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉత్తర్వులు 51 , మైనారిటీ కుటుంబాలకు ఆర్థిక సహాయమ క్రింద 20 చెక్కులను మంత్రి పంపిణి చేశారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 వేల మంది లబ్ది దారులకు 100 కోట్లు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు . మైనారిటీలకు 204 రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసి 32,640 విద్యార్థులకు విద్యను అందిస్తుంది . మైనారిటీలకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని తెలిపారు . ఏదేశంలోనే పంచాయత్ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేసి గ్రామపంచాయతీలను అభివృద్ధి పర్చి ప్రథమస్థానంలో నిలిచామని అన్నారు . ట్రాక్టర్లు ,ట్యాంకర్లు ,పల్లెప్రకృతి వనములు, వైకుంఠధామాలు , ఏదేశంలో ఇ లాంటి అభివృద్ధి పతకాలు లేవన్నారు , గతంలో 10 పంచాయితీలకు ఒక సెక్రెటర్ ఉంటే, తెలంగాణాలో ప్రతి పంచాయితీకి ఒక సెక్రెటరీని నియమించిన ఘనత మన ప్రభుత్వానిది. స్థానిక వ్యవస్థలను (లోకల్ బాడీ) ఏర్పాటు చేసి 33 జిల్లాలకు 33 ఐఏఎస్ లను నియమించి ఘనత మనతెలంగాణ ప్రభుత్వానిది. ఒకేసారి 10 వేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించడం జరికిందని తెలిపారు . ముందుచూపు వున్నా నాయకుడు మన ముఖ్య మంత్రి కెసిఆర్ వల్లనే అభివృద్ధి అవుతుందని అన్నారు. ఏం పి కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏపని నచేసిన బడుగు బలహీనవర్గాలకోసమే చేస్తుందని , మెదక్ ఉమ్మడి జిల్లా రాష్టంలో అభివృద్ధి పాదంలో ముందుకు పోతుందని , మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక నిధులు వెచ్చిస్తున్నదని, అర్హులైన లబ్దిదారులు సంక్షేమ పథకాలను సద్వినియోగపరుచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు. నిరుపేద మైనారిటి లబ్దిదారులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించడం దేశంలో ఎక్కడా లేదని అన్నారు వంద శాతం రాయితీతో ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుతం అందింస్తున్నదని, లబ్ధిదారులు సద్వినియోగపరుచుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మైనారిటీ లకు ఆర్థిక లబ్ది చేకూరడానికి జిల్లా కి 112 ఎంపిక అయినవారిలో గతంలో 91 మంది లబ్ధిదారులకు బ్యాంకు కన్సెన్ట్ తో ఒక లక్ష రూపాయలు ఇవ్వడం జరిగిందని , ప్రభుతం మైనారిటీ లకు ఆర్థిక సౌలభ్యం చేకూరడానికి 100 శాతం బ్యాంకు కన్సెన్ట్ లేకుండా పూర్తి ఆర్థిక సహాయం గా లక్ష రూపాయలు చెక్కులను ఈ రోజు 20 మందికి మంత్రి గారు అందజేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ పి రోహిణి ప్రియదర్శిని , ఏం ఎల్ ఏ లు మదన్ రెడ్డి , పద్మ దేవేందర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ , గ్రంధాలయ సంస్థ చైర్మన్ చంద్రా గౌడ్ , ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి , అదనపు కలెక్టర్ లు రమేష్ , (ఎల్ బి ), జి. వెంకటేశ్వర్లు (రెవిన్యూ ) జిల్లా మైనారిటీ అధికారి జమాల్ నాయక్ ,డీపీఓ సాయి బాబా, ప్రజాప్రతినిధులు , సంబంధిత అధికారులు సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ను కలిసిన ఎస్సై బి రాము

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 19 (వాయిస్ టు డే):** పాల్వంచ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి. రాము శనివారం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ను మర్యాద పూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేసారు. ఎస్ ఐ రాము కి రేగా కాంతారావు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## నరసింహులును కలిసిన మల్లు



**సూర్యాపేట, ఆగష్టు 19(వాయిస్ టుడే ప్రతినిధి):** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం స్మారకభవన నిర్మాణం కొరకు, మాజీమంత్రి వర్యు లు మోత్కుపల్లి నరసింహులుని సిపిఎంజిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా నాయకులు సత్యం, వజ్జశ్రీనివాస్,దేవరకొండ యాదగిరి, శనివారం కలవడం జరిగింది.

## ఆకట్టుకున్న వ్యవసాయ మేళా



**కోదాడ /మునగాల: ఆగష్టు19( వాయిస్ టుడే ప్రతినిధి):** మునగాల మండలం ఆకుపాముల గ్రామం సమీపాన ఉన్న అగ్రినెస్ట్ సంస్థ కార్యాలయం ఆవరణలో ఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వ్యవసాయ మేళా ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా సూర్యాపేట ఖమ్మం జిల్లాలకు చెందిన పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వ్యవసాయ రంగంలో పలు పద్ధతులు, సాగులో మెలకువలు, పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రియ వ్యవసాయంపై నిర్వహించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన అగ్రిఘర్ ఫౌండర్ సౌమిని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు వెలుగులోకి తీసుకురావడం ఇలాంటి కార్యక్రమాలతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులను ఆమె అభినందించారు. అనంతరం వ్యవసాయ ప్రదర్శనలు ఆకట్టుకున్న విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్రినెస్ట్ ఫౌండర్ తన్నీరు సురేష్, డైరెక్టర్ తన్నీరు కీర్తి, రామ్ రెడ్డి, కోటేశ్వర రావు , మొలుగురి గోపి, ఖమ్మం సూర్యాపేట జిల్లాలో చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన విజయవంతం చేయాలి...

**సూర్యాపేట ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి,....**

**ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు**


**కోదాడ,నడిగూడెం, ఆగష్టు19( వాయిస్ టుడే ప్రతినిధి):** నేడు సూర్యాపేట జిల్లాలో గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు , జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం , వైద్య కళాశాల, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ , టిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా గౌరవ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య ఆదేశానుసారం నడిగూడెం మండలం లో ఉన్నటువంటి పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు అన్నారు, అనంతరం జరిగే ప్రగతి నివేదన సభలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు జిల్లాకు రాష్ట్రానికి అందించిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల విషయంలో దేశానికి రాష్ట్రం తలమానికంగా ఎలా మారిందో నివేదించనున్నారని ఇది సభకు మండలంలోని ప్రతి ఒక్కరు రావాలని అన్నారు.

## టికెట్లపై ఉన్న ప్రేమ ప్రజల సమస్యలపై లేదు.. డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,ఆగష్టు 19: (వాయిస్ టుడే ప్రతినిధి):** కోదాడ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులకు ప్రతిపక్ష పార్టీ నాయకులకు అధికార పార్టీ అసమ్మతి నాయకులకు టికెట్లపై ఉన్న ప్రేమ ప్రజల సమస్యలపై లేదని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.శనివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమం లో భాగంగా పట్టణ పరిధిలోని దుర్గాపురం,అశోక్ నగర్,శ్రీరంగాపురం,గోపిరెడ్డి నగర్,వినాయక నగర్,గణేష్ నగర్,తమ్మర బండపాలెం,లక్ష్మీపురం,నయా నగర్,భవాని నగర్ లో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ పరిధిలో కనీస సౌకర్యాలు కూడా తీర్చలేని పరిస్థితి వార్డులలో కనిపిస్తుందని అన్నారు.లక్ష్మీపురం కాలనీలో మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోతున్నారని అన్నారు. అశోక్ నగర్ లో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు గుంటలలో చేరి ప్రజలకు ఇబ్బందికరంగా మారింది ఈ గుంటలలో దోమల వలన ప్రజలు డెంగ్యూతో బాధపడుతున్నారని అన్నారు.నియోజకవర్గంలో ఉన్న ప్రజాప్రతినిధులకు సీట్లపై ఉన్న ప్రేమ ప్రజల కనీస సమస్యలపై లేదని అన్నారు.ఇకనైనా ప్రజలు ఆలోచించి నన్ను ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,వీరయ్య,వెంకటేశ్వర్లు,పుల్లారావు,నాగేశ్వరరావు మధుబాబు,తోట కమలాకర్, వెంకటేష్ బాబు, జానకి రాములు, శంకర్, నవీన్, కతిమాల వెంకన్న,చంద్రకళ, గౌతమి, కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు, ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా, సాయి, సంతోష్, గోపి, చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి,సునీత, రమణి, నవీన్, అభినవ్, పవన్, నందు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## వర్షం సైతం లేక్క చేయకుండా అభివృద్ధి పనుల కోసం పర్యటిస్తూన్న ముత్యంరెడ్డి, చైర్మన్



**తూప్రాన్ ఆగష్టు 19 ( వాయిస్ టుడే ప్రతినిధి):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూన్న గజ్వేల్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి గడా అధికారి ముత్యం రెడ్డి , మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్, వర్షాలను సైతం లెక్క చేయకుండా తూప్రాన్ పట్టణంలో పలు కాలానీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, గుత్తే దారులకు తగు సూచనలు చేసిన గడ ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్, ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ మోహన్ ,ఎఇ సాయిరాం రెడ్డి , కౌన్సిలర్ ఉమసత్య లింగం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో 5కే రన్ నిర్వహణ



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 19(వాయిస్ టుడే):** ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుంచి అమర్ నగర్, మసీద్ చౌరస్తా జండా చౌరస్తా, సుభాష్ విగ్రహం, కమాన్ మీదుగా తిరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు 5కే రన్ ను నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేసి, హాజరైన వారినుద్దేశించి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో వర్షం పడుతున్నప్పటికీ ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ 5కే రన్ నిర్వహించామని అన్నారు. పోలింగ్ రోజున ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ లయన్స్ క్లబ్, వాకర్స్ అసోసియేషన్, తహశీల్దార్లు, మునిసిపల్ అధికారులు, యువకులతో మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారు మన ఇంట్లో, చుట్టుప్రక్కల ఉన్న వారు అందరూ విధిగా ఓటు హక్కు కలిగి, ఎన్ని సమస్యలు ఉన్న ఓటింగ్ రోజు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం నియోజకవర్గం పరిధిలో మున్సిపల్ కార్యాలయం నుంచి లాల్ బహదూర్ స్టేడియం వరకు ఓటర్ అవగాహన ర్యాలీ 5కే రన్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ఓటర్లు, యువత, వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో విజయ వంతంగా జరిగింది. మంథని నియోజకవర్గం పరిధిలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి. హనుమా నాయక్ ఆధ్వర్యంలో యువత వివిధ వర్గాల ప్రజల భాగస్వామ్యంతో ఓటర్ అవగాహన ర్యాలీ 5కే రన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి బొక్కల వాగు, అంబేద్కర్ చౌరస్తా, బస్ డిపో మీదుగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరి సమావేశం ఏర్పాటు చేసి ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తహశీ ల్దార్లు, ఎం.పి.డి.ఓలు, ఉద్యోగులు, యువకులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజవర్గానికి నిధుల మంజూరు

### 200 కోట్ల రూపాయలు విడుదల

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే):** పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభు త్వం పెద్ద ఎత్తున నిధులు విడుదల చేసి నట్లు ఎమ్మెల్యే దాసరి మనోహర్రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్కు విన్నవిం చగా, ప్రభు త్వం రూ. 200 కోట్ల నిధుల ను విడుదల చేసిందన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల కోసం టీయూఎఫ్ఎస్ఐడీసీ ద్వారా 25 కోట్ల నపల్లి నుంచి రూపా యలను మంజూరు చేసిందన్నా రు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ ద్వారా 5 కోట్ల రూపా యలు మంజూరు చేసిందన్నారు. రోడ్లు, భవనాల శాఖ నుంచి 4 రోడ్ల కోసం ప్రభుత్వ కార్యదర్శి శ్రీనివాసరాజు 49.75 కోట్ల రూపాయల నిధులను విడుదల చేశారన్నారు. పెద్దపల్లి నుంచి జూలపల్లికి కాచాపూర్ మీదుగా రోడ్డు నిర్మాణం కోసం 19.80 కోట్ల రూపాయలను, కటికె పెద్దపల్లి వరకు రోడ్డు నిర్మా ణం కోసం 12 కోట్ల రూపాయలు, పెద్దప ల్లి నుంచి తుర్కల మద్దికుంట మీదుగా జూలపల్లి వరకు రోడ్డు కోసం 7కోట్ల రూ పాయలను, కాల్వశ్రీరాంపూర్ మండలం పోచంపల్లి నుంచి జగ్గయ్య పల్లి, పందిల్ల, అబ్బిడిపల్లి, రాయపేట మీదుగా ఓదెల డీఎంఎల్టీ వరకు రోడ్డు నిర్మాణం కోసం 10.95 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ నుంచి 13 రోడ్ల నిర్మాణానికి 25.65 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయన్నారు. నియోజకవర్గం లో పలు గ్రామాలను కలిపే రోడ్ల నిర్మా ణం కోసం డీఎంఎ ద్వారా 45.25 కోట్ల రూపాయలు, పెద్దపల్లి నుంచి కొత్తపల్లీ మీదుగా ఓదెల వరకు రోడ్డు నిర్మాణానికి ద్వారా 36 కోట్ల రూపాయ లు, నియో జకవర్గంలో బీటీ రోడ్ల నిర్మా ణం కోసం 15 కోట్ల రూపాయలను విడు దల చేసింద న్నారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే.. ముఖ్యమంత్రి కేసీఆర్ నియో జకవర్గ అభివృద్ధి కోసం 200 కోట్ల రూపా యలను మంజూరు చేయడం పట్ల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. గత 40 ఏళ్లలో జరగని అభివృద్ధిని తొమ్మిదేళ్లలో నే చేసి చూపామన్నారు. సంక్షేమ పథకా లు, జరిగిన అభివృద్ధే మరోసారి తమకు విజయాన్ని కట్టబెడతాయన్నారు. ప్రతి పక్షాల మాయమాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ సమా వేశంలో ఎంపీపీలు బాలాజీరావు, స్రవం తిశ్రీని వాస్, నూనేటి సంపత్, రమాదేవి రాంగోపాల్, స్రవంతి మోహన్రావు, జడ్పీటీసీ బండారి రామ్మూర్తి, మండిగ రేణుక రాజనర్సు, వంగళ తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ పాల రామారావు, మార్కెట్ చైర్మన్ జడల సురేందర్, వైస్ చైర్మన్ వెంకట్రెడ్డి, పీఏసీ ఎస్ చైర్మన్లు గజవెల్లి పురుషోత్తం, దాసరి చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమచందర్ రావుతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ల దినోత్సవ వేడుకలు

**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు19(వాయిస్ టుడే):** అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ సందర్భంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రు వగ్రహం దగ్గర ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చార్లెస్ డాగురే చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్స్ వత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ పురోభివృద్ధి సాధించుకున్నారని ఫోటోగ్రఫీని వృత్తిగా కొనసాగించాలనుకునే వ్యక్తులను ప్రోత్సహించే లక్ష్యంతో.ఒక చిత్రం ఒక ఫ్రేమ్‌లో లాక్ చేయబడిన వెయ్యి భావోద్వేగాలను సంగ్రహిస్తుంది. ఫోటోగ్రఫీ అనేది ఆ క్షణాన్ని శాశ్వతంగా ఉంచే ఒక కళారూపం అన్నారు, ఫోటో వీడియో గ్రాఫర్ల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు సుల్తానాబాద్ అసోసియేషన్ ఆధ్వర్యం లో సేవ కార్యక్రమాలు చేయాలని నిర్ణయించి గోశాల కి రెండు టార్ఫలిన్ కవర్లు ఆవుల షేడ్ కోసం ఇచ్చి అవుల కు పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో, సుల్తానాబాద్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎల్లే రాజు, ప్రధాన కార్యదర్శి బోయిని వినోద్, కోశాధికారి తిరుపతి, కుర్మా రమేష్ బాబు, బిట్ల రమేష్, గంధం రాజేష్, రహీం, శివ, అజయ్,ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజల ప్రేమ పాడి వైపా పొనగంటి వైపా. హుజూరాబాద్ ఎం ఎల్ ఏ స్తాన్ ప్రజల ఆదరణ పొందిన వ్యక్తికా లేక అధిష్టానం ఇచ్చే అధికారం



హుజూరాబాద్ మదల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొనగంటి.మల్లయ్య మాట్లాడుతూ ఎన్నో కార్మిక కర్షక సంఘాలకు గౌరవ అధ్యక్ష పదవిని చేపట్టి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, మార్కెట్ చైర్మన్‌గ, ఎన్నో పదవులు చేపట్టి ప్రజల సాధక భాదలు తెలిసి వారి భాధలు తీర్చిన సుపరిచిత వ్యక్తిని కాబట్టి మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపదక్ష్యులు వినోద్ కుమార్ అలాగే జి వి రామ కృష్ణ గారి నేతృత్వం లో గెల్లు శ్రీను యొక్క ప్రోద్బలంతో అధిష్టానం తనకు హుజూరాబాద్ నియోజక వర్గం లో అవకాశం కల్పిస్తే ఎలాగైనా ఎం ఎల్ ఏ గా గెలుపు సాధించి రాష్ట్ర ముఖ్య మంత్రి కి బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇక అధిష్టానం ఇచ్చే ఎలాంటి అదేశానికి అయిన తాను కట్టు బడి ఉంటాను అని తెలియ జేశారు.



**నిజాంబాద్ జిల్లా వాయిస్ టుడే ఆగస్టు 19:** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ పరిధిలోని పలు సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు మరియు దొంగలించిన వారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ లోని సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి ఫోన్లను వెతికి ఫోన్‌లకు సంబంధించిన వ్యక్తులకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యక్షంగా వార్కి అందించడం జరిగిందని ఆర్మూర్ ఎస్హెచ్ఓ సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోగొట్టుకున్న ఫోను దారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నవీన్ బాబు పుట్టినరోజు వేడుకలు




**అశ్వాపురం, ఆగస్టు 19: (వాయిస్ టుడే న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అభిమాని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్-కో ఆర్డినేటర్ నవీన్ బాబు పుట్టినరోజు వేడుకలను మండల యూత్ అధ్యక్షుడు గద్దల రామకృష్ణ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు జూ పల్లి కిరణ్, ఇసంపల్లి సురేష్, రాయపూడి అశోక్, మడిపల్లి రమేష్, కర్కపల్లి డేవిడ్, కన్నె బోయిన వెంకటేశ్వర్లు, గద్దల బాలకృష్ణ, కొమ్ము అశోక్, కొమ్ము రాంబాబు, అజయ్, లంజపల్లి ప్రవీణ్, నరేష్ మేకల భాస్కర్, కాల్వ సంసోను, నవీన్ బాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనం కోసం బ్రతికే వ్యక్తిగా హుజూరాబాద్ నియోజక వర్గంలో తనకు ఏం ఎల్ గా స్థానం ఇప్పించాలని ప్రజల ఆశిసుల్లతో అధిష్టానం ను కోరుకుంటున్న పొనగంటి.మల్లయ్య.

**జమ్మికుంట, వాయిస్ టుడే:** హుజూరాబాద్ నియోజక వర్గం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పొనగంటి.మల్లయ్య మాట్లాడుతూ ఎన్నో కార్మిక కర్షక సంఘాలకు గౌరవ అధ్యక్ష పదవిని చేపట్టి, మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా , మార్కెట్ చైర్మన్ గ , ఎన్నో పదవులు చేపట్టి ప్రజల సాధక భాదలు తెలిసి వారి భాధలు తీర్చిన సుపరిచిత వ్యక్తిని కాబట్టి మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపదక్ష్యులు వినోద్ కుమార్ అలాగే జి వి రామ కృష్ణ గారి నేతృత్వం లో గెల్లు శ్రీను యొక్క ప్రోద్బలంతో అధిష్టానం తనకు హుజూరాబాద్ నియోజక వర్గం లో అవకాశం కల్పిస్తే ఎలాగైనా ఎం ఎల్ ఏ గా గెలుపు సాధించి రాష్ట్ర ముఖ్య మంత్రి కి బహుమతిగా ఇస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## పటిష్టమైన ప్రజాస్వామ్య నిర్మాణానికి ఓటు వజ్రాయుధం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




**కామారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 (వాయిస్ టుడే):** ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నిజాంసాగర్ చౌరస్తా నుండి కళాభారతి వరకు 'ఐ ఓట్ ఫార్ ష్యూర్ అంశమై నిర్వహించిన 5 కె -రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కు వినియోగించుకోవడం తదితర అంశాలపై అవగాహనా కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కామారెడ్డి తో పాటు ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాలలో 5 కె రన్ నిర్వహించామన్నారు వర్షం పడుతున్న యువత ఎంతో ఉత్సాహంతో పరుగు లో పాల్గొనడం సంతోషంగా ఉందని కలెక్టర్ అన్నారు. ఈవియం ల ద్వారా ఎలా ఓటు వేయాలో తెలియజేస్తూ సంచార వాహనాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఓటు హక్కు మన జన్మ హక్కు అని, ఓటు ప్రాధాన్యతను గుర్తించి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. ఈ నెల 26, 27 న తిరిగి సెప్టెంబర్ 2,3 తేదీలలో పోలింగ్ బూతు స్థాయిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టామని, ప్రతి ఒక్కరు బూతు స్థాయి అధికారుల వద్ద ఉన్న ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకుని మార్పులు,చేర్పులు ఉంటె సరిచేసుకోవాలని సూచించారు. ఇట్టి 5 కె రన్ లో మున్సిపల్ కమీషన్ దేవేందర్ , డి ఎల్ పిఓ సాయిబాబ, తహశీల్దార్ సాయిలు, ఉద్యోగులు, యువత పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకంపై ఆర్డిఓ ఆఫీస్‌లో రివ్యూ మీటింగ్ నిర్వహించిన ముత్యం రెడ్డి



**తూప్రాన్ ఆగస్టు 19, ( వాయిస్ టుడే) ప్రతినిధి:** మెదక్ జిల్లా తూప్రాన్ ఆర్డిఓ ఆఫీస్ లో గజ్వేల్ నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ ముత్యం రెడ్డి , ఆర్డిఓ జయచంద్ర రెడ్డి సమక్షంలో తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రెటరీ లచే రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రివ్యూ మీటింగ్ లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం నిరుపేదలకు చెందాలని ఉద్దేశంతో ఎంపీడీవోస్ తాసిల్దార్ , గృహలక్ష్మి అప్లికేషన్స్ , బెనిఫి సీయర్స్ అండ్ ఇన్స్ట్రక్టెడ్ ఎలా సెలెక్ట్ చేయాలి అనే అంశాలపై చర్చించి గృహలక్ష్మి పథకం పథకాలు స్పీడ్ పెంచాలని, డాటా ఎంట్రీ చేయాలని వెబ్సైట్లో పొందుపరచాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వేగం పెంచి గృహలక్ష్మి పథకాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించిన గడ అధికారి ముత్యంరెడ్డి, ఆర్డిఓ జయచంద్ర రెడ్డి . ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు ఎమ్మార్వోలు , పంచాయతీ సెక్రెటరీ లు అధికారులు ఆర్డీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా డాక్టర్ సుధా మూర్తి పుట్టినరోజు వేడుకలు




**గంభీరావుపేట ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి):** డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ సుధా మూర్తి పుట్టినరోజు వేడుకలు ఘనంగా వైస్ ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఇంచార్జ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ డాక్టర్ సుధా మూర్తి ఒక గొప్ప రచయిత, స్త్రీ ఆదర్శమూర్తి, ఇన్ఫోసిస్ ఫౌండర్, ఆమె యొక్క సమాజ సేవ కార్యక్రమాలు, రచనలు మరియు ఆమె జీవిత చరిత్ర పై డిగ్రీలో ఒక పాఠ్యాంశంగా రూపొందించడం విద్యార్థుల జీవితాల్లో ఒక స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. వైస్ ప్రిన్సిపల్ పిట్ల దాసు మాట్లాడుతూ డాక్టర్ సుధా మూర్తి నవ సమాజానికి ఒక దిక్సూచి, ఆదర్శప్రాయమని, మానవతా విలువలు, స్ఫూర్తిదాయక మైన జీవితం, ప్రపంచ మానవాళి గర్వించదగ్గ మానవతా మూర్తి అని, విద్యార్థిని విద్యార్థులు అందరూ అనునిత్యం నిరంతర తపన పట్టుదలతో అనుకున్న లక్ష్యాలను సమయస్ఫూర్తితో సాధించాలి అని తెలియజేశారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లెక్చరర్ డాక్టర్ ఎలగొండ ఆంజనేయులు విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ సుధామూర్తి బర్త్ డే సందర్భంగా, కలం పట్టిన మీ చేయి కన్నవారి కలలు పండగ, ఉన్న ఊరు, దేశం గర్వించేలా, చదువులమ్మ ఆశీస్సులతో అందరిలో ఆదరించబడుతూ, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడాలని, సమ సమాజానికి ఒక మహోన్నత వ్యక్తిగా ఎదగాలని, ధర్మం తప్పక, సత్యం విడవక వెలుగొందాలని ఆశించారు. అధ్యాపకులు డాక్టర్ శ్రవణ్ కుమార్, మైలారం కృష్ణ ప్రసాద్, ధర్మపురి, మనోహర్, శ్రీనివాస్, శిరీష, విజయ్, ఉమారాణి, శైలజ , తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## నిరుపేదలకు, వికలాంగులకు దుప్పట్లు పంపిణి



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు19(వాయిస్ టుడే):** సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి ప్రకాశ్ రావు పెద్దన్న పద్మ ల కుమారుడు కందుకూరి సాయి నిఖిల్ జన్మదిన సందర్భంగా శనివారం స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్ద పలువురు నిరుపేదలకు స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలకు అంగుళాలు ఆర్భాటాలు చేయకుండా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ పి.బాలాజీ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీతరమేష్ గౌడ్ , మాజీ జెడ్పీటీసి డాక్టర్ రమేష్ , స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు యం రవీందర్,పొలాస సత్యనారాయణ,యన్ ఆర్ ఐ మహమ్మద్ ఫయాజుద్దీన్, వెలుగు స్వచ్ఛంద సంస్థ లెక్కల నగేష్,యువ సంకల్ప ఫౌండేషన్ సభ్యులు శెట్టిశ్రీనివాస్, ఎ.కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

## రేపటి బహుజన సామ్రాజ్యానికి ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న

### గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శి గడ్డం అనిల్ గౌడ్



**పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ ఆగస్టు19(వాయిస్ టుడే):** బహుజన యుద్ధ వీరుడు మూడు వందల డెబ్బై సంవత్సరాల క్రితమే బహుజను లకు రాజ్యాధికారాన్ని చవిచూపిన ధీరుదాక్షుడు చరిత్రకు దార్శనికుడు రేపటి బహుజన సామ్రాజ్యానికి ఆదర్శప్రాయుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు సుల్తానాబాద్ మండలం తొగర్రాయి గ్రామంలో సబండ వర్ణాలు బహుజన సోదరులతో మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శి గడ్డం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పాపన్నని ఒక సామాజిక వర్గానికి సొంతం చేయకూడదనే భావంతో గ్రామంలోని వివిధ కుల సంఘాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరులతో గ్రామంలోని ప్రధాన రహదారి కూడలిలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ భావితరాలకు పాపన్న ధీరత్వం తన సాహసం తెగువ బహుజన సామ్రాజ్యానికి మార్గదర్శకం అని కొనియాడారు,అనంతరం గ్రామంలోని నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తకొండ శ్రీనివాస్ గౌడ్ ,కోల జగన్ గౌడ్, ఉట్కూరు ఐలయ్య గౌడ్ మామిడి కొమరయ్య బొమ్మూరు నరసయ్య ఒంగోలు సదయ్య గౌడ్ ఎదుర్ల శంకరయ్య కేదాసి రమేష్ శ్రీపారి సతీష్ గుండాల లక్ష్మీనారాయణ బుర్ర నాగరాజు ఉట్కూరు సురేష్ ఒంగోలు శ్రీకాంత్ స్థానిక బహుజన నాయకులు పాల్గొన్నారు..

# దేశంలో అపారమైన గనులు,ఖనిజ సంపద ఉంది: ఎంపీ రవిచంద్ర



ఎంపీ వద్దిరాజు యువతకు ఉద్బోధ

విద్యార్థులు,యువత కష్టపడేతత్వాన్ని అలవర్చుకుని ఉన్నతంగా ఎదగాలి:ఎంపీ రవిచంద్ర

నిఖత్,మేఘనల మాదిరిగా క్రీడల్లో కూడా రాణించవచ్చు:ఎంపీ రవిచంద్ర

మంత్రి మల్లన్న,ఎంపీ నామాలను ఆదర్శంగా తీసుకుని ఉన్నతిని సాధించిన:ఎంపీ రవిచంద్ర

హైదరాబాద్: మన దేశంలో అపారమైన గనులు,ఖనిజ సంపద ఉందని, వీటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రధాని నరేంద్రమోడీ ఘోరంగా విఫలం చెందారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. తెలంగాణలోని బయ్యారం సమీపాన ఇనుప ఖనిజం విరివిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర విభజన చట్టంలో హామీ ఇచ్చి కూడా ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయకపోవడాన్ని గుర్తు చేశారు. మల్లారెడ్డి యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఒక సదస్సుకు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి మల్లారెడ్డి,ఎంపీ నామా నాగేశ్వరరావులు జీవితంలో బాగా కష్టపడి ఇప్పుడు ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, తాను వారిని ఆదర్శంగా తీసుకుని వ్యాపారంలో రాణించానన్నారు.ముప్పై ఏండ్ల కిందట చిన్న గ్రానైట్ గనిని లీజుకు తీసుకుని నడిపిన తానిప్పుడు 3వేల మందికి ఉద్యోగాలివ్వడం జరిగిందన్నారు. ఢిల్లీలోని జాతీయ పోలీస్ స్మారక మ్యూజియం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ స్థూపానికి,సెంట్రల్ విస్టాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఉపయోగించిన గ్రానైట్ ను తానే ఇచ్చానని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విద్యార్థులు, యువత క్రమశిక్షణ కలిగి కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవడం ద్వారా జీవితంలో గొప్పగా స్థిరపడొచ్చని రవిచంద్ర ఉద్బోధించారు.చదువుతో పాటు తాము ఎంచుకున్న ఏదేనీ ఒక రంగం,అది వ్యాపారం కావొచ్చు లేదా క్రీడల్లో కూడా ఉన్నతంగా ఎదగొచ్చన్నారు. క్రికెట్ ప్లేయర్ సిరాజుద్దీన్, షూటింగులో వరల్డ్ కప్ సాధించిన నిఖత్ జరీన్, ఖమ్మం ఏసీపీ సారంగపాణి కూతురు మేఘనల నుంచి స్ఫూర్తి పొందాల్సిందిగా ఎంపీ వద్దిరాజు సలహాలిచ్చారు.

## అక్కడి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
## భారీ వర్షాల కారణంగా గేట్లు ఎత్తే అవకాశం

బైంసా: నిర్మల్ జిల్లా బైంసా గడ్డేన్న వాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ శనివారం హెచ్చరికలు జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా గడ్డన్న వాగు గేట్లను ఎత్తే అవకాశం ఉందని పట్టణంలోని ఆటోనగర్ వినాయక్ నగర్, రాహుల్ నగర్, భాగ్యనగర్, డబ్బా గల్లీ, ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ వీధిలో ఇప్పటికే అనౌన్స్మెంట్ చేయించడం చేశారు.

## ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



నిర్మల్ : నిర్మల్ జిల్లా బాసర మండలంలోని టాక్లి గ్రామస్తులకు 18 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలకు సంబంధించిన పట్టాలని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ గారికి నిర్మల్ జిల్లా సాధకులు మన రాష్ట్ర ప్రియతమ మంత్రి వర్యులు అటవీ,న్యాయ, పర్యావరణ,దేవదయ శాఖ మాత్యులు శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారికి గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు అని చెప్పారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ శోభతాయి సాయినాథ్, కుంటాల సర్పంచ్ సమత వెంకటేష్ మరియు RDO, MRO పాల్గొన్నారు.ద

## ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### సిరిసిల్ల పట్టణ కేంద్రంలో 5కే రన్‌లో పాల్గొన్న ఆర్డీఓ ఆనంద్ కుమార్




సిరిసిల్ల , ఆగస్ట్ 19 (వాయిస్ టుడే) ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఓటరు అవగాహన 5కే రన్ లో సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. సిరిసిల్ల డా బి ఆర్ అంబేద్కర్ కూడలి నుంచి గాంధీ చౌరస్తా మీదుగా బతుకమ్మ ఘాట్ వరకు 5కే రన్ ను నిర్వహించారు. అనంతరం బతుకమ్మ ఘాట్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి, హాజరైన వారినుద్దేశించి ఆర్డీఓ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని, నమోదైన ప్రతి ఓటరు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రజలలో చైతన్యం కలిగించేందుకు ఎన్నికల భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఐ ఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో 5కే రన్ నిర్వహిస్తున్నామని ఆర్డీఓ తెలిపారు. జిల్లా కేంద్రంలో వర్షం పడుతున్నప్పటికీ ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ 5కే రన్ నిర్వహించామని అన్నారు. పోలింగ్ రోజున ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఆర్డీఓ ఆనంద్ కుమార్ , వాకర్స్ అసోసియేషన్, తహశీల్దార్లు, మునిసిపల్ అధికారులు, యువకులతో మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారు మన ఇంట్లో, చుట్టుప్రక్కల ఉన్న వారు అందరూ విధిగా ఓటు హక్కు కలిగి, ఎన్ని సమస్యలు ఉన్న ఓటింగ్ రోజు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓ షరీఫ్, ఎన్నికల ఉపతహశీల్దార్ లు, రెవెన్యూ డివిజన్ పరిధిలోనీ తహశీల్దార్లు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ లు, యువజన సంఘాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి మూడో శనివారం అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్



ముస్తాబాద్ ఆగస్టు. 19 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల బాలికలు పాఠశాల యందు ప్రధానో పాధ్యాయుల అధ్యక్షతన ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గాండ్ల సుమతి,ఎస్ఎంసి అధ్యక్షులు ఆరుట్ల రాజిరెడ్డి, ఎస్ ఎం సి ఉపాధ్యక్షులు యాగండ్ల సంగీత, పాల్గొని విద్యార్థులను తల్లి దండ్రులను మమేకం చేసేందుకు విద్యాశాఖ కీలక నిర్ణయం మేరకు ప్రతి మూడో శనివారం అన్ని పాఠశాలల్లో పేరెంట్ టీచర్ మీటింగ్ (పిటీఎం) అవగాహన కార్యక్రమం ను మండల పాఠశాలలో నిర్వహించారు .ఈ సందర్భంగా సర్పంచ్ గాండ్ల సుమతి మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంత ముఖ్యమని తల్లిదండ్రుల పాత్ర కూడా అంతే ముఖ్యం అని అన్నారు.ఇంటివద్ద ప్రత్యేక టైం టేబుల్ ఏర్పాటు చేసుకుని విద్యార్థులు గట్టి ప్రయత్నం చేయాలని అందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని తెలుపుతూ గుడ్ పేరెంటింగ్ గురించి అవగాహన కల్పించిన ఉపాధ్యాయుల కు అభినందనలు తెలిపారు. నెల పరీక్షలకు మాస వారి పరీక్షలకు కావలసిన వైట్ పేపర్ బ్యాండిల్స్ అందజేయుటకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మండల సర్పంచ్ గాండ్ల సుమతి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఈసరి రవీందర్ మాట్లాడుతూ మాసవారి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం లో భాగంగా శనివారం రోజున సమావేశం ఏర్పాటు చేయబడిందని అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు అని అన్నారు అందరికీ గుడ్ ప్రమోటింగ్ గురించి అవగాహన కల్పించామని తెలిపారు విద్యార్థుల ప్రగతి హాజరు వివరాలను తెలిపి విద్యార్థుల విద్యాభివృద్ధికి అందరమూ విశేష కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, రాజ్ మహ్మద్, రమణ, ఉమామహేశ్వరి, శంకరయ్య, లక్ష్మణ్ ,తిరుపతి, సంధ్యారాణి, రవి, స్వప్న, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 23వ తేదీ లోపు రెండో బ్యాచ్ ప్రారంభం

ముస్తాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని అన్ని గ్రామాల కలిపి నాలుగు వేల పైచిలుకు కార్మికుల లేబర్ కార్డ్స్ ఉన్నాయి కాబట్టి ఈనెల 23 వ తేది లోపు రెండో బ్యాచ్ ఏర్పరచడం జరుగుతుంది కాబట్టి ఆసక్తి గలవారు రెండు ఫోటోలు లేబర్ కార్డు బ్యాంక్ అకౌంట్ ఆధార్ కార్డు తీసుకొని ట్రైనింగ్ సెంటర్ లోకి వచ్చి నమోదు చేసుకోగలరు తెలంగాణ భవన నిర్మాణ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గీస బిక్షపతి, కార్మిక ప్రజలకు తెలియజేచారు,ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ సంక్షేమ రంగాలలో ఇతర రంగాలలో ఎలక్ట్రిషన్ కానీ పొలంబర్ కార్పెంటర్ వివిధ వృత్తుల్ లేబర్ కార్డు ఉన్న తాపీ మేస్త్రీలకు తెలంగాణ ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికుడి ఆడపిల్లలు ఉన్నవాళ్లు శ్రీకృష్ణ యాదవ్ సంఘంలో మహర్షి స్కూల్ ప్రక్కనే ఉంటుంది కావున తల్లిదండ్రులకు లేబర్ కార్డు ఉన్నవాళ్లు భవన రంగాల్లో పనిచేసే మట్టి పనిచేసిన ఇటుక పనిచేసిన ఇసుక పనిచేసిన ఎలాంటి పని చేసే వారైనా వాళ్ల పిల్లలకు మరియు ఆడపిల్లలకు ప్రత్యేకంగా కుట్టు మిషన్ నేర్పించి మూడు నెలల్లో ట్రైనింగ్ ఇచ్చి వారికి కుట్టుమిషన్ అప్పగించి సబ్ టికెట్ ఆ పిల్లలకు అందజేస్తారు కావున లేబర్ కార్డు ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తీసుకొని శ్రీకృష్ణ యాదవ సంఘం లో ట్రైనింగ్ సెంటర్ రావాలి అని అన్నారు. ఈ ట్రైనింగ్ సెంటర్లో ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని ప్రతిరోజు 9 గంటలకు ట్రైనింగ్ సెంటర్ ఓపెన్ చేస్తారు ప్రతి ఒక్కరు ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు,

## ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా ముధోల్ పట్టణ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 21 కలెక్టర్ ముట్టడి జయప్రదం చేయండి



బైంసా పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి భారతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో సంబరాలు చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పరమేశ్వర్ మాట్లాడుతూ: ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కమిటీ తరపున అనేక సందర్భాల్లో మొదలు నియోజక వర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లడం ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇవ్వడం అంబేద్కర్ విగ్రహం వద్ద. మహాధర్నా నిర్వహించడం వంటిది అనేక సందర్భాల్లో పోరాటాలు చేయడం జరిగింది డిగ్రీ కళాశాల ఒకటే సరిపోదు విద్యార్థులు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### చిగురుమామిడిలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన వీడియో,ఫోటోగ్రాఫర్లు



చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జరిగిన సంఘటనలను,చిన్ననాటి మధుర స్మృతులను నెమరు వేసుకునేందుకు అద్దం పట్టేదిగా ఫోటోగ్రఫీ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వెయ్యి మాటల భావాన్ని చూపెట్టేది ఒక ఫోటో మాత్రమేనని అన్నారు.184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఫోటోగ్రఫీ రంగంపై ఎందరో యువకులు ఆధారపడి జీవిస్తున్నారని,నేటి ఆధునిక యుగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోని స్థిరపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ ఈ కార్యక్రమంలో మండల యూనియన్ అధ్యక్షులు పేనుకుల సురేష్,సలహాదారులు మంచికట్ల కనకయ్య,బరిగేల సదానందం, చీమల నాగరాజు, జీడీ నగేష్ తోపాటు ఫోటోగ్రఫీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## దళిత కుటుంబాల నిరసన

### ఎమ్మెల్యే ని కలిసిన సరైన రీతిలో స్పందించని ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి...

నిర్మల్ జిల్లా బైంసా మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 60 దళిత కుటుంబాలు శనివారం బైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే గ్రామంలోని అనుచరులకు దళిత బంధు వర్తింప చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని దళిత యువకులందరూ ఎమ్మెల్యే గారిని కలిసిన సరైన రీతిలో స్పందించినందున యువకులందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.



## ముదిరాజ్ ప్లీనరీ గోడపత్రిక ఆవిష్కరణ

మక్తల్ ఆగస్టు 19 (వాయిస్ టుడే) ఈనెల 25న హైదరాబాద్‌లో జరగబోయే ముదిరాజ్ ప్లీనరీ మహా సభను విజయవంతం చేయాలని కోరుతూ పట్టణంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో తెలంగాణ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్యాబలం ఎక్కువ ఉన్నందున ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక అసెంబ్లీ సీటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మక్తల్ నియోజకవర్గంలోని ముదిరాజ్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రికలు ముదిరాజ్ అంజయ్య చారి, మామిళ్ల పృథ్వీరాజ్, నవీన్ కుమార్, శివశంకర్, లింగప్ప,యదగిరి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు నాగుల పంచమి కార్యక్రమం

నిర్మల్ జిల్లా.ఆగస్ట్.19(వాయిస్ టుడే).ముధోల్ మండల కేంద్రములో శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా నాగుల పంచమి ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు నాగుల పుట్టకు పూజలు చేసి హారతి ఇచ్చారు. విద్యార్థులు నాగినీ నృత్యాలు చేశారు. అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ నాగుల పంచమి విశిష్టను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు సారథి రాజు ఆచార్యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కోర్సులపై అవగాహన సదస్సు





బాసర: ఆర్జీయూకేటీ బాసరలో పియుసి పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఇంజనీరింగ్ కోర్సులపై అవగాహన సదస్సును ప్రారంభించిన. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరమణ గారి సూచనతో ఏఐసిటిఈ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు SAC ఆడిటోరియంలో ఇండక్షన్ ప్రోగ్రాం ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెంకటరమణ గారు దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడుతూ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థుల కోసం 2 వారాల ఇండక్షన్ ప్రోగ్రామ్ షెడ్యూల్డ్ రూపంలో 19 ఆగస్టు నుండి 2 సెప్టెంబర్ వరకు వివిధ రంగాల్లో నిష్ణాతులచే అవగాహన సదస్సు నిర్వహించబడుతుంది. ఆర్జీయూకేటీ బాసరలో ఏడు ఇంజనీరింగ్ విభాగాలు ఉన్నాయని, విద్యార్థుల ఆయా విభాగాల్లో ఉన్న విశేషంశాలను, ఉద్యోగ ఉపాధి అవకాశాలను తెలుసుకోవడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ సదస్సులో వివిధ రంగాలకు చెందిన సాంకేతిక శాస్త్ర నిపుణులు పాల్గొని ఉపన్యాసించనున్నారు. ఉత్తమమైన ఇంజనీరింగ్ విద్యార్థి అవ్వడానికి రెండు వారాలపాటు జరిగే అవగాహన సదస్సు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ప్రారంభ సెషన్‌లో అసోసియేట్ డీన్స్ ఇంజినీరింగ్, హ్యూమానిటీస్ అసోసియేట్ డీన్, సైన్సెస్ అసోసియేట్ డీన్, %జూజు%, ఏడు ఇంజనీరింగ్ బ్రాంచ్‌ల %ూణ%లు మరియు ఇండక్షన్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
ఆదివారం, 20 ఆగస్టు, 2023

## కోట్లు ఖర్చుచేసినా.. కాంగ్రెస్‌ను ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి)

ఆ పార్టీలది ఫెవికాల్ బంధమని విమర్శలు గుప్పించారు. తొమ్మిదేళ్లలో చేయని రుణమాఫీ ని ఎన్నికలు దగ్గర కొస్తుండటంతో హడావుడిగా చేశారన్నారు. హైదరాబాద్ చుట్టూ ప్రభు త్వ ఆస్తులను అమ్మగా వచ్చిన డబ్బుతో రైతు రుణమాఫీ చేస్తున్నారని విమర్శించారు. రూ. లక్ష రుణమాఫీలో వడ్డీకే రూ.90 వేలు పోతే మిగిలేది రూ.10 వేలే అన్నారు. మహిళల ఓట్ల కోసం గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షల పథకా న్ని తీసుకొచ్చారని పొంగులేటి దుయ్యబట్టా రు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అర్హులైన వా రందరికీ పోడు భూముల పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏఐసీసీ కార్యదర్శులు చిన్నారెడ్డి, సంపత్‌కుమార్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి, నాయకులు జూపల్లి కృష్ణారావు, మల్లు రవి పాల్గొన్నారు.

## కేసీఆర్ మళ్లీ గెలిస్తే.. ధరణిలో ఆస్తులు మాయం

### ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**జనగామ:** కేసీఆర్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే..ధరణిలో ఉన్న మన ఆస్తులు మాయమైపోతాయని కాంగ్రెస్ భు వనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నా రు. శనివారం జనగామ జిల్లాలోని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ..భవిష్యత్తులో మన ఆస్తులు కాపాడుకోవాలంటే కేసీఆర్‌ను ఇంటికి పంపించాలన్నారు. కేసీఆర్ చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోవడం లేదని, రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని, అందుకే కవితను జైలులో పెట్టలేదని ఆరోపించారు. మద్యం దుకాణాల టెండర్‌తో పాటు దోచుకున్న లక్ష లాది రూపాయల సొమ్ముతో కేసీఆర్ మరోసా రి గద్దెనెక్కే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు కూడా కేసీఆర్‌ను ఇంటికి పంపించేందుకు ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు.

## ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది: డీకే అరుణ

**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ అన్నిరకాలుగా సిద్ధమవుతోందని, తొమ్మిదేళ్లుగా రాష్ట్రా నికి పట్టిన పీడను పా రదోలేందుకు ప్రజలు రెడీగా ఉన్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నా రు. తెలంగాణలో అభివృద్ధి కావాలంటే బీజేపీ అధికారానికి రావాల్సిన అవసరం ఉందన్నా రు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. సీఎం కేసీఆర్‌కి ఎన్నికలు వస్తేనే పథకాలు గుర్తుకు వస్తాయని, భూములమ్మి ప్రభు త్వ సొమ్ముతో ఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన 'ఎమ్మెల్యే ప్రవాస్ యోజన వర్క్‌షాప్'సందర్భంగా ఆమె మీడియాతో మాట్లా డుతూ తెలంగాణప్రజల్ని దోచుకోవడమే బీఆ ర్ఎస్ ప్రభుత్వం చూపించిన ట్రైలర్ అని ధ్వజమెత్తారు. కల్వకుంట్ల కుటుంబం కుర్చీ కోసం ఏదైనా చేస్తుందని, వారి కుట్రలను ప్రజలు గ మనించాలని సూచించారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన వారు మతం పేరుతో గెలవాలని చూస్తున్నారన్నారు. అభివృద్ధి చేశామనే నమ్మ కం ఉంటే సీఎం, మంత్రులు పోలీసుల్లేకుండా ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు.

## యువత మద్దతు సాధిస్తే కేసీఆర్ సర్కార్‌కు ఓటమే

### బీజేపీ నేత మురళీధర్‌రావు

**హైదరాబాద్:** రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్‌పై తీవ్ర అసంతృప్తితో ఉన్న యువ త మద్దతు సాధిస్తే వ చ్చే ఎన్నికల్లో కేసీఆర్ సర్కార్‌ను బీజేపీ ఓడించడం ఖాయమని ఆ పార్టీ మధ్యప్రదేశ్ ఇన్‌చార్జి మురళీధర్‌రావు అన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇతర హామీల అమల్లో కేసీఆర్ సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తే తప్పక విజయం సాధించవచ్చని చెప్పారు. శుక్రవా రం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి సందర్భంగా వెలిబుచ్చిన అభిప్రాయాలను కొన్ని మీడియా, సోషల్ మీడియా మాధ్యమాలు (సాక్షి కాదు) వక్రీకరించాయని అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తాను చేసిన వ్యాఖ్యలపై స్పష్టతనిచ్చారు. దేశవ్యాప్తంగా బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని, తెలంగాణలోనూ రాజకీయంగా బలమైన పాత్రను పోషించడంతో పాటు అధికారంలోకి వస్తుందనే ధీమాను ఆయన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేసినా అది బీఆర్ఎస్‌కే అన్న భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు.

## జగ్గారెడ్డి కాంగ్రెస్‌లో ఉండొద్దా?

**హైదరాబాద్:** తాను పార్టీ మారుతున్నట్టు ఏ డాదిన్నరగా కొందరు పనిగట్టుకుని ప్రచారం చేస్తున్నారని సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి మండిపడ్డారు. తాను బీఆర్ఎస్‌లోకి వెళ్తున్నానంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అబద్ధమన్నారు. తనకు రాజకీయ శీల పరీక్షలు అవసరం లేదని.. తన రాజకీయ ప్రయాణం రాహుల్‌గాంధీతోనే కొనసాగుతుందని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో జగ్గారెడ్డి మీడి యాతో మాట్లాడారు. 'నేను పార్టీ మారుతున్నానని ప్రచారం చేయడం కొందరికి ఆనందం కలిగిస్తోంది. జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉండొద్దా? నా వ్యక్తిత్వంపై ఎందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారు? సోషల్ మీడియాలో ప్రచారానికి ఎవరు, ఎన్ని డబ్బులు ఇస్తున్నారు? నేను కన్నెర్ర చేస్తే ఈ దుష్ప్రచారం చేస్తున్న వారు ఉంటారా?'అని పేర్కొన్నారు.

**దుష్ప్రచారం టీడీపీ కల్చర్:** ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే నడిరోడ్డుపై బట్టలు విప్పి నిలబెడతానని జగ్గారెడ్డి హె చ్చరించారు. సోషల్ మీడియాలో దుష్ప్రచా రం చేయడం తెలుగుదే శం పార్టీ సంస్కృతి అ ని, అక్కడి నుంచే ఇది కాంగ్రెస్‌లోకి వచ్చిందని వ్యాఖ్యానించారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమం, సమావేశంలో పాల్గొంటున్నానని.. అయినా అబద్ధపు ప్రచారం చేస్తుండటం బాధ కలిగిస్తుందన్నారు. ఇప్పటికైనా ఆ మూరు?లు, దద్దమ్మలు తప్పుడు ప్రచారం మానేయాలన్నారు.

**రాహుల్‌ను సంగారెడ్డికి రమ్మంటా..**

సంగారెడ్డి మీదుగా రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర వెళితే సంతోషపడ్డానని, ఆర్థిక ఇబ్బందులు న్నా యాత్రను విజయవంతం చేశానని జగ్గారెడ్డి చెప్పారు. తెలంగాణలో కేసీఆర్‌పై తిరగబడిన మొ దటి నాయకుడిని తానేనని.. 2018 ఎన్నికల సమయంలో తనపై కేసులు పెట్టి, జైలుకు పంపారని, అయినా కొట్లాడి గెలిచానని వివరించారు. ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు తనకు రాహుల్‌గాంధీ 20నిమిషాల పాటు ప్రత్యేకంగా సమయం ఇచ్చారని, పార్టీ విషయాలన్నింటినీ ఆయనకు వివరించానని, దీనికి త్వరలో ఫలితం ఉంటుందని జగ్గారెడ్డి చెప్పారు. రాహుల్‌తో సంగారెడ్డిలో త్వరలోనే ఓ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## నేడు సూర్యాపేటకు సీఎం కేసీఆర్

### కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, మార్కెట్, బీఆర్ఎస్ కార్యాలయ భవనాలు ప్రారంభం

### ఆ తర్వాత బహిరంగ సభలో ప్రసంగించనున్న సీఎం

**నల్లగొండ:** ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆదివారం జిల్లా కేంద్రం సూర్యా పేటలో పర్యటించనున్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన కలెక్టరేట్ కార్యాలయ సముదాయం, ఎస్పీ కార్యాలయం, మెడికల్ కళాశాల, వెజ్, నాన్ వెజ్ మార్కెట్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భవనాలను ఆయన ప్రారంభిస్తారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను జిల్లాకు తీసుకొచ్చినందున ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నా రు. ఎన్నికలకు ముందు నిర్వహిస్తున్న మొదటి సభ కావడంతో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో 100 ఎకరాల్లో పెద్ద ఎత్తున సభకు ఏర్పాట్లు చేశారు. ఉదయం 11:15 గంటలకు సీఎం కేసీఆర్ సూర్యాపేట పట్టణ కేంద్రానికి చేరుకొని, సాయంత్రం 4:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి తిరిగి హైదరాబాద్‌కు వెళ్లనున్నారు.

**జాతీయ రహదారిపై నేడు వాహనాల మళ్లింపు:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీఎం బహిరంగసభ నేపథ్యంలో వాహనాలను దారి మళ్లిస్తు న్నట్లు పోలీసులు తెలిపారు.

# కిక్కిక్కిరించిన మద్యం దరఖాస్తులు

**లక్షా 30 వేలు దాటిన దరఖాస్తులు**

**క్రితం సారితో పోలిస్తే దాదాపు రెట్టింపు**

**లెక్కలు తేల్చిన ఎక్సైజ్ శాఖ**

**శంషాబాద్, సరూర్‌నగర్‌లలో 10 వేలు దాటిన వైనం**

**దరఖాస్తులతోనే ప్రభుత్వానికి రూ.2,639 కోట్ల ఆదాయం**

**ఈ నెల 21వ తేదీన లైసెన్సుల కోసం లాటరీలు**

**హైదరాబాద్:** ఖజానాకు 'మద్యం దరఖాస్తుల'రూపంలో కాసుల వర్షం కురిసింది. రానున్న రెండేళ్ల కాలానికి గాను రాష్ట్రంలోని వైన్‌షాపులకు లైసెన్సుల మంజూరు కోసం నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు అనూహ్య రీతిలో స్పందన కనిపించింది. శుక్రవారం దరఖాస్తుల ప్రక్రియ ముగియగా, శనివారం మధ్యాహ్నానికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయన్న లెక్కలను ఎక్సైజ్ శాఖ తేల్చింది. ఈ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 2,620 వైన్‌షాపుల లైసెన్సుల కోసం ఏకంగా 1,31,954 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం కొనసాగుతున్న లైసెన్సుల కోసం 68,691 దరఖాస్తులు రాగా, ఈసారి గతం కంటే 63,263 దరఖాస్తులు ఎక్కువగా రావడం గమనార్హం. గత రెండేళ్లతో పోలిస్తే రానున్న రెండేళ్ల కాలానికి గాను దరఖాస్తుల సంఖ్య దాదాపు రెట్టింపయింది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రూ.2,639 కోట్ల ఆదాయం కేవలం దరఖాస్తుల రూపంలోనే లభించింది. ఈ దరఖాస్తుల నుంచి జిల్లా స్థాయిలో కలెక్టర్ల పర్యవేక్షణలో ఈనెల 21న డ్రా తీసి లైసెన్సులు మంజూరు చేయనున్నారు.

**హైదరాబాద్ శివార్లలో భారీగా..**

భారీస్థాయిలో మద్యం విక్రయాలు జరుగుతున్న జిల్లాల్లోని వైన్‌షాపులను దక్కించుకునేందుకు ఆశావహులు పెద్ద ఎత్తున పోటీ పడినట్లు గణాంకాలు చెపుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ శివార్లలోని షాపుల కోసం వ్యాపారులు భారీ స్థాయిలో దరఖాస్తులు దాఖలు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. సరూర్‌నగర్ ఎక్సైజ్ కార్యాలయ పరిధిలోని 134 షాపులకు ఏకంగా 10,908 దరఖాస్తులు రాగా, శంషాబాద్‌లోని 100 షాపులకు 10,811 దరఖాస్తులు వచ్చాయి. ఇవే షాపులకు గత రెండేళ్ల లైసెన్సుల కోసం వచ్చిన దరఖాస్తులతో పోలిస్తే ఈసారి రెట్టింపు సంఖ్యలో రావడం గమనార్హం. సరూర్‌నగర్ పరిధిలోని షాపులకు గత రెండేళ్ల కాలానికి 4,102, శంషాబాద్‌లో 4,122 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. ఇక మరో ఏడు జిల్లాల్లో దరఖాస్తుల సంఖ్య 5 వేలు దాటింది. ఖమ్మం (7,207), కొత్తగూడెం (5,057), సంగారెడ్డి (6,156), నల్లగొండ (7,058), మల్కాజ్‌గిరి (6,722), మేడ్చల్ (7,017), వరంగల్ అర్బన్ (5,858)లో పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చాయి. ఇక, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో మాత్రమే వెయ్యి కంటే తక్కువ దరఖాస్తులు వచ్చాయి. కాగా, క్రితం సారి 10 రోజుల పాటు నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియలో మొత్తం కలిపి 68 వేల పైచిలుకు దరఖాస్తులు రాగా, ఈసారి చివరి ఒక్కరోజే 56,980 దరఖాస్తులు రావడం గమనార్హం. ఈసారి చివరి నాలుగు రోజుల్లోనే భారీ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈనెల 15న సెలవు దినాన్ని మినహాయిస్తే 14,16,17, 18 తేదీల్లో కలిపి 1.10 లక్షల దరఖాస్తులు రావడం గమనార్హం. ఆదిలాబాద్‌లో 979, ఆసిఫాబాద్‌లో 967 దరఖాస్తులు వచ్చాయి. ఇక, తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన జిల్లాల జాబితాలో నిర్మల్ (1,019), గద్వాల (1,179), వనపర్తి (1,329) ఉన్నాయి. ఈ దరఖాస్తుల సరళిని బట్టి రాష్ట్రంలోని రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర వ్యాపార రంగ సంస్థల యజమానులతో పాటు పొరుగు రాష్ట్రాలకు చెందిన లిక్కర్ వ్యాపారులు కూడా దరఖాస్తు చేసి ఉంటారని ఎక్సైజ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఇక డిక్లరేషన్లతో దూకుడు ప్రజల్లోకి వెళ్లేందుకు రాష్ట్ర కాంగ్రెస్ సన్నద్ధం

**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఆకట్టుకోవడమే ధ్యేయంగా డిక్లరేషన్లు ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమైంది. ఇప్పటికే రైతు, యూత్ డిక్లరేషన్లను ప్రకటించిన ఆ పార్టీ.. వచ్చే నెల రోజుల వ్యవధిలో మరిన్ని వర్గాలకు సంబంధించిన డిక్లరేషన్లను ప్రకటించాలని, ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తోంది. ఈనెల 26న చేవెళ్ల వేదికగా ప్రారంభం కానున్న ఈ కార్యక్రమాలను సెప్టెంబర్ 17 నాటికి ముగిస్తామని, ఆ రోజున పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడు దల చేస్తామని టీపీసీసీ వర్గాలు చెప్తున్నాయి.

**ఖర్గే సమక్షంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్..:** ఈ నెల 26న చేవెళ్లలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. ఇతర పార్టీలకు చెందిన పలువురు నేతలు ఈ సభలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రకటించనుంది. దళిత వర్గానికే చెందిన మల్లికార్జున ఖర్గే దీనిని విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించి ఖర్గేతో చర్చించేందుకు రాష్ట్ర కాంగ్రెస్‌కు చెందిన ఎస్సీ, ఎస్టీ నేతలు ఇప్పటికే ఢిల్లీ వెళ్లారు.

**వరుసగా సభలతో.. :** చేవెళ్ల తర్వాత ఈనెల 29న వరంగల్‌లో సభ నిర్వహించి అక్కడ మైనార్టీ డిక్లరేషన్ విడుదల చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ సభకు ఏఐసీసీ నుంచి ఓ మైనార్టీ నేతను ఆహ్వానించనున్నారు. ఈ డిక్లరేషన్ రూపకల్పనకు సంబంధించి పార్టీ మైనార్టీ నేతలతో ఇప్పటికే రెండు కమిటీలను కూడా ఏర్పాటు చేసుకుంది. తర్వాత సెప్టెంబర్ 6 నుంచి 9వ తేదీ మధ్య షాద్‌నగర్‌లో బీసీ గర్జన సభ నిర్వహిస్తామని.. ఆ సభకు బీసీ వర్గాలకు చెందిన కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హాజరవుతారని మాజీ ఎంపీ వి.హనుమంతరావు శనివారం గాంధీభవన్‌లో వెల్లడించారు.



**ప్రియాంక గాంధీ సమక్షంలో.. :** బీసీ డిక్లరేషన్ అనంతరం మహిళా డిక్లరేషన్ ప్రకటించాలని.. ఈ మేరకు నిర్వహించే సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీని ఆహ్వానించాలని టీపీసీసీ నిర్ణయించింది. ప్రియాంక ఆధ్వర్యంలోనే రాష్ట్రంలోని మహిళా లోకానికి హామీల జల్లు కురిపించాలని భావిస్తోంది. అయితే ఇందుకు సంబంధించిన వేదిక, తేదీ ఖరారు కావాల్సి ఉంది.

**రాష్ట్రానికి సోనియా, రాహుల్..**

డిక్లరేషన్లు అన్నీ పూర్తయ్యాక.. సెప్టెంబర్ 17న ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ సమక్షంలో టీపీసీసీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించనున్నారు. శనివారం జరిగిన పార్టీ సమావేశంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మరోసారి ఈ విషయాన్ని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న సోనియాగాంధీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో జరిగే సభలకు రాహుల్‌గాంధీని కూడా ఆహ్వానిస్తామన్నారు. సెప్టెంబర్ 17 తర్వాతి రోజు నుంచి రాష్ట్ర ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, డిక్లరేషన్లను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళతామని, ఈ మేరకు కేడర్ సిద్ధంగా ఉండాలని చెప్పారు. మొత్తమ్మీద అన్ని వర్గాలను ఆకట్టుకునేలా వచ్చే నెల రోజుల పాటు డిక్లరేషన్లు, సభలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమవడం గమనార్హం.

# జనగామకు 'పల్లా' వద్దే వద్దు

**పల్లా గోబ్యాక్ అంటూ రోడ్డెక్కిన ముత్తిరెడ్డి, పోచంపల్లి వర్గీయులు**

**ఇస్తే ముత్తిరెడ్డికి, లేకపోతే పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వాలంటూ డిమాండ్**

**పల్లా తనకు వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారంటూ ముత్తిరెడ్డి కన్నీళ్లు**

**జనగామ:** బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే టికెట్ విషయం మరింత వేడెక్కింది. తమ నియోజకవర్గంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి జోక్యం ఏమిటంటూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వర్గాలు రోడ్డెక్కాయి. నియోజకవర్గంలోని 8 మండలాలతోపాటు జనగామ అర్బన్‌కు చెందిన బీఆర్ఎస్ శ్రేణులు శనివారం 'పల్లా గో బ్యాక్', 'ముత్తిరెడ్డికి మూడోసారి టికెట్ ఇవ్వండి.. లేదంటే పోచంపల్లికి ఇచ్చినా పర్వాలేదు'అంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఆర్టీసీ చౌరస్తాలో హైదరాబాద్-వరంగల్ హైవేపై నిరసనకు దిగాయి. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనుచరులు జనగామ బీఆర్ఎస్ టికెట్ కోసం స్థానిక ప్రజాప్రతినిధులను సంతలో పశువుల్లా కొంటున్నారని ఆరోపించారు. పల్లాకు జనగామతో పనేమిటని, ఆయనకు టికెట్ ఇస్తే తమ పదవులకు రాజీనామా చేస్తామని ప్రకటించారు. ఆందోళనకారులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించినా తర్వాత విరమించుకున్నారు. మొత్తంగా ముత్తిరెడ్డి, పోచంపల్లి వర్గీయుల ఆందోళనతో జనగామలో నాలుగు గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది. కార్యక్రమంలో నాయకులు కర్రె శ్రీనివాస్, మసివుర్ రెహమాన్, విష్ణువర్ధన్‌రెడ్డి, రేఖ, శ్రీనివాస్, మల్లాగారి రాజు, స్వప్నరాజు, శ్రీశైలం, మామిడాల రాజు, రామక్రిష్ణ, ఉడుగుల కిష్టయ్య, ప్రభాకర్, తిప్పారపు విజయ్, నాగరాజు, మిద్దెపాక లెనిన్, జూకంటి కిష్టయ్య, రమేష్, వంగ ప్రణీత్‌రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్, బూరెడ్డి ప్రమోద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పల్లాకు జనగామలో ఏం పని: ముత్తిరెడ్డి**

సింహం లాంటి సీఎం కేసీఆర్ పక్కన ఉండి కూడా పల్లా రాజేశ్వర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి విమర్శిం చారు. శనివారం జనగామలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. "జనగామ టికెట్ కోసం పోచంపల్లి శ్రీనివాసరెడ్డి పోటీపడుతున్నారంటూ ప్రచారం జరిగినప్పుడు ఆయన నా ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్ పెట్టి మరీ అది అబద్ధమని చెప్పారు. ఆయన చూపిన సంస్కారానికి నా నమస్కారం. కానీ పల్లా ఎంత ఎత్తులో ఉన్నారో అంతటి స్థాయిలో కుట్రలకు తెరలేపారు. నా వెనుక ఉన్న నాయకులకు డబ్బులు పంపిణీ చేస్తున్నారు. జనగామను మరో హుజూరాబాద్ చెయ్యాలని చూస్తున్నారు. పార్టీ శ్రేణులను అయోమయానికి గురిచేస్తున్నారు. నా కుటుంబంలో కలహాలు రేపించినది ఎవరో అందరికీ తెలుసు.."అని ముత్తిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యమంలో 2002 నుంచి కేసీఆర్ వెంట సైనికుడిలా పనిచేస్తున్నానని, తనకు తొలి జాబితాలోనే టికెట్ ప్రకటించాలని సీఎంకు దండం పెట్టి విన్నవిస్తున్నానంటూ కన్నీటిపర్యంతమయ్యారు.





# కాంగ్రెస్‌కు 70 సీట్లు ఖాయం

## బీజేపీ అసలు పోటీలోనే లేదు

**బీఆర్ఎస్‌పై, ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది: ఉత్తమ్**

**హైదరాబాద్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలు రావడం ఖాయమని టీపీసీసీ మాజీ చీఫ్, నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జోస్యం చెప్పారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఎమ్మెల్యేలపై ఇంకా ఎక్కువ వ్యతిరేకత ఉందని అన్నారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ విస్తృతస్థా యి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం విలేకరులతో ఇష్టాగోష్టి మాట్లాడుతూ తెలంగాణలో అసలు బీజేపీ పోటీలోనే లేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులంతా జనంలోనే ఉండాలని, ప్రతి ఇల్లూ తిరగాలని చెప్పారు. కర్ణాటక ఎన్నికల్లో 90 శాతం మైనార్టీలు కాంగ్రెస్ పార్టీవైపు నిలిచారని, ఇక్కడ కూడా మైనార్టీలు తమవైపు వస్తే కాంగ్రెస్ విజయం మరింత సులువవుతుందన్నారు. తెలంగాణలోని ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని మైనార్టీలు కాంగ్రెస్ వైపు వస్తారని చెప్పారు. భారత్‌జోడో యాత్రతో తెలంగాణ ప్రజల్లో రాహుల్‌గాంధీపై అభిమానం పెరిగిందని, ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎంత కష్టపడితే అంత మంచిదని ఉత్తమ్ చెప్పారు.

# 48 అసెంబ్లీ సీట్లు కావాలి

**కాంగ్రెస్ ఓబీసీ నేతల సమావేశంలో తీర్మానం**

**స్క్రీనింగ్ కమిటీలో బీసీ నేతకు అవకాశమివ్వాలి**

**గాంధీభవన్‌లో భేటీ అయిన తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు**

**హైదరాబాద్:** రాష్ట్రంలో 56 శాతం జనాభా ఉన్న వెనుకబడిన వర్గాల (బీసీ)కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 48 సీట్లు కేటాయించాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఓబీసీల భేటీ పేరుతో శనివారం గాంధీభవన్‌లో సమావేశమైన తెలంగాణ బీసీ నేతలు ఈ మేరకు తీర్మానం చేశారు. 'రాష్ట్రంలో 56 శాతం ఓబీసీ ప్రజలున్న దృష్ట్యా 88 జనరల్ సీట్లలో 48 సీట్లను ఓబీసీ అభ్యర్థులకు కేటాయించాలి. ఆర్థిక అంశాల కారణంతో ఓబీసీల అభ్యర్థిత్వాన్ని తిరస్కరించవద్దు. బీసీలకు కేటాయించే సీట్లను ముందుగానే గుర్తించి వారి గెలుపు కోసం పార్టీ అన్ని రకాలుగా సహకరించాలి'అంటూ తీర్మానాన్ని ఆమోదించారు. ఏఐసీసీ ఓబీసీ సెల్ జాతీయ సమన్వయకర్త కత్తి వెంకటస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లోక్‌సభ మాజీ సభ్యులు మధుయాష్కీగౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్, సురేశ్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, మహిళా కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు నేరెళ్ల శారద, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు గోపిశెట్టి నిరంజన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాంత్‌గౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చెరకు సుధాకర్, జయప్రకాశ్‌లతో పాటు దాదాపు 60 మంది నేతలు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం అనే అంశంపైనే చర్చించారు.

# త్వరలో రూ. లక్షకుపైగా ఉన్న రుణాలు మాఫీ

**కాంగ్రెస్‌కు లీడర్లు లేరు.. బీజేపీకి క్యాడర్ లేదు: హరీశ్‌రావు**

**మెదక్:** త్వరలో రూ.లక్షకుపైగా ఉన్న రైతు రు ణాలను సైతం మాఫీ చేస్తామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. శనివారం ఆయన మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో విలేకరులతో మాట్లాడు తూ, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటి వరకు రూ.99,999వరకు రుణాలన్నీ మాఫీ అయ్యాయని అన్నారు. బ్యాంకు అకౌంట్లు వినియోగంలో లేకపోవడంతో కొంతమందికి ఇబ్బంది అవుతున్నట్లు తెలిసిందన్నారు. ఆర్థిక, వ్యవసాయ శాఖల కార్యదర్శులతో మాట్లాడి సమస్య పరిష్కార మయ్యేలా చూస్తామని స్పష్టం చేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో లీడర్లు లేరని, బీజేపీకి క్యాడర్ లేదని, ఆ రెండు పార్టీలకు ఎన్నికలు వస్తేనే ప్రజలు గుర్తుకొస్తారని హరీశ్‌రావు ఎద్దే వా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పు డు అభ్యర్థుల దరఖాస్తులు అ మ్ముతోందని, ఆ పార్టీ అధికా రంలోకి వస్తే రేపు రాష్ట్రాన్ని కూ డా అమ్మేస్తుందని అన్నారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో 35 -40 స్థానాల్లో అభ్యర్థులే దొరకని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ పని అయిపోయిందని, ఎలక్షన్లలో డిపాజిట్లు దక్కించుకోవడం కోసమే ఆ పార్టీ ఆరాటపడుతోందన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా గతంలోకంటే ఈసారి తమకు ఎక్కువ సీట్లు వస్తాయన్నారు. ఇంటి ముందు అభివృద్ధి.. కంటి ముందు అభ్యర్థి నినాదంతో ముందుకు పోతామని ఆయన తెలిపారు. హరీశ్ వెంట ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

# రాజయ్యపై అనుచిత వ్యాఖ్యలను కడియం వెనక్కి తీసుకోవాలి

**బిఆర్ఎస్ పార్టీ నాయకులను కించపరిచేలా మాట్లాడుతున్న కడియం**

**కడియం వద్దురా రాజయ్య ముద్ర అంటూ నినాదాలు**

**విలేకరుల సమావేశంలో మాట్లాడిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్**



రఘునాథపల్లి, ఆగస్టు 19, (వాయిస్ టుడే) స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్యపై ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అవినీతి ఆరోపణలు చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో ఘనపూర్లో ఎమ్మెల్యే రాజయ్యపై కడియం చేసిన వ్యాఖ్యలకు నీరసనగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. కడియం వద్దు,రాజయ్య కావాలంటూ అంటూ నినాదాలు చేసారు. దింతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితు లు నెలకొన్న నేపథ్యంలో పోలీసుల జోక్యం చేసుకుని నచ్చ చెప్పడంతో వారు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారాల రమేష్ మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పై చేసిన అనుచిత వ్యాఖ్యలు కడియం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను కించపరిచే విధంగా కడియం మాట్లాడటం సమంజసం కాదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి డాక్టర్ రాజయ్య టిఆర్ఎస్ పార్టీలో చేరి ముఖ్యమంత్రి కెసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ పార్టీని ఎమ్మెల్యే ముందుకు తీసుకువెళ్లారని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజయ్య స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాల్లో అభివృద్ధి -సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ బిఆర్ఎస్ పార్టీని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నాడని ఆయన అన్నారు. కానీ కడియం మాత్రం సొంత పార్టీలో ఉంటూ నాయకులను విమర్శిస్తూ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఆయన చర్యలు ఉన్నాయని అయన అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టి, కడియం తానే సొంతంగా ఇచ్చినట్టు చెప్పు కోవడం ఎంతవరకు సరియైందో ఒక్కసారి ఆలోచించుకోవాలని అయన కోరారు. పార్టీ అధిష్టానం నిర్ణయమే మాకు శిరోధార్యం అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురి చేసే విధంగా, పార్టీకి వ్యతిరేకంగా ఏవ్వరు వ్యవహరించిన సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాద బలంతో ఐదవ సారి కూడా ఎమ్మెల్యే రాజయ్యకు టికెట్ రావడం ఖాయం,గెలవడం కూడా ఖాయం అని అయన ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ మడ్లపల్లి సునీత, మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మండల కార్యదర్శి ముసిపట్ల అశోక్, మండల సమన్వయ కమిటీ కోఆర్డినేటర్ తిప్పారపు రమ్య,సురేష్,జోగు శ్రీకాంత్,రాజు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## నిబంధనలు పాటించని సినిమా థియేటర్లపై చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు నాయక్**

హుస్నాబాద్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రేక్షకులకు సౌకర్యాలు కల్పించకుండా ఎమ్మార్పీ కంటే అధిక రేట్లకు తినుబండారాలను అమ్ముతున్న సినిమా థియేటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకొని సినిమా థియేటర్లను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజు నాయక్ డిమాండ్ చేశారు. స్థానిక హుస్నాబాద్ లోని వెంకటేశ్వర కళామందిర్ సినిమా థియేటర్లను రాజు నాయక్ రమేష్ తిరుపతి కలిసి థియేటర్లను సందర్శించారు. అనంతరం రాజు నాయక మాట్లాడుతూ సినిమా థియేటర్ యాజమాన్యాలు ప్రేక్షకుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి కూర్చోడానికి కుర్చీలు బాత్రూంలో సరైన సౌకర్యాలు లేవు తినుబండారాల రేట్లు ఎంఆర్పి కంటే అధికంగా అమ్ముతూ ప్రేక్షకుల దగ్గర దోపిడీ చేస్తున్న థియేటర్లపై తక్షణమే అధికారులు స్పందించి యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు థియేటర్లను తనిఖీలు నిర్వహించకుండా థియేటర్ యాజమాన్యాల దగ్గర ఆశ పడడం వల్లనే అధికారులు మాయ మత్తులో నిద్రలో ఉండడం వల్లనే థియేటర్ యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా నడిపిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా త్రాగే నీరు కూచనే కుర్చీలు సరిగ్గా లేకున్నా డబ్బులు వసూలు చేయడం ఇది ప్రభుత్వ నిబంధన తీవ్ర యాజమాన్యాల తుంగలో తొక్కుతూ విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా సెన్సార్ బోర్డ్ అధికారులు జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే స్పందించి తనిఖీలు నిర్వహించి ప్రేక్షకులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు లేనిపక్షంలో తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## జైపూర్‌లో జర్నలిస్టుల జాతీయ సమావేశం



హైదరాబాద్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి ) రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ పట్టణంలోని నిమ్స్ హాస్పిటల్ కాంప్లెక్స్ లో ఈ నెల 26, 27 తేదీల్లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జె (ఐ) జాతీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు రాస్ బిహారీ ఒక ప్రకటనలో తెలిపారు, కార్యక్రమాన్ని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ రాజస్థాన్ (జార్) నిర్వహిస్తోందని అన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు 100 మంది టీజేఏ, జాప్ సంఘాల జర్నలిస్టులు తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) ఫౌండర్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యులు ఉప్పల లక్ష్మణ్ నేతృత్వంలో, ఎన్ యు జె (ఐ) కార్యవర్గ సభ్యులు రాజలింగం, ఇంద్రాణి, రాంమోహన్, టీజేఏ అధ్యక్ష కార్యదర్శులైన రమణ రావు, రాజేందర్ నాథ్, జాప్ అధ్యక్ష, కార్యదర్శులు రవి తేజ, సూర్యనారాయణ రెడ్డి, జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు లతో కలిసి జైపూర్ సమావేశానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఎన్ యు జె (ఇండియా) జాతీయ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశంలో జర్నలిస్ట్ భద్రతా చట్టం, వర్కింగ్ జర్నలిస్ట్ చట్టం పునరుద్ధరణ, జర్నలిస్టుల వేతనాలు, స్థిర పని సమయం, మీడియా కౌన్సిల్ ఏర్పాటు, జర్నలిస్టుల జాతీయ రిజిస్టర్, దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, చిన్న, మధ్యస్థ దిన పత్రికలకు ఆర్థిక సహాయం, డిజిటల్ మీడియా అక్రిడిటేషన్ నిర్మాణం కోసం నియమాలు, అన్ని రాష్ట్రాల్లో కమిటీలు, జర్నలిస్టులకు పింఛన్లు, అన్ని రాష్ట్రాల్లో బస్సు ప్రయాణ సౌకర్యాలు, రైల్వే ప్రయాణంలో 50 శాతం రాయితీ పై ప్రయాణ పునరుద్ధరణ చర్చ తీర్మానాలు ఉంటాయని పేర్కొన్నారు.



## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు

**ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు**

ముస్తాబాద్ ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ముద్ర సంఘం. ఎస్ ఐ.శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పోలీస్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి, ఈ రోజు ముస్తాబాద్ ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ లో సీసీ కెమెరాలను ప్రారంభించడం జరిగింది.ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిధిలో సీసీ కెమెరాలను అమర్చుకోవాలనీ,వాణిజ్య వ్యాపార సముదాయాలతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకుంటే ఎంతో మంచిదని చెప్పడం జరిగింది . ప్రజల రక్షణ కొరకు తమ విధులను నిర్వహిస్తున్నామని శాంతి భద్రతలకు కూడా మీ వంతు సహాయ సహకారాలు కూడా అందించాలని, CC CAMERA ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది.

## అర్విన్ ట్రీ పాఠశాలలో రెడ్ డే

కరీంనగర్ ఆగష్టు 19(వాయిస్ టుడే )నగరంలోని స్థానిక అర్విన్ ట్రీ పాఠశాలలో రెడ్ కాన్సెప్ట్ డే ను ఘనంగా నిర్వహించారు. పాఠశాల పరిసరాలన్నీ ఎరుపు వర్ణంలోని వస్తువులతో, బొమ్మలతో, బెలూన్లతో అలంకరించారు. విద్యార్థులంతా ఎరుపు రంగు దుస్తులలో మురిపించారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మెన్ రమణరావు, డైరెక్టర్ విజయలక్ష్మి లు మాట్లాడుతూ.. చిన్నారులకు ఎర్ర రంగు గురించిన విషయాలు, ఆ రంగులో ఉండే పండ్లు, కూరగాయల గొప్పదనాన్ని గూర్చి వివరించారు. అలాగే విద్యార్థులకు ప్లాస్టిక్ వల్ల వచ్చే నష్టాలను వివరించారు. విద్యార్థులకు ప్లాస్టిక్ క్యారీబ్యాగ్ వల్ల ఏర్పడే కాలుష్యాన్ని గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులకు కలరింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





**టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో బీఆరెస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నాగర్ కర్నూల్ నియోజకవర్గం బిజినేపల్లి మండలానికి చెందిన సర్పంచులు వెంకటస్వామి, అమృత్ రెడ్డి, తిరుపతయ్య, ఎంపిటిసి అంజి, మాజీ సర్పంచులు అలియా నాయక్, రాంచందర్, మాజీ ఎంపీపీ రాములు, వార్డు సభ్యులు, పలువురు బీఆరెస్ కార్యకర్తలు.**



## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కామారెడ్డి పట్టణం, ఆగస్టు 19 (వాయిస్ టుడే) 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు పద్మశాలి ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి, ఇందులో భాగంగా ఫోటోగ్రఫీ సంబంధించిన మృదుల స్మృతులు గుర్తు చేసుకుంటూ మరియు సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం చేసి సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కామారెడ్డి యూనియన్ అధ్యక్షులు పిట్ల రాజేందర్ కోశాధికారి తిరుమల బాలరాజు ఉపాధ్యక్షులు ఎండి యూనిస్పలు కామారెడ్డి పట్టణ కమిటీ సభ్యులు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినారు. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ మరియు జిల్లా అధ్యక్షులు ఆసం శ్రీనివాస్ మరియు జిల్లా కోశాధికారి భూపాల్ రెడ్డి హాజరయ్యారు. కామారెడ్డి పట్టణంలోని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## వన్యప్రాణుల సంరక్షణ చాలా ముఖ్యం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



కరీంనగర్ ఆగష్టు 19(వాయిస్ టుడే): వన్యప్రాణులను సంరక్షించడం చాలా ముఖ్యమైందని, వాటికి ఎలాంటి హాని జరగకుండా చూడాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో వైల్డ్ లైవ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు వన్యప్రాణులను అన్ని రకాలుగా కాపాడి, వాటి సంపదను సంరక్షించడమే కాకుండా సంఖ్యను పెంచాలని సూచించారు. పర్యావరణంలో జీవకోటికి ఇచ్చే ప్రాముఖ్యత, వన్యజీవి రక్షణకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. సుమారు 75 విద్యార్థులు వివిధ జంతువుల ఆకారాలలో విచ్చేసి ఆనందపర్చారు. విద్యార్థులు చేసిన ఓప్నో రాబిట్ వేర్ ఆర్ యూ గోయింగ్, మై నైన్ ఫారెన్డ్, డింగ్ డాంగ్ తదితర నృత్యాలు చాలా ఆకర్షింపచేశాయి. నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్పాహార వితరణ




కరీంనగర్ ఆగష్టు 19(వాయిస్ టుడే )2023-24 లయనిస్టిక్ ఇయర్ లో 365 రోజుల పాటు కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ఆవరణలో ప్రతి రోజు ఉదయం 8:30 గంటలకు 200 మంది పేదలకు అల్పాహార వితరణ జరగడం సంతోషదాయకమని సీనియర్ నాయకులు తెలిపారు. జులై 1వ తేదీ నుంచి ప్రారంభమై 50 రోజులు దిగ్విజయంగా పూర్తవుతున్న సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు పాల్గొని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. శాతవాహన లయన్స్ క్లబ్ సీనియర్ లయన్ మేచినేని సత్యనారాయణ రావు సౌజన్యంతో శనివారం 200 మంది అవసరార్థులకు అల్పాహార వితరణ చేశారు. ఆహార వితరణ విభాగ ముఖ్య సమన్వయకర్త లయన్ కృష్ణ కిషోర్ నేతృత్వంలో జిల్లా అదనపు కార్యదర్శి లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, శాతవాహన లయన్ క్లబ్ అధ్యక్షులు శేఖర్ రావు, కార్యదర్శి లక్ష్మారెడ్డి, కోశాధికారి సత్యం, సత్యనారాయణ రావు, కిషన్, రవీందర్ తదితరులు పాల్గొని అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## మున్నూరుకాపు సంఘం కో ఆర్డినేటర్‌గా వెంకన్న




కరీంనగర్ 19(వాయిస్ టుడే )మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర మానకొండూరు నియోజకవర్గ కో- ఆర్డినేటర్ గా గంప వెంకన్న, చొప్పదండి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గా మడ్లపల్లి శ్రీనివాస్ లను రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆదేశాల మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్, జిల్లా అధ్యక్షులు బొమ్మ రాతి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, సమన్వయ కర్తలు సత్తినేని శ్రీనివాస్, బొల్లం లింగమూర్తి, దామరకొండ సంతోష్ పటేల్, ముప్పిడి సునీల్ లు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో గ్రామ స్థాయి నుంచి రాజకీయాలకతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ సాధించుకునే దిశగా మున్నూరుకాపులు కృషి చేయాలని అన్నారు.

## ఆరు మండలాల బీసీకులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం

**- జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే**



కామారెడ్డి / జుక్కల్, ఆగస్టు 19 (వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని పిట్లం మండలం లో శనివారం నాడు నియోజకవర్గం మండలాలలో 300 మంది కులాల వారికి మండల కేంద్రంలోని రాజ్య రాజేశ్వర ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు, లక్ష రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ఏర్పాటు చేసి పది సంవత్సరాల లో ఎంతో అభివృద్ధి పనులు చేశారని రాష్ట్రంలో ఉన్న రైతులకు వారు పండించే పంటలు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రతి మనిషికి ఏదో ఒక రూపంలో ఆర్థిక సాయం అందుతుందని ఆయన పేర్కొన్నారు.

## వర్షం సైతం లేక్క చేయకుండా అభివృద్ధి పనుల కోసం పర్యటిస్తూన్న ముత్యంరెడ్డి, చైర్మన్

మెదక్ తూప్రాన్ (వాయిస్ టుడే): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తూన్న గజ్వేల్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి గడా అధికారి ముత్యం రెడ్డి , మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడ్ , వర్షాలను సైతం లెక్క చేయకుండా తూప్రాన్ పట్టణంలో పలు కాలానీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ, గుత్తే దారులకు తగు సూచనలు చేసిన గడ ముత్యంరెడ్డి,మున్సిపల్ చైర్మన్, ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ మోహన్ ,ఎఇ సాయిరాం రెడ్డి , కౌన్సిలర్ ఉమసత్య లింగం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వాయిస్ టుడే

హైదరాబాద్
ఆదివారం 20 ఆగష్టు 2023

## మైనర్ బాలిక ప్రేమ నిరాకరించడంతో కిడ్నాప్ చేసిన ముస్లిం యువకుడు



చేవెళ్ల...ఆగస్ట్ 19(వాయిస్ టుడే) శంకర్పల్లి మండలం మోకిలా గ్రామంలో మైనర్ బాలిక ప్రేమించకపోవడంతో కిడ్నాప్ చేసిన సంఘటన మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోకిల గ్రామంలో రాజస్థాన్ కు చెందిన 17 ఏళ్ల యువతి తల్లిదండ్రులతో నివాసం ఉంటుంది. అదే గ్రామంలో నివాసం ఉంటున్న 25 ఏళ్ల ఆసిఫ్ ముస్లిం యువకుడు, పథకం ప్రకారం యువతని పరిచయం చేసుకొని ప్రేమిస్తున్నానంటూ కొన్ని రోజులుగా వెంటపడుతున్న పట్టించుకొకక పోవడంతో ఆసిఫ్ ఆమెను కిడ్నాప్ చేశాడు. దాదాపు పది రోజులు పాటు యువతీని నగరంలో పలుచోట్ల తిప్పుతూ నిర్బంధించి అత్యాచారాణికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి జిల్లాలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి లేకపోవడం సిగ్గుచేటు

**గత ఆరేళ్లుగా ఇన్చార్జిలతో నెట్టుక రావడం దారుణం**

**జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి లేకపోవడం వల్ల అవినీతి, అక్రమాలు**

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు గౌడ్**



కరీంనగర్, ఆగస్టు 19 (వాయిస్ టుడే): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ జిల్లాలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి లేకపోవడం చాలా దుర్మార్గమని దీనికి మంత్రి వెంటనే సమాధానం చెప్పాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బీసీ అభివృద్ధి శాఖ అధికారి లేకపోవడం వల్ల ఇంచార్జ్ పాలనే గత కొన్ని సంవత్సరాలుగా నడుస్తుందని బీసీ అభివృద్ధి అధికారిని కూడా ఏర్పాటు చేసుకోలేని దుస్థితిలో మంత్రి ఉండడం సిగ్గుచేటైన చర్యని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

గత మూడేళ్లుగా బీసీ సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న మంత్రిగా గంగుల కమలాకర్ బీసీ డెవలప్మెంట్ పై దృష్టి సారించకపోవడం బాధాకరమన్నారు. బీసీ అభివృద్ధి శాఖకు జిల్లా డెవలప్మెంట్ అధికారి లేకపోవడం వల్ల ఏం జరుగుతుందో తెలవని పరిస్థితి ఉందని అడ్డు అదుపు లేకుండా ఇష్ట రాజ్యాంగ అవినీతి జరుగుతుందని ఇష్టం వచ్చినవారికి బి ఆర్ ఎస్ కార్యకర్తలకే బిసి లోన్లు ఇస్తున్నారని, బీసీలకు ఇచ్చే లోన్లలో పూర్తిగా పారదర్శకత లోపించిందని లోన్ తీసుకునే లబ్ధిదారుడు ఏ వ్యాపారం కోసం తీసుకుంటున్నాడో కనీసం తనిఖీ చేయాల్సి ఉంటుందని అధికారులు ఇష్టం వచ్చిన వారికి ఆర్థికంగా ఉన్నవారికి లోన్లు ఇస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. మంత్రి గంగుల కమలాకర్ కు బీసీ విద్యార్థులు, యువకుల, ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిసి సంక్షేమ అధికారిని నియమించాలని, బీసీ సంక్షేమ శాఖలో లోన్లలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని పైడిపల్లి రాజు గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నా.. వారి కుటుంబ సభ్యులతో హాజరు కావాలి

**పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు, సిరిగాద సిద్దిరాములు**



కామారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 19 (వాయిస్ టుడే) ఆగస్టు,20, ఆదివారం రోజున దోమకొండ, పెద్దమ్మ ఆలయంలో 1990,91,92, సంవత్సరం పుర్వవిద్యర్తుల ఆత్మీయ సమ్మేళనం కు పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నా, వారి కుటుంబ సభ్యుల తో హాజరు కావాలని పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు, సిరిగాద సిద్దిరాములు అన్నారు. దోమకొండ లో దోమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1990,91,92,సంవత్సరం పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు, సిరిగాద సిద్దిరాములు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...

కామారెడ్డి జిల్లాలోని దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి ఆలయంలో 1990- 91, 92, దోమకొండ ప్రభుత్వ ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆగష్టు 20,ఆదివారం రోజు దోమకొండ పెద్దమ్మ అలయంలో ఉదయం 10, గంటల నుండి జరిగే ఈ సమ్మేళనం 1990,సంవత్సర పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు, సిరిగాద సిద్దిరాములు, అధ్యక్షతన జరిగే ఈ సమ్మేళనంకు, ముఖ్య అతిథిలు ,ప్రో ,ప్రభంజన్ యాదమ్, ప్రముఖ వ్యాపార వేత్త ,టీ,సుభాష్ రెడ్డి , మకు చదువు నెర్పిన గురువులు హాజరు అవుతున్నారు. ఈ కార్యక్రమం లో అష్ట గంగాధర్ కళ బృందంచే వివిధ కళా ప్రదర్శనలు ఉంటాయని, 1990, సంవత్సరం దోమకొండ ప్రభుత్వ కళాశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎక్కడ ఉన్నా, వారి కుటుంబ సభ్యుల తో హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. 33, సంవత్సరాల తర్వాత మొదటి సారిగా కలుసుకొని ఈ ఆత్మీయ సమ్మేళనం కు మనకు చదువు నేర్పిన గురువులు హాజరు అవుతున్నరు. వారికి ముఖ్య అతిథి లకు, పూర్వ విద్యార్థుల కు సన్మాన కార్యక్రమం ఉంటుంది, ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులు హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో దోమకొండ జూనియర్ కళాశాల 1990,91,92, పూర్వ విద్యార్థులు, లచ్చి రెడ్డి, బాల్ చేంద్రం, జి,రాజాశేఖర్, శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

## "దుబాయ్ ఆశతో ఐదు కోట్లు దొబ్బిన సన్నీ"



నిజాంబాద్ జిల్లా వైస్ టుడే (ఆగస్టు 19 ): గల్ఫ్ ఏజెంట్ ఘరానా మోసం ఒక్కొక్కరి వద్ద ఆరు లక్షల వసూల్ లబో దివ్వమంటున్న 82 బంది మందిబాధితులు" ఏజెంట్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు, ల నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ నియోజక ప్రతి నియోజవర్గం చెందిన డొంకేశ్వర్ మండలం అన్నరం గ్రామానికి చెందిన బోజారాం అలియాస్ సన్నీ దుబాయ్ దేశానికి పంపిస్తానని ఆరు లక్షలు ఇస్తే 30 లక్షలు వస్తాయి అని నమ్మించి, ఒక్కొక్కరి వద్ద నుండి 82 మంది వద్ద ఆరు లక్షల వసూలు చేసిన ఘటన గల్ఫ్ ఆశ ఉన్నవారికి ఆందోళన గురి చేసింది. ఇండియా నుండి గల్ఫ్ దుబాయ్ దేశానికి పంపించి అక్కడ స్కీం ఏర్పాటు చేసుకొని దుబాయ్ వెళ్లిన వ్యక్తికి 10 లక్షలు వరకు జీతం వస్తుందని దుబాయ్ దేశం వారిని నమ్మించి అక్కడ లక్షల్లో లోన్ తీసుకొని ఎగనామం పెట్టి దుబాయ్ పంపించిన వ్యక్తికి వ్యక్తిని ఇండియాకి పంపించి ఏజెంట్ 50 లక్షలు కాజేసి బాధితునికి 30 లక్షలు చెల్లించడం స్కీం ఒప్పందం. ఈ ఒప్పందని నమ్మి బాధితులు ఆస్తులు అమ్ముకొని గల్ఫ్ ఏజెంట్లకు చెల్లిస్తున్నారు ,ఏజెంట్లు బాధితులను ఆసరా చేసుకుని కోట్లు కొట్టేసి పారిపోవడం పరిపాటిగా మారింది. అన్నారం గ్రామ చెందిన బొజారాం అలియాస్ సన్నీ దుబాయ్ పంపిస్తారని సుమారు 5 కోట్లు కాజేశాడు. బాధితులు గల్ఫ్ ఏజెంట్ను ఆర్మూర్ పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు దర్యాప్తు వేగవంతం చేస్తున్నట్లు ఎస్ హెచ్ ఓ సురేష్ బాబు తెలిపారు.

# కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు దౌర్జన్యం

**కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఉరికించి కొడతాం**



కామారెడ్డి /మాచారెడ్డి, ఆగస్టు 19 (వాయిస్ టుడే) కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాళ్ల వాహనాలు సీజ్ చేయాలి అని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్ధరాత్రి ఎంపీపీ నర్సింగరావు (సురేష్) అతని అనుచరులు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేసి కాంగ్రెస్ కార్యకర్తల ఇళ్లపై 100 మంది అనుచరులతో కలిసివచ్చి కాంగ్రెస్ కార్యకర్తలపై దాడి చేసి పలువురిని గాయపరిచారనీ అన్నారు. ఇంట్లో మహిళలను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేసి పూలరాజు అనే కాంగ్రెస్ కార్యకర్తను కళ్లకు గంతలు కట్టి ఎత్తుకెళ్లారు. నాకు విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ కి ఫోన్లో మాట్లాడి పోలీస్ యంత్రాంగాన్ని పంపించి కాంగ్రెస్ కార్యకర్తలను కాపాడినట్లు ఆయన పేర్కొన్నారు. శనివారం ఉదయం గాయపడిన కాంగ్రెస్ కార్యకర్తలను పరామర్శించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నాను. పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించమన్నరు. అనంతరం బాధితులను వాహనంలో ఏకించుకొని జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయాలనీ డాక్టర్లకు సూచించారు. కామారెడ్డి జిల్లాలో రాక్షస పాలన సాగుతుందని దీనికి చరమగీతం పాడే సందర్భం దగ్గర్లోనే ఉందని వీరి ఆగడాలను అరికట్టడం కోసం ప్రజలందరూ ఏకమవ్వాలని అన్నారు. ఇంతటి దౌర్భాగ్య పరిస్థితులను ఎన్నడూ చూడలేదని ఈరోజు మా మాచారెడ్డి లో ఫ్యాక్షన్ రాజకీయాలకు పునాది వేసినట్టుగా అర్ధరాత్రి పూట దౌర్జన్యంగా ఎత్తుకెళ్లి మా కార్యకర్తను ఇనుప రాడ్ లు, కర్రలతో ఇష్టం వచ్చినట్లు కొట్టి చంపేస్తామని బెదిరించారు.

ఇకపైన కూడా మా కార్యకర్త రాజు పైన ఇలాంటి దాడులు జరిగిన దానికి పూర్తిగా బాధ్యత టిఆర్ఎస్ నాయకులదే అని అన్నారు. ఇంతటితో ఈ దాడులను ఆపకపోతే ప్రతి దాడులు చేసేనా ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తో పాటుగా ప్రజలు ముందుండాలన్నారు. ప్రజలారా వీళ్ల ఆగడాలను దౌర్జన్యాన్ని కల్లారా చూస్తున్నారు. ఇక వీరికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ నాయక్ , లక్ష్మారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, భాస్కర్ గౌడ్, నౌశిలాల్, ఐరేని సందీప్,రాజు రెడ్డి బన్సిలాల్, మజర్, చందు, అశోక్ రెడ్డి, పండ్ల రాజు, శ్రీను, సుతార్ రమేష్,అనంత్ రెడ్డి, అబ్రబోయిన స్వామి, ప్రవీణ్ రెడ్డి, మధు, రాజు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## దొంగే దొంగ అన్నట్లు ఉంది

**మాచారెడ్డి బీఆర్ఎస్ నాయకులు**

కామారెడ్డి జిల్లా, బ్యూరో ఆగస్టు 19 (వాయిస్ టుడే) మాచారెడ్డి మండలంలో దొంగే దొంగ అని అరిచినట్లుగా ఉందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా మాచారెడ్డి మండల టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా, మాచారెడ్డి మండలంలో, శుక్రవారం రాత్రి సంఘటనలో మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు పై సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పూలరాజు, పోతుగంటి శ్యాంసుందర్ రెడ్డి, పీట్ల శ్రీను, రమేష్ గౌడ్ తదితరులు ఎంపీపీ నర్సింగ్ రావు జన్మదిన వేడుకలు జరుపుకుంటే అ జన్మదిన వేడుకపై అనుచిత వ్యాఖ్యలు చేసి బూతు మాటలు అనడంతో , ఇలా ఎందుకు చేస్తున్నారని కొంత మంది బీఆర్ఎస్ నాయకులు అడుగుతే, వాళ్లే అడిగిన వారిపై దాడి చేసి శనివారం మాపై దాడి చేశారని మాచరెడ్డి పోలీస్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఇది సిగ్గుచేటని. మాచారెడ్డి మండల కాంగ్రెస్ నాయకుల ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. భూ కబ్జాలు, దౌర్జన్యాలు చేస్తూ వాళ్లే మరల మాపై ధర్నా చేస్తున్నారు. ఇ విషయలను ప్రజలు గమనిస్తున్నారు.. ఇది కేవలం ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ ఆడుతున్న నాటకాలు. ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకుల ఆగడాలను అడ్డుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించి ప్రజల అభిమానం పొందుతాము అన్నారు. ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాచారెడ్డి ఎస్ఐని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండలంలోని సర్పంచ్లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్లు, చైర్మన్లు, పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామాజిక స్పృహ అవసరం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**




కరీంనగర్ ఆగష్టు 19(వాయిస్ టుడే )నేటి కాలంలో విద్యార్థులకు సామాజిక స్పృహ చాలా అవసరమని, దాని ద్వారా విద్యార్థులు చాలా ఉత్సాహంగా ఉంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక రేకుర్తిలోని ఒక ప్రయివేటు వేడుక మందిరంలో ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలల ఆధ్వర్యంలో కళకు వన్నెతెచ్చే విధంగా విద్యార్థుల కేరింతల మధ్య 'ఆల్ఫోర్స్ ఎనైవన్-2023' పేరుతో సాంస్కృతిక కళా వైభవం నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి, చదువుల తల్లి సరస్వతీ మాత విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు కళల పట్ల ఆసక్తి పెంచాలని, తగిన సమాచారం ఇవ్వాలని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి లక్ష్యం వైపు అడుగులు వేయడమే కాకుండా ఘన విజయాలను సాధించాలని కోరారు. వేడుకలను పురస్కరించుకొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అలాగే విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు చాలా అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ బ్రాంచీల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

నేలకొండపల్లి: మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 184వ వరల్డ్ ఫోటోగ్రఫీ డే ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ డే పురస్కరించుకుని నేలకొండపల్లి మండల కేంద్రం లోని గవర్నమెంట్ హాస్పటల్ లో ఉన్న రోగులకు బ్రెడ్ ప్యాకెట్లు ,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేలకొండపల్లి ఎస్సై సతీష్ గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ రాజేష్ పాల్గొన్నారు. అనంతరం ఫోటోస్ సెక్షన్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడారు.. కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు జగ్రిపోతుల సత్యనారాయణ, కోశాధికారి వల్లాల ఉపేందర్, పొట్టపెంజర అదం,ఏవీఎస్ రాజు,కొత్తకొండ వెంకటేశ్వరరావు, రామగిరి రవి,దండ శ్రీను, కైలసపు రేణు, యంద్రాలు సందీప్,నిమ్మల నరేష్, SK మౌలానా, గణపరపు విరబాబు, కుక్కల వినోద్,బొడ్డు మహిష్, జనార్ధన్ , చారి పాల్గొన్నరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఫోటో గ్రఫి డే దినోత్సవ సందర్భంగా మా తోటి ఫోటో & వీడియో గ్రాఫీ మిత్రులందరికీ శుభాకాంక్షలు. 'ప్రతి దృశ్యం మరువలేనిది... జ్ఞాపకమై నిలిచేది. నిన్నునీలా చూసేది,చూపించేది.ఫోటో మాత్రమే వారు కొనియాడారు.

## ప్రమాదంలో మృతి చెందిన ఆశా వర్కర్ కుటుంబాన్నీ ప్రభుత్వం ఆదుకోవాలి

**నూతన కలెక్టరేట్ ముందు ఆశా కార్యకర్తల ధర్నా**

ఖమ్మం: విధులు నిర్వహిస్తూ బస్సు ప్రమాదంలో మృతి చెందిన ఆశా వర్కర్ మాలోతు



విజయ కుటుంబాన్ని ఆదుకోవాలని, బీమా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా అధ్యక్షులు తుమ్మా విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మంచుకొండ పిహెచ్ఇ ఆశా వర్కర్ మాలోతు విజయ ఈ నెల 18న రఘునాధపాలెం మండలం మంగ్యాతండా సమీపంలో బస్సు ప్రమాదంలో మృతి చెందారన్నారు. ఆశా వర్కర్లందరికీ బీమా ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఆశా వర్కర్ల వేతనం రూ.18,000/-లకు పెంచి, నిర్ణీత వేతనం నిర్ణయించాలని ఆశా వర్కర్లు డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు, ఇతర సమస్యలను పరిష్కరించాల్సిన ఆశా వర్కర్లకు గతంతో పోలిస్తే ఈ కాలంలో పని భారం బాగా పెరిగిందని, ప్రభుత్వం ఎన్నో ఆశలతో జీతాలు, వేతనాలు లేని పనులు చేస్తోంది అన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్లు, ఐస్టీ క్లినిక్లలో పని చేయాలని ప్రభుత్వం ఔత్సాహికులకు చెబుతోందని, ఇంత పని చేస్తున్న ఆశావహులకు ప్రభుత్వం కేవలం రూ.9500/- మాత్రమే చెల్లిస్తోంది.

# మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



కామారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 19 (వాయిస్ టుడే) మైనార్టీ నిరుపేదల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం చేయూతనిస్తోందని ప్రభుత్వ విప్, కామారెడ్డి ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లో శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి పథకం కింద మైనార్టీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయంతో చిన్న, చిన్న వ్యాపారాలు చేపట్టి ఆర్థికంగా బలోపేతమై ఇతరులకు మైనార్టీ సోదరులు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. ఇటీవల 300 మంది బీసీ, కుల వృత్తుల వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రభుత్వం రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు పేద మైనార్టీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య ను అభ్యసించడం కోసం ప్రభుత్వం 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఉచితంగా ఇస్తుందని చెప్పారు. కుల,మత బేదం లేకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని వర్గాల పేదలకు ఆర్థిక సాయం అందజేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. త్వరలో మైనార్టీ మహిళలకు 300 కుట్టు మిషన్లు ఉచితంగా అందజేస్తామని చెప్పారు. రంజాన్, క్రిస్టమస్ పండగలకు ప్రభుత్వం నిరుపేదలకు దుస్తులను కానుకలుగా ఇస్తుందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని సూచించారు. రెగ్యులర్ అయిన పంచాయతీ కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలిపారు.కామారెడ్డి నియోజకవర్గంలోని 70 మంది పంచాయతీ కార్యదర్శులను శాశ్వత ప్రతిపాదికన నియమిస్తున్నట్లు నియామక పత్రాలు అందజేశారు. 75 మంది మైనార్టీ సోదరులకు రూ. లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడారు. వచ్చిన ఆర్థిక సాయం మైనార్టీ సోదరులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. వచ్చిన డబ్బులను దుబారా చేయవద్దని చెప్పారు. 2018 పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టం ద్వారా గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు పచ్చదనం పెంచడానికి ప్రభుత్వం 10% గ్రీన్ బడ్జెట్ కేటాయించిందని చెప్పారు. 8 ఏళ్లలో మొక్కలు వృక్షాలుగా మారడం వల్ల పచ్చదనం 7 శాతం పెరిగిందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దిన్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి, జిల్లా ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వరరావు, కామారెడ్డి ఎంపీపీ ఆంజనేయులు, మాచారెడ్డి జెడ్పిటిసి సభ్యుడు రామ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.